మంగళవారం
2•1•2018
హైదరాబాద్
• వెల.5 రూ.
• సంపుటి 7 • సంచిక 206
• పేజీలు : 16 + (20/16)

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM HYDERABAD I KARIMNAGAR I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

నిరంతర విద్యుత్ సక్సెస్



సోమవారం ప్రగతిభవన్‌లో విద్యుత్ అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావును ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటున్న దృశ్యం

విద్యుత్ ఉద్యోగులకు నూతన సంవత్సర కానుక

ప్రత్యేక ఇంక్రిమెంట్.. ఈ నెల నుంచే అమలులోకి

- రైతులకు 24గంటల కరంటు సరఫరా తెలంగాణ సాధించిన అద్భుతం
- సరఫరా వ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత ఉద్యోగులదే.. విప్లవాత్మక విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు
- కరంటు కష్టాలకు శాశ్వత విముక్తి.. ఇప్పటినుంచే రైతులు యాసంగి పంటలు వేసుకోవచ్చు
- విద్యుత్ సంస్థల అధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్


హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ రాష్ట్రం మరో రికార్డు సృష్టించింది. దేశంలో మొదటిసారిగా వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్‌ను ఉచితంగా అందించాలనే సంకల్పాన్ని సాకారం చేసుకుంది. నూతన సంవత్సరం తొలిరోజే రాష్ట్ర వ్యాప్తంగా 23 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటల విద్యుత్‌ను అందించే కార్యక్రమం దిగ్విజయమైంది. తెలంగాణ రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. యావత్ దేశమంతా తెలంగాణ రాష్ట్రం వైపు చూసే విధంగా విద్యుత్‌రంగంలో ఉద్యోగులు విప్లవాత్మక విజయాలు సాధించారన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరిచి అనుకున్న గడువు కంటే ముందుగానే రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్న అధికారులు, ఉద్యోగులను అభినందించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత గొప్ప ఖ్యాతిని సముపార్జించి పెట్టిన విద్యుత్ ఉద్యోగులకు అభినందనపూర్వకంగా జనవరి 2018 నుంచి వర్తించేలా ప్రత్యేక ఇంక్రిమెంటు ఇస్తున్నట్లు అధికారులు, ఉద్యోగుల హర్షధ్వానాల మధ్య సీఎం కేసీఆర్ ప్రకటించారు. తెలంగాణ ప్రజానీకమంతా విద్యుత్ శాఖ పనితీరు పట్ల తృప్తిగా, ఆనందంగా ఉన్నదని సీఎం చెప్పారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని.. నేడు అన్ని రంగాలకూ 24 గంటల నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల ఉద్యోగులకే దక్కుతుందని ముఖ్యమంత్రి కితాబు ఇచ్చారు. రైతులకు 24 గంటలపాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ అందించడం మూడున్నరేండ్ల వయస్సున్న తెలంగాణ సాధించిన అద్భుత విజయమని సీఎం కేసీఆర్ అభివర్ణించారు.

జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం ప్రగతిభవన్‌లో జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల సీఎండీ డీ ప్రభాకర్‌రావుతోపాటు జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ప్రభాకర్‌రావును ఆలింగనం చేసుకుని అభినందించారు. విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, సీనియర్ ఉద్యోగులను పేరు పేరునా పలుకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యుత్‌శాఖలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. విద్యుత్ ఉద్యోగులు రాష్ట్రంలోని రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజల నూతన సంవత్సర ఆనందాన్ని రెట్టింపు చేశారని

మిగతా 2వ పేజీలో

అసాధ్యాన్ని కేసీఆర్ సుసాధ్యం చేశారు



- నిరంతర విద్యుత్ సరఫరా విజయంపై పవన్‌కల్యాణ్ ఆశ్చర్యం
- విద్యుత్ వ్యవస్థపై తెలంగాణను కేస్ స్టడీగా అధ్యయనం చేయాలి
- కేసీఆర్ ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తిని ఆదర్శంగా స్వీకరించాలి
- ఏపీలో పర్యటించిన ప్రతీసారీ ఇదే చెప్తున్నా..
- సీఎం కేసీఆర్‌తో మర్యాదపూర్వకంగా భేటీఅయిన జనసేన అధినేత

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

ప్రముఖ సినీనటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ప్రగతిభవన్‌కు వచ్చిన పవన్‌కల్యాణ్ సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న అంశంపై సీఎం కేసీఆర్‌ను అడిగి తెలుసుకొన్నారు. రాష్ట్రం ఏర్పడిన ఇంత తక్కువ కాలంలో ఇంతటి ఘనత సాధించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసినట్టు సమాచారం. వీరి భేటీలో

మిగతా 2వ పేజీలో

రంజీ ట్రోఫీలో విదర్భ రికార్డు



ట్రోఫీతో కెప్టెన్ ఫజల్

- ఢిల్లీపై 9 వికెట్ల తేడాతో ఘన విజయం
- ఫైనల్ చేరిన తొలిసారే టైటిల్ సొంతం

రంజీ ట్రోఫీలో సంచలనం నమోదైంది. 60 ఏండ్ల నిరీక్షణకు తెరదించిన విదర్భ రంజీ చాంపియన్‌గా అవతరించింది. పసికూనలుగా బరిలోకి దిగి ఫైనల్‌కు చేరిన తొలిసారే రంజీ ట్రోఫీని దక్కించుకుని రికార్డులకెక్కింది.

ఆట పేజీలో

సీమాంతర ఉగ్రవాదం ఆపితేనే
పాక్‌తో క్రికెట్
భారత విదేశాంగమంత్రి సుష్మ

అరచేతిలో స్మార్ట్ పోలీసింగ్

- అత్యాధునిక టెక్నాలజీతో నేరాల అదుపు
- టీఎస్ కాప్‌ను ప్రారంభించిన డీజీపీ మహేందర్‌రెడ్డి

3

వరల్డ్ ఐటీ కాంగ్రెస్

హైదరాబాద్‌లో మరో ప్రతిష్ఠాత్మక సదస్సు

- ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు నిర్వహణ
- 80 దేశాల నుంచి 2,500 మంది ప్రతినిధులు
- పాల్గొననున్న దిగ్గజ సంస్థల ప్రముఖులు
- భారత్‌లో నిర్వహించటం ఇదే తొలిసారి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్నది. వచ్చే నెల 19 నుంచి 21 వరకు మూడు రోజులపాటు వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (డబ్ల్యూసీఐటీ) సదస్సును హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో నిర్వహించనున్నారు. 'యాంప్లిఫై డిజిటల్-డిస్‌రప్ట్ ద కోర్' అనే థీమ్‌తో ఈ సదస్సు సాగనుంది. వరల్డ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సర్వీసెస్ అలయెన్స్, భారతదేశానికి చెందిన ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల వేదికైన నాస్కాం సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తుండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తున్నది. ఈ సదస్సులో 80 ప్రధాన దేశాలకు చెందిన 2,500 మంది ప్రతినిధులతోపాటు, కేంద్రమంత్రులు పాల్గొననున్నారు.

భారత్‌లో ప్రథమం

డబ్ల్యూసీఐటీ సదస్సును భారత్‌లో నిర్వహించటం ఇదే ప్రథమం. వరల్డ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సర్వీసెస్ అలయెన్స్ ఆధ్వర్యంలో 1978లో తొలిసారిగా డబ్ల్యూసీఐటీ సదస్సు జరిగింది. 2016లో బ్రెజిల్‌లో, 2017లో తైవాన్‌లో నిర్వహించారు. ఈ ఏడాది హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్నది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ విభాగంలో ప్రాధాన్యం గల వేదికగా డబ్ల్యూసీఐటీ నిలుస్తున్నది. దాదాపుగా 80 ప్రధాన దేశాలకు

మిగతా 11వ పేజీలో



రామడుగు వద్ద ఆసియాలోనే అతిపెద్ద పంప్‌హౌజ్ ఇది. (ఇన్‌సెట్) పంప్‌హౌజ్‌లో బిగించనున్న భారీ మోటరు

- రామడుగు పంపుహౌస్‌లో రెండో మోటరు పనులు మొదలు
- మేడారంలోనూ మొదలైన మోటరు బిగింపు పనులు
- రెండు నెలలకో మోటరు చొప్పున ఏర్పాటుకు కసరత్తు

వడివడిగా కాళేశ్వరం
మోటర్ల బిగింపు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

కాళేశ్వరం ప్రాజెక్టులో సివిల్ పనులు శరవేగంగా కొనసాగుతుండగానే.. మరోవైపు మోటర్ల బిగింపు పను లు వేగం పుంజుకొన్నాయి. ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేర్ వరకు నీటి తరలింపునకు అనుగుణంగా సివిల్ పనులు తుదిదశకు చేరుకోవడంతో ఎల్కట్రికల్-మెకానికల్ పనులు ముమ్మరమయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఈ ఏడాది గోదావరి జలాలను ఎత్తిపోయాలనే లక్ష్యాన్ని చేరుకొనేందుకు నీటిపారుదల శాఖ రేయింబవళ్లు కృషి చేస్తున్నది. నిర్దేశిత లక్ష్యానికి ఆరునెలల గడువు మాత్రమే ఉండటంతో గోదావరిపై నిర్మించే మూడు బరాజ్‌లు, పంప్‌హౌస్‌లతోపాటు కీలకమైన ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేర్ మార్గం పనుల పురోగతిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. గత డిసెంబర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు రోజులపాటు క్షేత్రస్థాయిలో కాళేశ్వరం పనులను పర్యవేక్షించడం, ఆ తర్వాత

మిగతా 12వ పేజీలో

50 పంచాయతీలకు
పురపాలికల హోదా

- విలీనంపై ప్రభుత్వం కసరత్తు
- జూలై చివరి నాటికి ప్రక్రియ పూర్తిచేయాలని నిర్ణయం
- పంచాయతీ తీర్మానాల ఆధారంగానే విలీనం
- ఇప్పటికే తీర్మానాలు పంపిన 22 పంచాయతీలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనంచేసే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేస్తున్నది. జూలై చివరి నాటికి దీనిని పూర్తిచేయాలని భావిస్తున్నది. ఇందుకోసం గ్రామ పంచాయతీల నుంచి విలీన తీర్మానాలు పొందేలా కసరత్తు చేస్తున్నది. 15 వేలకుపైగా జనాభా ఉన్న మేజర్ గ్రామ పంచాయతీల ఆర్థిక, భౌగోళిక పరిస్థితులపై అధ్యయనం చేసిన మున్సిపల్‌శాఖ.. 40 నుంచి 50 గ్రామ పంచాయతీలకు

మిగతా 11వ పేజీలో


ఎస్‌బీఐ కానుక

బేస్ రేటు, బీపీఎల్ఆర్ 0.30% చొప్పున తగ్గింపు



80 లక్షల మందిపై తగ్గనున్న రుణభారం

13



మద్యం కిక్కు 160 కోట్లు

ఆదివారం అమ్మకాల లెక్క ఇది

- ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో రూ.90 కోట్లు
- మిగతా జిల్లాల్లో మరో రూ.70 కోట్లు

11

కొత్త ఏడాది జోష్.. పోలీసు వ్యూహం భేష్



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ యాంకర్ ప్రదీప్

11



11

ఇది ట్రాఫిక్ జామ్ దృశ్యం కాదు.. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో మందుబాబుల కార్లను సీజ్ చేసిన పోలీసులు బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ఇలా వరుసగా నిలిపారు

31రాత్రి 9 గంటల నుంచి మంగళవారం ఉదయం 5 గంటల వరకు తనిఖీలు

- 200 బృందాలు
- 46,000 వాహనాల తనిఖీలు
- పట్టుబడ్డ మందుబాబులు 2,499
- పట్టుబడ్డ కార్లు 345
- ఇందులో ఖరీదైన కార్లే ఎక్కువ!
- జూబ్లీహిల్స్ పరిధిలోనే 90 కార్లు!

రోడ్డు ప్రమాదాలు జరుగకపోవడం ఈ సంవత్సరం విశేషం.

సీజేతో సీఎం కేసీఆర్ భేటీ

హైకోర్టు విభజనపై చర్చ • ఏపీలో భవనాల పరిశీలనకు త్వరలో కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాధన్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు సోమవారం భేటీ అయ్యారు. చీఫ్ జస్టిస్‌కు సీఎం కేసీఆర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరివురి భేటీలో రాష్ట్రంలో సోమవారం నుంచి అమల్లోకి వచ్చిన వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా, రాష్ట్ర ఆర్థిక ప్రగతి, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతంగా నిర్వహించిన తీరు తదితర అంశాలు చర్చకు వచ్చినట్టు సమాచారం. సుదీర్ఘంగా జరిగిన భేటీలో రాష్ట్ర హైకోర్టు విభజన కూడా చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోయే హైకోర్టుకు అవసరమైన భవనాలను పరిశీలించటానికి ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు న్యాయమూర్తులతో కూడిన ఒక కమిటీని నియమించనున్నట్టు తెలిసింది. హైకోర్టుతోపాటుగా న్యాయమూర్తులకు, సిబ్బంది నివాసాలకు అవసరమైన భవనాలు ఎక్కడున్నాయి..? ఏ మేరకు సౌకర్యవంతంగా ఉన్నాయో కమిటీ నివేదిక ఇస్తుంది. ఈ నివేదిక అధారంగా భవనాలను ఖరారుచేస్తారు. అనంతరం హైకోర్టును తరలిస్తారని సమాచారం. ఈ ప్రక్రియ పూర్తికావటానికి ఆరు నెలల సమయం పట్టవచ్చని అంచనా. వచ్చే రాష్ట్ర అవిర్భావ దినోత్సవం నాటికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుచేసే అవకాశం ఉన్నది. ఉమ్మడి హైకోర్టు కారణంగా కేసుల సంఖ్య పెరిగిపోవటం, న్యాయమూర్తుల భర్తీలో ఇబ్బందులు తదితర అంశాలు చర్చకు వచ్చినట్టు సమాచారం.



సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు



సోమవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్

కల నిజమాయెగా..

- విజయవంతంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్
- తెలంగాణ రైతాంగం హర్షాతిరేకాలు
- మొదటిరోజు సుమారు 500 మెగావాట్లకుపైగా డిమాండ్ పెరుగుదల
- ఉదయం 8 గంటల సమయంలో గరిష్ఠ వినియోగం
- సోమవారం గరిష్ఠంగా 9116 మెగావాట్లు.. కనిష్ఠంగా 6355 మెగావాట్ల డిమాండ్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

కల నెరవేరింది.. తెలంగాణలో రైతులు హర్షాతిరేకాలతో కొత్త సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకొన్నారు. దేశంలోనే మొదటిసారిగా వ్యవసాయానికి 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్‌ను అందించాలన్న సీఎం కేసీఆర్ సంకల్పం విజయవంతమైంది. 2018 నూతన సంవత్సరం ప్రారంభ క్షణం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 23 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటల విద్యుత్‌ను అందించడం ప్రారంభించారు. సమైక్య పాలనలో పడ్డ కష్టాలకు దీంతో చరమగీతం పాడినట్టయింది. ముఖ్యమంత్రి దిశానిర్దేశంలో.. జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు సారథ్యంలో విద్యుత్ సంస్థల సిబ్బంది, ఇంజినీర్లు చేసిన కృషి ఫలితంగా.. క్షేత్రస్థాయిలో పంపిణీ, సరఫరా వ్యవస్థల బలోపేతానికి భారీ ఖర్చుతో చేపట్టిన చర్యలు విజయాన్ని సాధించిపెట్టాయి. ఇంతటి ఘనకార్యం సాధించినందుకు విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది, ఇంజినీర్లను సోమవారం ముఖ్యమంత్రి అభినందించడమే కాకుండా ప్రత్యేక ఇంక్రిమెంటును ప్రకటించడం గమనార్హం.

తొలిరోజు.. సుమారు 500 మెగావాట్లకుపైగా డిమాండ్..

24 గంటల విద్యుత్ అందుబాటులోకి రావడంతో.. సోమవారం ఉదయం సాధారణం కన్నా 500 మెగావాట్ల మేర అదనంగా డిమాండ్ ఏర్పడింది. 24 గంటల విద్యుత్ ఇవ్వకముందు.. ఇచ్చిన తర్వాత గరిష్ఠ, కనిష్ఠ డిమాండ్లను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించారు. డిమాండ్, సరఫరాల మధ్య ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూస్తుండటంతో 24 గంటల విద్యుత్ నిరంతరాయంగా రైతులకు కొనసాగుతున్నది.



24 గంటల విద్యుత్ సరఫరాపై హర్షం వ్యక్తంచేస్తూ సోమవారం తెలంగాణభవన్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు, టీఆర్ఎస్ నాయకులు

ఉదయం గరిష్ఠ డిమాండ్..

వాస్తవానికి రాష్ట్రంలో ఉదయంపూటే అధిక డిమాండ్ కనపడుతున్నది. 24 గంటల విద్యుత్‌ను ప్రారంభించిన తరువాత మొదటిరోజు 9116 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఉదయం పూట రైతులు తమ పంటపొలాలకు, చేన్లకు నీరు పెట్టేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతారు. ఈ నేపథ్యంలోనే దాదాపు 500 మెగావాట్లకుపైగా డిమాండ్ పెరిగినట్టుగా అధికారులు భావిస్తున్నారు. అయితే చలికాలం కావడంతో ఉదయం 8-9 గంటల తరువాత గృహ సంబంధ డిమాండ్ తగ్గిపోతుంది. గీజర్లు, హీటర్ల వాడకం తగ్గుతుంది. ఆ రైతులు ఎక్కువ శాతం మోటర్లను వినియోగించినా.. డిమాండ్ తగ్గినట్టుగానే కన్పిస్తుంది. నిరుటితో పోల్చుకుంటే.. రాష్ట్రంలో సుమారు వెయ్యి మెగావాట్లకు పైగా విద్యుత్ డిమాండ్ పెరిగినట్టుగా తెలుస్తుంది. జనవరి ఒకటి, 2017 నాటికి.. జనవరి ఒకటి 2018 నాటికి పోల్చి చూసుకుంటే గరిష్ఠ, కనిష్ఠ డిమాండ్‌లో సుమారు 1600 నుంచి 1700 మెగావాట్ల పెరుగుదల కనపడుతున్నది. ఇందులో ఈ సంవత్సరం సాధారణంగా పెరిగిన వేయి నుంచి 11 వందల మెగావాట్లను తీసివేస్తే.. మిగిలిన సుమారు 500 నుంచి 600 మెగావాట్ల డిమాండ్.. 24 గంటల విద్యుత్ వల్ల కలిగిందని అధికారులు విశ్లేషిస్తున్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు 24 గంటల విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసిన ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఆదివారం అర్ధరాత్రి నుంచే పర్యటించారు. విద్యుత్ శాఖా మంత్రి జగదీశ్‌రెడ్డి రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో 24 గంటల విద్యుత్‌ను ప్రారంభించి సంబురాలు జరుపుకున్నారు. ట్రాన్స్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డిలో సిద్ధిపేట జిల్లాలో 24 గంటల విద్యుత్‌ను లాంఛనంగా ప్రారంభించి రైతులతో మాట్లాడారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులుకూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. మొత్తానికి సీఎం కేసీఆర్ సంకల్పం.. విద్యుత్ సంస్థల సిబ్బంది, ఇంజినీర్ల కృషితో క్షేత్రస్థాయిలో నిరంతర విద్యుత్ సరఫరా ఫలవంతమయ్యింది.

24 గంటల విద్యుత్‌కు ముందు.. తరువాత గరిష్ఠ, కనిష్ఠ డిమాండ్ వివరాలు..

తేదీ	గరిష్ఠ డిమాండ్ (మెగావాట్లలో)	సమయం	కనిష్ఠ డిమాండ్	సమయం
21.12.2016	7627	ఉ. 8 గం.	4284	ఉ.2.40 గం
1.1.2017	7591	ఉ. 10 గం.	4633	ఉ. 2.01 గం.
21.12.2017	8508	ఉ. 7.42 గం.	5618	రాత్రి 22.40 గం
1.1.2018	9116	ఉ. 8.51 గం.	6355	ఉ. 00.30 గం.

అసాధ్యాన్ని కేసీఆర్ సుసాధ్యం చేశారు

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టీఎస్ఎండీసీ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రాంచందర్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రావుల శ్రవణ్‌కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రితో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ 'తెలంగాణలో నేటి నుంచి వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాను సఫలం చేయడంపై మనః స్ఫూర్తిగా అభినందించడానికి, శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చాను. ప్రపంచ తెలుగు మహాసభలప్పుడు పిలిచినప్పుడు సమయం కుదరక రాలేదు. రాష్ట్రం విడిపోతే, తెలంగాణ అంధకారమవుతుందన్నారు. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు 24గంటల విద్యుత్ ఎలా విజయవంతం చేశారో తెలుసుకోవడానికి వచ్చాను. నేను ప్రతి ఒక్కరినీ కలుస్తాను. రాజకీయ పార్టీ పెట్టినప్పుడు.. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవడానికి అన్ని పార్టీల ప్రతినిధులను కలువటం మామూలే' అని తెలిపారు.



సోమవారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాన్

ఆనందం వేసింది

'24 గంటల పవర్ సప్లై నాకు నిజంగా ఆనందం వేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు చాలా సందర్భాల్లో జానారెడ్డి అన్న మాటలు గుర్తొచ్చాయి. 24గంటల విద్యుత్ సరఫరా చేస్తే మీ తరపున ప్రజల్లోకి వెళ్తామని అన్నారు. అసాధ్యమనుకొన్న పరిస్థితిని సుసాధ్యం ఎలా చేయగలిగారు? అడ్మినిస్ట్రేషన్ ఎబిలిటీస్, పాలసీ గురించి తెలుసుకొందామని వచ్చాను. ఆశ్చర్యం కలిగింది..ఆనందం కలిగించింది. అసాధారణమైన విషయాన్ని ఎలా సాధించారన్న దానిపై ఇండియాలో తెలంగాణను కేస్ స్టడీగా పరిశోధన చేయాలి.' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న ఇతర సంక్షేమ పథకాలతో పోలిస్తే ఎంత మాత్రం సాధ్యం కాదనుకొన్న 24గంటల విద్యుత్‌ను సాధ్యం చేయడంలో విజయవంతం చేయడం తనకు ఆనందాన్నిచ్చిందని పునరుద్ఘాటించారు. సీఎంతో భేటీకి ప్రత్యేక కారణాలు లేవని స్పష్టం చేశారు. 'రాష్ట్రాలు విడిపోయాయి. ఇప్పుడు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర స్థితిగతులు వేర్వేరుగా ఉన్నాయి. కొన్ని అర్థం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నప్పటికీ..వాటిని తెలియజేయడానికి సుహృద్భావ వాతావరణం కావాలి.' అని తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను సామాజిక కార్యక్రమాల్లో కలుస్తుంటామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తెలంగాణను స్ఫూర్తిగా తీసుకోవాలి

జనసేన ఆవిర్భావ సభలో తాను చేసిన మొదటి ప్రసంగంలోనే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన పార్టీ టీఆర్ఎస్ అనీ, ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లిన నాయకత్వం కేసీఆర్‌ది అని చెప్పానని.. ఆ పార్టీ అంటే తనకు గౌరవం ఉన్నదని పవన్ కల్యాణ్ వెల్లడించారు. 'ఎవరైతే ప్రజలకు ఆశలు కల్పించారో.. ఆ ఆశలను నెరవేర్చుకొంటూ వెళ్తుంటే.. వారికి కాకపోతే.. ఇంకెవరికి శుభాకాంక్షలు చెప్తాం? తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం బాగా పనిచేస్తున్నదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన ప్రతిసారీ తెలంగాణను స్ఫూర్తిగా తీసుకోవాలి, తెలంగాణ నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలి.. హక్కుల సాధన కోసం కేసీఆర్ నడిపిన ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పదే పదే చెప్తున్నా. ఇక తెలంగాణలో నాకు ఉండే అభిమానులు.. నా పార్టీకి ఉండే బలం అన్నది డిఫరెంట్ ఎజెండా.' అని పవన్ మీడియాతో పేర్కొన్నారు.

నిరంతర విద్యుత్ వెలుగుల తెలంగాణ

చీకట్ల తెలంగాణ నుంచి, 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ వెలుగుల తెలంగాణగా అభివృద్ధి చేసినందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు అభినందనలు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఉద్యగులందరికీ స్పెషల్ ఇంక్రిమెంట్ కానుకగా ప్రకటించిన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఉద్యోగులందరిపక్షాన ధన్యవాదాలు.

-ఎన్ శివాజీ, తెలంగాణ ఎలక్ట్రిసిటి ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

ముహూర్తం

సూర్యోదయం: 6.50 గంటలకు

సూర్యాస్తమయం: 5.50 గంటలకు

హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, పూర్ణిమ ఉదయం 7.56 వరకు, తదుపరి పాడ్యమి. నక్షత్రం: ఆరుద్ర ఉదయం 11.48 వరకు, తదుపరి పునర్వసు. అమృత ఘడియలు: 3:05 నుంచి 4.41 వరకు, రాహుకాలం: మధ్యాహ్నం 3:05 నుంచి 4:28 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 9.02 నుంచి 9.46 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.10 నుంచి 2.54 వరకు, వర్జ్యం: రాత్రి 10:19 నుంచి 11.55 వరకు.



సోమవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల సీఎండీ డీ ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి తదితరులు



విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేస్తున్న జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు. చిత్రంలో టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి కూడా ఉన్నారు.

నిరంతర విద్యుత్ సక్సెస్

మొదటిపేజీ తరువాయి...

పేర్కొన్నారు. 'వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తున్న రాష్ట్రంగా చరిత్రలో నిలిచిపోతుంది. దశాబ్దాలపాటు రైతులు అనుభవించిన కరంటు కష్టాలకు శాశ్వత విముక్తి కలిగించాలనే లక్ష్యంతో వ్యయ ప్రయాసాలకోర్చి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలని నిర్ణయించాం. టీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా రైతులకు 24 గంటల ఉచితవిద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వలేదు. మ్యానిఫెస్టోలో చెప్పకపోయినా రైతులకు అత్యంత అవసరమని భావించి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వాలని నిర్ణయించాం. 2018 ఫిబ్రవరి లేదా మార్చి నుంచి 24 గంటల సరఫరా చేయాలని మొదట భావించాం. కానీ అంతకన్నా ముందుగానే జనవరి 1 నుంచే యాసంగి పంటలు చేసుకునే విధంగా 24 గంటల సరఫరా ప్రారంభించడం సంతోషకరం. దేశంలో కొన్ని రాష్ట్రాలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నప్పటికీ, పరిమిత గంటల్లో మాత్రమే ఇస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు 24 గంటలు వ్యవసాయానికి ఇస్తున్నప్పటికీ చార్జీలు వసూలు చేస్తున్నాయి. 24 గంటలపాటు ఉచితంగా వ్యవసాయానికి కరంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణతప్ప దేశంలో మరేదీ లేదు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం మాత్రమే కాదు, తెలంగాణ రైతులకు అత్యంత ఆవశ్యకమైన విషయం. నాకు ఉదయం చాలా రాష్ట్రాల నుంచి శుభాకాంక్షలు అందాయి. రైతుల సంక్షేమం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయమని అభినందనలు తెలుపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారు. పక్కా ప్రణాళికతో, పకడ్బందీ కార్యాచరణతో ముందుకుపోవడం వల్లే ఈ విజయం సాధ్యమైంది' అని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు. సోమవారం నాడు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టీఎస్ఈఆర్సీ చైర్మన్ ఇస్మాయిల్ అలీ ఖాన్, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, జెన్‌కో డైరెక్టర్లు అశోక్‌కుమార్, వెంకటరాజం, లలిత్ కుమార్, టీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కమాలుద్దీన్ అలీఖాన్, ట్రాన్స్‌కో డైరెక్టర్ జీ నర్సింగ్‌రావు, పీజీసీఐఎల్ ఈడీ వీ శేఖర్, జీఎం ఎస్ రవి తదితరులున్నారు.

ముఖ్యమంత్రికి సీఎండీ ప్రభాకర్‌రావు కృతజ్ఞతలు

విద్యుత్‌శాఖ ఉద్యోగులందరికీ ఒక ప్రత్యేక ఇంక్రిమెంటు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు జెన్‌కో-ట్రాన్స్‌కో సీఎండీ డీ ప్రభాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తీసుకొన్న నిర్ణయం విద్యుత్‌శాఖ ఉద్యోగుల్లో మరింత ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులంతా రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని ప్రభాకర్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి దార్శనికత, మార్గదర్శకంలోనే విద్యుత్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిని మెరుగుపరుచగలిగాయని చెప్పారు.

సీఎం కేసీఆర్‌కు తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ కృతజ్ఞతలు

విద్యుత్ ఉద్యోగుల శ్రమను గుర్తించి ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ఉద్యోగులపక్షాన తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ జానయ్య కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో సీఎండీ ప్రభాకర్‌రావు నేతృత్వంలో పనిచేసి రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయగలిగామని వివరించారు. సీఎం కేసీఆర్ తీసుకొన్న ఈ నిర్ణయం తమ సంస్థలోని ఉద్యోగులందరికీ మరింత ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిందని చెప్పారు. బంగారు తెలంగాణ సాధనలో భాగంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా నిత్యం అప్రమత్తతతో పనిచేసి, దేశంలోనే మొదటిస్థానంలో నిలబెడుతామని చెప్పారు.

లోకం పోకడ




న్యూ ఇయర్‌కి పార్టీ ఇమ్మని అడిగితే, ఇంకోరకంగా అర్థం చేసుకుండు!!

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

విద్యుత్ ఇంజినీర్ల సంఘం నాయకుల వెల్లడి

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని చెప్పిన ఆనాటి పాలకులకు సీఎం కేసీఆర్ దిమ్మతిరిగేలా చేతలతో సమాధానం ఇస్తున్నారని విద్యుత్ ఇంజినీర్ల సంఘం నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని చెప్పారు. సోమవారం విద్యుత్‌సౌధలో ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెప్పపాటు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటానని చెప్పిన మాటలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నార న్నారు. రాష్ట్ర ప్రజలకు నిరంతర వెలుగులనందిస్తున్న సీఎం కేసీఆర్.. చరిత్రలో నిలిచిపోతారని కితాబిచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, సీఎండీ ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, అధికారుల సమన్వయంతోనే నిరంతర వెలుగులు అందిస్తున్నామని తెలిపారు. సంఘం అధ్యక్షుడు పీ రత్నాకర్, కార్యదర్శి పీ సధానందం, కే కిరణ్‌కుమార్, జనప్రియ, గోపాలరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు, వెంకటేశ్, సురేశ్‌బాబు, నాగేందర్, సంజీవరావు పాల్గొన్నారు.



సోమవారం విద్యుత్‌సౌధలో జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న విద్యుత్ ఇంజినీర్ల సంఘం నాయకులు



సోమవారం ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న 1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

ఉద్యోగులను గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

1104 విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: వ్యవసాయరంగానికి 24 గంటలపాటు నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, మంత్రి జగదీశ్‌రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావులకు రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విద్యుత్‌సౌధలో సీఎండీ ప్రభాకర్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని విద్యుత్ సంస్థల్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఈ విజయం వెనుక సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి కృషి ఉన్నదని తెలిపారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల శ్రమను గుర్తిస్తుండటంతో మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరం వెలుగులు అందిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని వివరించారు. నూతన సంవత్సర కానుకగా విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎన్ పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి జీ సాయిబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్ సుధీర్, అదనపు ప్రధాన కార్యదర్శి సీహెచ్ శేఖర్, డిస్కం అధ్యక్షుడు వేణు, అదనపు కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ట్రాన్స్‌కో కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల దేవుడు సీఎం కేసీఆర్

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: విద్యుత్ ఉద్యోగుల దేవుడు సీఎం కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోరుబావులపై ఆధారపడి రైతులు వ్యవసాయం కొనసాగిస్తున్నారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. వారిని అప్పుల బారినుంచి రక్షించేందుకు నిరంతర విద్యుత్ అందిస్తున్నదని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ కోసం శ్రమించిన సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, సీఎండీ ప్రభాకర్‌రావులకు అభినందనలు తెలియజేశారు. విద్యుత్ సరఫరాలో ఉద్యోగులు, కార్మికుల పాత్ర కీలకమని సీఎం కేసీఆర్ గుర్తించారని తెలిపారు. నూతన సంవత్సర కానుకగా ఇంక్రిమెంట్‌ను అందిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంపై సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడూరి ప్రకాశ్, అధ్యక్షుడు కేవీ జాన్సన్, కోశాధికారి పీ కరెంట్‌రావు, నాయకులు కమలాకర్, చుక్క గిరి, అబ్బాస్, మారం శ్రీనివాస్, బీవీ చారి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు విద్యుత్ గణాంక అధికారుల కృతజ్ఞతలు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి కృషి వల్లే రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సాధ్యమైందని తెలంగాణ గణాంక అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి పీ అంజయ్య తెలిపారు. సోమవారం ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావును అసోసియేషన్ నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిజజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతర విద్యుత్‌తోపాటు వ్యవసాయరంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు షరీఫ్, స్వామి, అనురాధ, చంద్రశేఖర్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రగతిభవన్‌లో సీఎం కే చంద్రశేఖర్‌రావును ఆశీర్వదిస్తున్న వేదపండితులు. చిత్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి



సోమవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి, సింగరేణి సీఎండీ శ్రీధర్, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, టీఎస్ ఆర్టీసీ ఎండీ రమణారావు



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు సోమవారం ప్రగతిభవన్‌కు వచ్చిన చిన్నారిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

సీఎం కేసీఆర్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు పలువురు ప్రముఖులు సోమవారం ప్రగతిభవన్‌లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, మంత్రులు లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్, డీజీపీ మహేందర్‌రెడ్డి, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, టీఎస్పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, కమిషన్ సభ్యులు డాక్టర్ ఆంజనేయగౌడ్, వకుళాభరణం కృష్ణమోహన్, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యుత్, సింగరేణి, ఆర్టీసీ అధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సీఎంకు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

వేద పండితుల ఆశీర్వచనాలు

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారంనాడు ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను యాదాద్రి దేవాలయం, పెద్దమ్మగుడి, గణేశ్ ఆలయ వేద పండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి, దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, కొమురవెల్లి ఆలయ ఈవో రామకృష్ణ పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో సోమవారం మంత్రి హరీశ్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి తదితరులు

విద్యుత్ కాంతులకు సింగరేణి చేదోడు

24 గంటల విద్యుత్ సరఫరాకు సహకరిద్దాం

సింగరేణీయులకు సంస్థ సీఎండీ శ్రీధర్ పిలుపు

850 లక్షల టన్నులకు చేరనున్న వార్షిక ఉత్పత్తి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయం, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేసేందుకు సింగరేణి సిద్ధంగా ఉందని సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు సింగరేణీయులు మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ఏడాది 9 నెలల కాల వ్యవధిలో సింగరేణి సంస్థ సాధించిన ప్రగతిని సమీక్షించిన ఆయన బొగ్గు రవాణా, ఓవర్‌బర్డెన్ తొలిగింపు లక్ష్యాలను సాధించి కంపెనీ వార్షికలక్ష్యాల సాధనదిశగా పరుగులు పెడుతున్నదని చెప్పారు. 12 కొత్త గనులను ప్రారంభించనున్న దృష్ట్యా రాబోయే ఐదేండ్ల కాలంలో వార్షిక బొగ్గు ఉత్పత్తి 850 లక్షల టన్నులకు చేరుకుంటుందని అంచనా వేశారు. ఇదే ఒరవడితో మిగిలిన 90 రోజుల కాలంలో రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని, 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరుపాలని, తద్వారా నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని కోరారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా తదితర వివరాలను వెల్లడించారు. '2016 డిసెంబర్ నాటికి 427 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా, 2017 డిసెంబర్ నాటికి 9 శాతం వృద్ధితో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే 2016 డిసెంబర్ నాటికి 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించగా, 2017 చివరినాటికి 28 శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించింది. మొదటి 9 నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461 లక్షల టన్నులు కాగా, కంపెనీ 101 శాతంతో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. ఇదేకాలానికి ఓవర్‌బర్డెన్ తొలిగింపు లక్ష్యం 257.60 మిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా కంపెనీ 110 శాతం వృద్ధితో 282.98 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించింది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అనగా 9 నెలల కాలంలో 419 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని కంపెనీ సాధించింది. ఉత్పత్తి, రవాణా వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో డిసెంబర్ 27వ తేదీ ఈ ఆర్థిక సంవత్సరంలో సరికొత్త రికార్డుగా కంపెనీ 2 లక్షల 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2 లక్షల 16 వేల టన్నుల రవాణా జరిపిందని శ్రీధర్ తెలిపారు.

రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్

గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్ • 24 గంటల విద్యుత్‌పై చర్చ

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సోమవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్‌తో భేటీ అయ్యారు. గవర్నర్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత పలు అంశాలపై చర్చించినట్టు తెలిసింది. జనవరి 1వ తేదీ నుంచి వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్‌ను ఏ విధంగా సరఫరా చేస్తున్నామనే విషయాన్ని సీఎం కేసీఆర్ గవర్నర్‌కు వివరించినట్టు సమాచారం. హైకోర్టు విభజనపై కేంద్రం ప్రకటన, అమరావతిలో హైకోర్టు కోసం తాత్కాలిక భవనాల పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన లేఖ వంటి అంశాలను గవర్నర్ వద్ద ప్రస్తావించినట్టు తెలిసింది. బీసీ సబ్‌ప్లాన్‌పై కూడా చర్చ జరిగినట్టు సమాచారం. అంతకుముందు కొత్త సంవత్సరం సందర్భంగా రాజ్‌భవన్‌లో ఉదయం ప్రజాదర్బార్ జరిగింది. రాష్ట్రంలోని వివిధప్రాంతాల నుంచి సామాన్యులే గాక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో రాజ్‌భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ నరసింహన్ మాట్లాడుతూ.. 2018 సాఫల్య సంవత్సరంగా తాను పరిగణిస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. గవర్నర్‌ను కలిసినవారిలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, డీజీపీ మహేందర్‌రెడ్డి, మాజీ డీజీపీ అనురాగ్‌శర్మ, నగర పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, హోంశాఖ ముఖ్యకార్యదర్శి రాజీవ్ త్రివేది, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ అజయ్‌మిశ్రా, ముఖ్యకార్యదర్శి అదర్‌సిన్హా తదితరులు ఉన్నారు.



సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ దంపతులకు పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు నవీన్‌చంద్, జే పూర్ణచందర్‌రావు, జితేందర్, మల్లారెడ్డి తదితరులు



గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

అరచేతిలో స్మార్ట్ పోలీసింగ్

- ప్రత్యేక యాప్‌లో సమస్త సమాచారం
- హోంగార్డు నుంచి రాష్ట్రస్థాయి అధికారి వరకూ అందరికీ ట్యాబ్‌లు
- అత్యాధునిక టెక్నాలజీతో నేరాల అదుపు
- టీఎస్ కాప్‌ను ప్రారంభించిన డీజీపీ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తేతెలంగాణ:

తెలంగాణ పోలీస్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను సంతరించుకొంటున్నది. గల్లీలో పెట్రోలింగ్ చేసే పోలీస్ కానిస్టేబుల్ దగ్గరి నుంచి రాష్ట్ర డీజీపీ వరకూ ప్రతి ఒక్క సిబ్బంది అరచేతిలోనే తమ శాఖకు సంబంధించిన సమాచారం యావత్తూ అందుబాటులో ఉండేవిధంగా డీజీపీ మహేందర్‌రెడ్డి కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ తదితర సమాచారంతో కొత్తగా రూపొందించిన టీఎస్‌కాప్ పేరుతో మొబైల్ యాప్‌ను ఒక ట్యాబ్‌లో పొందుపరిచి రాష్ట్రంలోని పోలీసులందరికీ పంపిణీ చేయనున్నారు. ప్రపంచస్థాయి పోలీస్ వ్యవస్థకు దీటుగా ఈ యాప్‌కు సంబంధించిన టెక్నాలజీపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. 54 ప్రధాన అంశాలతో ఈ స్మార్ట్ పోలీసింగ్ యాప్ తయారైంది. సిబ్బంది, పెట్రోలింగ్ వాహనాలు తిరిగే వ్యవస్థను, సీసీ కెమెరాల వ్యవస్థను, పాత నేరస్థుల చిరునామాలు, గతంలో జరిగిన నేరాల వివరాలను.. జియో ట్యాగింగ్ చేశారు. అత్యాధునిక టెక్నాలజీతో తయారుచేసిన ఈ మొబైల్ అప్లికేషన్ ఇప్పుడు దేశంలోనే ఆదర్శంగా నిలువనున్నది. సోమవారం రాష్ట్ర పోలీస్‌శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ టీఎస్‌కాప్ మొబైల్ యాప్‌ను డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా టీఎస్‌కాప్ మొబైల్ యాప్ ఉన్న 1700 ట్యాబ్‌లు ఇచ్చామని, పెట్రోలింగ్ సిబ్బంది, నేరాలు జరిగిన ప్రదేశాలకు వెళ్లే సిబ్బంది, తనిఖీలు చేస్తున్న సిబ్బంది చేతిలో ట్యాబ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. త్వరలో వీటిని రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నామన్నారు. గతంలో ఏదైనా కేసు దర్యాప్తు చేయాలంటే మరికొన్ని ఇతర శాఖలపై ఆధారపడాల్సి వచ్చేందని.. ఇప్పుడు సంబంధిత అన్ని శాఖల సమాచారంతో టీఎస్‌కాప్ లింక్ అయి ఉన్నదని తెలిపారు.



సోమవారం పోలీస్‌శాఖ ప్రధాన కార్యాలయంలో టీఎస్‌కాప్ మొబైల్ యాప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి. చిత్రంలో పోలీస్ ఉన్నతాధికారులు అంజనీకుమార్, నవీన్‌చంద్, మహేశ్ భగవత్, వీవీ శ్రీనివాస్‌రావు తదితరులు

54 అంశాలతో టీఎస్‌కాప్

ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్, నేరాలు అదుపు, సేవలు, నేరాలు ఛేదించడం, విచారణ, కోర్టు - విచారణ, ట్రాఫిక్, నిఘా, సిబ్బందికి సంబంధించిన శాఖాపరమైన అంశాలు, బెనిఫిట్స్, ప్రయోజనాలు వంటి పలురకాల ప్రయోజనాలు టీఎస్‌కాప్‌లో ఉన్నాయని డీజీపీ వెల్లడించారు. ఈ యాప్ నేరాలు అదుపు చేయడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్తారు. అక్కడ ప్రాథమికంగా సేకరించిన ఆధారాలను యాప్‌లో షేర్ చేస్తారు. ఘటన స్థాయిని బట్టి చుట్టుపక్కల ప్రాంతాల్లోని పోలీసు అధికారులు అప్రమత్తమవుతారు. నేరం జరిగిన తీరును పరిశీలిస్తేనే కొన్ని గ్యాంగులపై అనుమానం వస్తుందని, ట్యాబ్‌లో నేరగాళ్లు, అనుమానిత ముఠాల వివరాలు కూడా ఉండటం వల్ల.. ఆ క్షణం నుంచి వారి వేట మొదలవుతుందన్నారు. అనుమానితులు ఇచ్చే సమాచారం సరైందా కాదా అని నిర్ధారించుకోవడానికి వారికి సంబంధించిన వ్యక్తిగత విషయాలు యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. బీట్‌మేనేజిమెంట్‌లో షిఫ్టులవారీగా పనిచేసే సిబ్బంది సమాచారాన్ని పరస్పరం పంచుకోవచ్చు. వారి కదలికలన్నీ జియోట్యాగింగ్ ద్వారా ఉన్నతాధికారులకు తెలిసిపోతుంది. బదిలీపై వచ్చే అధికారులకు అవగాహన కోసం ఆయా ప్రాంతాల్లో నాలుగేండ్లుగా జరిగిన నేరాలకు సంబంధించిన డాటాబేస్ అందుబాటులో ఉంటుంది. తరచూ జైళ్లకు వెళ్లి విడుదలయ్యే నేరగాళ్ల సమాచారమూ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు మిస్సింగ్, గుర్తు తెలియని శవాలు, పరారీలో ఉన్న నేరగాళ్లకు సంబంధించిన సమాచారాన్నీ ఈ యాప్‌లో పొందుపరిచారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు సంబంధించిన సమాచారమూ ఇందులో ఉంటుంది. వీటితోపాటు సిబ్బంది శాఖాపరమైన వృత్తిగత సమాచారం ఈ యాప్‌లో పొందుపరిచారు. లీవ్‌లు, పేస్లిప్‌లు, సర్వీస్ బుక్ వివరాలను కూడా టీఎస్ కాప్‌లో చూసుకోవచ్చు. అవసరాన్ని బట్టి మున్ముందు మరిన్ని ఫీచర్లను జతచేస్తారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పోలీసు అధికారులు అంజనీకుమార్, గోపాలకృష్ణ, వీవీ శ్రీనివాస్‌రావు, మహేశ్ భగవత్, సందీప్ శాండిల్య, నవీన్‌చంద్, తరుణ్‌జోషి, అభిలాష్ బిస్త్, గోవింద్ సింగ్, చారుసిన్హా, అనిల్‌కుమార్, శ్రీవత్సవ, శిఖా గోయల్, బాలనాగదేవి, స్టీఫెన్‌రవీంద్ర, సజ్జనార్, నాగిరెడ్డి, రమేశ్‌రెడ్డి, సంజయ్ జైన్, జితేందర్, కే శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో లాభార్జనకు స్వస్తి

- 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చు
- 10 శాతం పైచిలుకు ఫీజుల పెంపుపై జడ్‌ఎఫ్‌ఆర్సీ ఏర్పాటు
- ఫీజు పెంపును లాభంగా చూపడానికి వీల్లేదు
- ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ కీలక సిఫారసులు
- ఒక్కశాతం ఫీజు పెంచినా లెక్క పక్కాగా ఉండాలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని ప్రైవేటుస్కూళ్లు లాభాపేక్ష అనేది ఏమాత్రం లేకుండా ఫీజులు వసూలు చేయాల్సి ఉందని ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ స్పష్టం చేసింది. ప్రభుత్వానికి సమర్పించిన కమిటీ సిఫారసుల ప్రకారం గతంలో మాదిరిగా ఐదుశాతం లాభం కూడా ఆర్జించడానికి అవకాశం లేదు. అసలు లాభాల ఊసెత్తకుండా ఇకనుంచి పాఠశాలలను జీరోప్రాఫిట్‌తోనే నడిపించాలి. కరస్పాండెంట్ కూడా నెలనెలా జీతమే తీసుకోవాలి. ప్రతిరూపాయికీ లెక్కలు పక్కాగా ఉండాలి. ఒక్కశాతం ఫీజు పెరిగినా అది యాజమాన్యాలకు లాభంగా పరిణమించకూడదు. ఇప్పటికే లాభాలు ఆర్జిస్తున్న స్కూళ్లు వసూలు చేస్తున్న ఫీజులు కూడా కచ్చితంగా నియంత్రణ పరిధిలోకి రావాలి. ఇప్పటివరకు ఆదాయవ్యయాలు పోను 5 శాతం లాభాలు పొందవచ్చని గతంలో జీవో ఇచ్చారు. కాని ఆ ఐదుశాతం లాభాలను కూడా ఆర్జించకుండా.. పూర్తిగా సేవాభావంతో ప్రైవేటు పాఠశాలలను కొనసాగించాల్సి ఉందని ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ గట్టిగా సిఫారసు చేసింది. ప్రైవేటుస్కూల్ ఫీజుల నియంత్రణపై ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ 52 పేజీల నివేదికను గత శనివారం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కమిటీ సిఫార్సులు దేశంలోనే ఆదర్శవంతంగా ఉంటాయని, వీటిని ప్రభుత్వం అమలు చేస్తే భవిష్యత్తులో ప్రైవేటుస్కూల్ ఫీజులు పూర్తిగా అదుపులోకి వస్తాయని ప్రొఫెసర్ తిరుపతిరావు 'నమస్తే తెలంగాణ'తో అన్నారు. విద్యాశాఖ వెబ్‌పోర్టల్‌లో కేవలం 4,000 స్కూళ్లు మాత్రమే తమ స్కూల్ ఫీజుల వివరాలను అప్‌లోడ్ చేశాయని, ఈ నేపథ్యంలో 12 వేల స్కూళ్ల ఫీజులను నియంత్రించడం సాధ్యం కాదన్న ఉద్దేశంతోనే 10 శాతం వరకు ఫీజులను పెంచుకోవచ్చని సిఫారసు చేశామని చెప్పారు. ఇందులో ఒక్కపైసా లాభం చూసుకోకూడదని ప్రొఫెసర్ తిరుపతిరావు అన్నారు.

కమిటీ సిఫారసుల్లో ముఖ్యమైనవి..

- ప్రస్తుతం స్కూల్‌లో చదువుతున్న విద్యార్థి నుంచి వసూలు చేస్తున్న ఫీజులను 10 శాతం పెంచుకోవచ్చు. ఆడిట్ నివేదిక ప్రకారం రూపాయి లాభం కూడా ఉండొద్దు. స్కూళ్లవారీగా నిర్ణయించిన ఫీజుల వివరాలను ప్రభుత్వ వెబ్‌పోర్టల్‌లో కచ్చితంగా అప్‌లోడ్ చేయాలి. అలాచేయని స్కూళ్లలో ఫీజుల ఖరారు ప్రక్రియ నిలిచిపోతుంది. అలాగే స్కూళ్లలో గాని, స్కూల్ నిర్ణయించిన దుకాణంలోనే పుస్తకాలు, ఇతర స్టేషనరీ కొనుగోలు చేయాలని వత్తిడి చేయకూడదు.
- ప్రైవేటుస్కూళ్లలో 10 శాతం కంటే ఎక్కువ ఫీజులను పెంచుకోవాలనుకుంటే.. వారు కొత్తగా ఏర్పాటు చేయనున్న ప్రాంతీయ ఫీజు రెగ్యులేషన్ కమిటీ (జడ్‌ఎఫ్‌ఆర్‌సీ)కి దరఖాస్తు చేసుకోవాలి. ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవు. ప్రైవేటు స్కూళ్ల గుర్తింపు శాశ్వతంగా రద్దుచేసే అవకాశమూ ఉంటుంది. ఈ జాబితాలో రాష్ట్ర సిలబస్ పాఠశాలలతో పాటు సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, ఐబీ, కేంబ్రిడ్జ్ స్కూళ్లు కూడా ఉంటాయి.
- అన్నిరకాల ప్రైవేటు పాఠశాలల్లో అర్హులైనవారినే బోధనా సిబ్బందిగా నియమించాలి. విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలు కచ్చితంగా ఉండాలి. పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంచేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలి.
- 2018-19 విద్యాసంవత్సరం నుంచి ప్రాంతీయ ఫీజు నియంత్రణ కమిటీ (జడ్‌ఎఫ్‌ఆర్‌సీ) మార్గదర్శకాలు అమలులోకి తీసుకురావాలి. వీటిని యాజమాన్యాలు కచ్చితంగా అమలు చేయాలి.
- ఫీజులు వసూలుచేసే ప్రక్రియ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఉండాలి. ప్రైవేటు పాఠశాలల్లో క్యాపిటేషన్ ఫీజులను వసూలు చేయకూడదు. ఇదివరకే వసూలు చేసిన క్యాపిటేషన్ ఫీజులు వాపసు ఇచ్చేయాలి. విద్యార్థి అడ్మిషన్ తీసుకున్నప్పుడు మాత్రమే అడ్మిషన్ ఫీజు వసూలు చేయాలి.
- ఐచ్ఛికంగా వసూలు చేస్తున్న ఫీజులు కేవలం రవాణా, బోర్డింగ్, మెస్, డైనింగ్‌తోపాటు విహారయాత్రల వంటివాటికే పరిమితం చేయాలి. వసూలు చేస్తున్న ప్రతి ఫీజుకు రసీదు కచ్చితంగా ఉండాలి. ఫీజుల ద్వారా వచ్చిన నిధులను ఇతర సంస్థలకు మళ్లించవద్దు.
- యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్టు రుజువైతే మొదటినేరం కింద రూ.5 లక్షలు, రెండోనేరం కింద రూ.10 లక్షల జరిమానా వసూలు చేయాలి. మూడోనేరం కింద రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడం వంటి కఠినచర్యలు ఉంటాయి.

ఐఐటీ-జేఈఈకి 14 లక్షల దరఖాస్తులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఐఐటీ, ఎన్ఐటీ ఇతర జాతీయ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా ఏప్రిల్ 8న నిర్వహించనున్న ఐఐటీ-జేఈఈ మెయిన్ రాతపరీక్ష దరఖాస్తుల గడువు ముగిసింది. దేశవ్యాప్తంగా దాదాపు 14 లక్షలకుపైగా విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నట్టు తెలిసింది. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నుంచి దాదాపు 1.50 లక్షలమంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నట్టు కోచింగ్ సంస్థల యాజమాన్యాలు అభిప్రాయపడ్డాయి.

ప్రజా వైద్యుడు విశ్వనాథరావు కన్నుమూత



విశ్వనాథరావు (ఫైల్)

మడికొండ(వరంగల్): వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట పట్టణానికి చెందిన ప్రజా వైద్యుడు డాక్టర్ ఒడితెల విశ్వనాథరావు(75) సోమవారం కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కొంతకాలంగా అమెరికాలోని మిచిగన్‌లో గల తన కూతురు వద్ద ఉంటూ చికిత్స పొందుతున్నారు. అక్కడే ఉన్న ఆయన సోమవారం మృతిచెందారనే సమాచారంతో కాజీపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజా వైద్యుడిగా, ఆధ్యాత్మిక కార్యకలాపాల నిర్వాహకుడిగా, విద్యాసంస్థల ప్రతినిధిగా విశ్వనాథరావు విశేష సేవలందించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మందాడి సత్యనారాయణ, మార్తినేని ధర్మారావు, ప్రముఖ వైద్యులు ఆయన ఇంటికి చేరుకుని విశ్వనాథరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు.



పాకిస్థాన్‌కు గత పదిహేనేండ్లుగా అమెరికా 33 బిలియన్ డాలర్ల సాయం అందించింది. కానీ వారు అమెరికాకు చేసిందేమీలేదు.అబద్ధాలతో వెన్నుపోటు పొడిచారు. టెర్రరిస్టులకు స్వర్గసీమగా వారిని పెంచి పోషించారు. మేం మాత్రం అఫ్ఘానిస్థాన్‌లో వెతికాం. దీంతో మా గత నేతలంతా ఎంత బుద్ధిహీనంగా ఉన్నారో తెలుస్తున్నది.

డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

మనం ఎంతో త్యాగపూరితమైన నిబద్ధ పనితో గతేడాదిని ముగించాం. అనేక సవాళ్లు ఎదుర్కొని అంతర్గత, బహిర్గత సవాళ్లకు దీటుగా దేశం గర్వించే విధంగా స్పందించాం. అయితే రాజకీయాలకు అతీతమైన మన సైనిక బలగాల గత గౌరవప్రదమైన ఆచరణను ఎత్తిపడుదాం.



బిపిన్ రావత్, భారత ఆర్మీ చీఫ్

చరిత్రలో నేడు



1757
భారత్‌లో కలకత్తాను ఆక్రమించిన బ్రిటిష్ సేనలు.

1906
మొదటిసారి 'ఎయిర్ కండిషనర్'ను కనుగొన్న అమెరికా ఇంజినీర్ విల్లిస్ క్యారియర్





1947
తూర్పు బెంగాల్‌లో శాంతియాత్ర చేపట్టిన గాంధీ.

మహారాష్ట్రలోని మాలేగావ్‌లో జరిగిన పేలుళ్లపై మొదట ముస్లిం టెర్రరిస్టు గ్రూపుల పనే అనుకున్నారు. విచారణ చేపట్టిన మహారాష్ట్ర ఏటీఎస్ అధికారులు పేలుళ్లకు హిందూ తీవ్రవాద అభినవ్ భారత్ సంస్థ కారణమని తేల్చింది. కుట్రదారులుగా సాధ్వీ ప్రజ్ఞాసింగ్, లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ పురోహిత్‌లను ప్రకటించింది. కానీ కాలక్రమంలో ఎన్ఐఏ మాత్రం సాక్ష్యాధారాలు లేవని వారిని విచారణ నుంచి తప్పించింది. రెండు దర్యాప్తు సంస్థల విచారణల ఫలితాలు వైరుధ్యంగా ఉంటే నేర విచారణల పైనే అనుమానాలు వ్యక్తమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇది మంచి పరిణామం కాబోదు.

ది హిందూ

ఉత్తరప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రాల ఎన్నికలు, ఫలితాలు 2017 సంవత్సరాన్ని రాజకీయ ప్రధానమైనదిగా చేశాయి. యూపీని చేజిక్కించుకోవటం, వ్యతిరేకత ఎదురైనా గుజరాత్‌ను నిలుపుకోవటం బీజేపీకి ఊరట కలిగించినా, రాబోయే గడ్డు కాలానికి గట్టి సంకేతమే ఎదురైంది. ఈ ఏడాదిలోనే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఎన్నికలున్నాయి. రాహుల్‌గాంధీ కాంగ్రెస్‌కు పూర్వవైభవం తేవడంకు యువరక్తాన్ని ఎక్కిస్తున్నారు. ఏదేమైనా ముందున్న కాలమంతా బీజేపీకి ముండ్ల బాటేనని అనటంలో సందేహం లేదు..

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

రాజకీయ రజనీ!

ఎట్టకేలకు నటుడు రజనీకాంత్ తమిళ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్టు ప్రకటించారు. రజనీకాంత్, కమల్‌హాసన్ రాజకీయాలలోకి ప్రవేశించనున్నట్టు కొంతకాలంగా చెబుతునే ఉన్నారు. కమల్‌హాసన్ ఒకడుగు ముందుకు వేసినట్టు కనిపించినప్పటికీ, మళ్ళా స్తబ్ధుగా మారారు. దీంతో ఇక రజనీకాంత్ ముందడుగు వేస్తారా అనే అంశంపై అందరి దృష్టి నిలిచింది. అన్నా డీఎంకె తిరుగుబాటు అభ్యర్థి, శశికళ బంధువు దినకరన్ ఇటీవల జయలలిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగర్ నియోజకవర్గం నుంచి గెలువడంతో భవిష్యత్ రాజకీయాలు ఎట్లా ఉంటాయనే చర్చ మొదలైంది. ఈ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత– రజనీకాంత్ తన అభిమాన సంఘాలతో ఐదు రోజులపాటు చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన వెంటనే తాను రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్టు ఆదివారంనాడు ప్రకటించారు. రెండు ద్రవిడ పార్టీలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారనే అభిప్రాయం ఇటీవలి కాలంలో వ్యక్తమవుతున్నది. రాజకీయాలలో కొత్త నీరు చేరాలని ప్రజలు కోరుకుంటున్న దశలో రజనీకాంత్ కొత్త రాజకీయపక్షం స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. తన రాజకీయ ప్రవేశం తక్షణావసరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అవినీతిని అంతమొందించి, నిజాయితీతో కూడిన, పారదర్శక పాలన నెలకొల్పుతానని, ఆధ్యాత్మిక రాజకీయాలను నెరుపుతానని ఆయన వివరించారు. తాము ఎన్నికైతే మూడేండ్లలో వాగ్దానాలను అమలు చేస్తామని, చేయలేకపోతే వెంటనే రాజీనామా చేస్తామని చెప్పడాన్ని బట్టి ఆయన నిబద్ధత గల రాజకీయాలను ప్రచారం చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రచారం సాగించి కేజ్రీవాల్ ఢిల్లీలో విజయవంతం కావడం గమనార్హం.

రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది.

రజనీకాంత్ రాజకీయాలలో నెగ్గుకురాగలరా అనే విషయం ఎట్లా ఉన్నా, ఆయన ప్రవేశించిన సందర్భం మాత్రం అనుకూలంగా ఉన్నది. జయలలిత మరణించడం, కరుణానిధి వృద్ధాప్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరం కావడం వల్ల తమిళనాట రాజకీయ శూన్యం ఏర్పడింది. జయలలిత తరువాత అన్నాడీఎంకేలో చెప్పుకోదగిన నాయకుడు ఒక్కరూ లేరు. గత ఏడాది అంతా నాయకుల కుమ్ములాటలోనే గడిచింది. అన్నాడీఎంకేలోని రెండు పక్షాలు పదవుల కోసం తగవులాడుకోవడం, శశికళ ప్రాబల్యం నుంచి బయటపడి అధికారం కాపాడుకోవడానికి ఒక్కటి కావడం మొదలైన పరిణామాలన్నీ ప్రజలకు రోత కలిగిస్తున్నాయి. జయలలిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగరం నియోజకవర్గం నుంచి దినకరన్ ఎన్నికయినప్పటికీ, ఈ ఎన్నికల ఫలితాన్ని రాష్ట్రంలో శశికళ పట్ల ఉన్న ఆదరణకు సూచికగా భావించలేము. డీఎంకే పరిస్థితి కూడా గొప్పగా లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కరుణానిధి వారసత్వం కోసం ఇరువురు కుమారుల మధ్య సాగిన కలహం పార్టీ విజయావకాశాలను దెబ్బకొట్టింది. స్టాలిన్ వైపు కరుణానిధి మొగ్గు చూపినప్పటికీ, ఆయకు తండ్రికి ఉన్నటువంటి జనాకర్షణ లేదు. ఏడాదికాలంగా తమిళనాడు రాజకీయం అనేక మలుపులు తిరిగింది. అసెంబ్లీలో బయటా వివిధ సందర్భాలలో ప్రతిపక్ష నేత అయిన స్టాలిన్ పరిణత వైఖరిని ప్రదర్శించలేకపోయారు. అన్నాడీఎంకే, డీఎంకే పార్టీలలో ఏదో ఒకటి అధికారంలోకి రావడం, అవినీతి పాలన సాగించడం, ప్రజలు విధిలేక రెండింటిలో ఏదో ఒక దానిని ఎన్నుకోవడం ఎంతో కాలంగా సాగుతున్నది. ఈ రెండింటికి భిన్నంగా విశ్వసనీయమైన మరో రాజకీయపక్షం లేదు. ఈ రాజకీయ శూన్యత రజనీకాంత్‌కు అనుకూలాంశం.

రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది. అంటే అన్నాడీఎంకేలో నెలకొన్న అనిశ్చితి, దినకరన్ గెలుపు మూలంగా అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడైనా ముందుకు రావచ్చని భావించి ఉంటారు. ఆయన ప్రధాన లక్ష్యం అసెంబ్లీ ఎన్నికలే. రజనీకాంత్‌కు, బీజేపీతో సైద్ధాంతిక సారూప్యం ఉన్నది. అందుకే రజనీకాంత్ పార్టీ పెడుతున్నట్టు ప్రకటించగానే, బీజేపీ నుంచి హర్షం వ్యక్తమైంది. తమిళనాడులో స్వయంగా చొచ్చుకుపోలేని బీజేపీ, తెరవెనుక ఉండి అన్నాడీఎంకే నాయకులను నియంత్రిస్తున్నదనే అభిప్రాయం ఇప్పటికే కలిగింది. రజనీకాంత్ రాజకీయ ప్రవేశానికి ప్రేరణాశక్తి కూడా బీజేపీ అనే అనుమానాలు ఉన్నాయి. తమిళ మూలాలు లేని రజనీకాంత్ ఉత్తరాది పార్టీ అయిన బీజేపీ ప్రోద్బలంతో రాజకీయాలు నెరుపుతున్నారనే ప్రచారం సాగే అవకాశం ఉన్నది. సినీ నటుడిగా తమిళ ప్రజల ఆదరణ పొందిన రజనీకాంత్, అభిమాన సంఘాలపైనే ఆధారపడకుండా, రాజకీయ పార్టీని పటిష్ఠంగా నిర్మించుకోగలగాలె. నిజాయితీతో, సమర్థవంతమైన పాలన అందిస్తాడనే నమ్మకం కలిగించడం కూడా పెద్ద సవాలు.

జనగళం

ఉద్రిక్తతలు రెచ్చగొట్టొద్దు

ప్రపంచ శాంతికి విఘాతంగా కలిగించేలా ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ మాట్లాడుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా వేసిన అణుబాంబుల ప్రభావంతో లక్షలాది మంది మరణించారు. ఇప్పటికీ అక్కడ అనేక వ్యాధులు వస్తున్నాయి. కానీ ఉత్తరకొరియా అధ్యక్షుడు అణు బటన్ ఎప్పుడూ తన టేబుల్ మీదనే ఉంటుందని వ్యాఖ్యానించడం గర్హనీయం. అమెరికా, ఉత్తరకొరియాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. కానీ కయ్యానికి కాలుదువ్వే విధంగా ఇరుదేశాల అధినేతలు మాట్లాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలి.

- పి.లక్ష్మణ్, హైదరాబాద్

రైతులు సహకరించాలి

రైతాంగానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తామని చెప్పిన మాటను రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకున్నది. కొత్త ఏడాది సందర్భంగా అమల్లోకి తేవడం హర్షణీయం. ఈ పథకం దిగ్విజయవంతంగా అమలు కావాలంటే రైతాంగం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలిగించుకోవాలన్న ప్రభుత్వ విజ్ఞప్తిని పాటించాలి.

- జి.శేఖర్, వరంగల్

పాకిస్థాన్ వక్రబుద్ధి

భారత్ శాంతి కోరుకుంటూ పాకిస్థాన్‌తో సత్సంబంధాలు నెలకొల్పడానికి కృషి చేస్తున్నది. కానీ పాకిస్థాన్ మాత్రం సరిహద్దు వెంట ఉద్రిక్త పరిస్థితులను నెలకొల్పుతున్నది. ఉగ్రవాదానికి ఊతమిస్తున్నది. కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న వైఖరిని ఇప్పటికే అనేక దేశాలు తప్పుపట్టాయి. అయినా ఆ దేశ వైఖరిలో మార్పురావడం లేదు.

- సి.శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@namasthetelangaana.com Fax-040-23291118

విశ్లేషణ



ఎస్.జగన్నాథస్వామి

అన్నిరంగాల్లోనూ అభివృద్ధి

రాదేమోననుకొన్న తెలంగాణను మనం సాధించుకు న్నాం. వచ్చిన తెలంగాణను దాని ప్రగతిని అటకెక్కిం చాలనుకున్న వారి ప్రయత్నాలను వమ్ముచేసి నిలదొ క్కుకున్నాం. ఈ మూడున్నరేండ్లలో తెలంగాణలో అభి వృద్ధి జరిగిందా అంటే చెప్పే జవాబు చాల సులభమే. నిజమైన అభివృద్ధి అంటే తెలువని వారికి, అభివృద్ధి అంటే మేము మాత్రమే అభివృద్ధి చెందాలని లేదా మేం చెప్పేదే లేదా చేసేదే అభివృద్ధి అనుకొనే వారికి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కనిపించకపోవచ్చు. రాజకీయాలకు అతీతంగా శాస్త్రీయంగా జరుగుతున్న మార్పులను చర్చిద్దాం. అది అభివృద్ధా కాదా అనేది ప్రజలే నిర్ణయిస్తారు.

ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ ఇదేనా అని అడిగితే, అవుననడానికి సందేహించను. సారుతో పాల్గొన్న చర్చల్లో అనేకసార్లు సారు తెలంగాణ పట్ల తన కలలను, అన్నిరంగాల అభివృద్ధి పట్ల తన ఆలోచనలను నిర్దిష్టంగా పంచుకొనేవారు. వాటిని చర్చలనే దానికంటే ఒక తరగతి గదిలో పాఠంలాగ అనిపించేది. సారు పాఠాల సారాన్ని నేడు జరుగుతున్న మార్పులకు అన్వయించి చూద్దాం.

రాజకీయాలు: తెలంగాణ ఏర్పడిన తొలినాళ్ళలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు చాలాకుట్రలు జరిగాయి. ఓడిపోయిన రాజకీయ నాయకులతోపాటు ఆంధ్ర పెత్తనంలో ఉన్న మీడియా తెలంగాణకు వ్యతిరేకంగా చేయవలసినన్ని చేశాయి. ఆ పరిస్థితులను తట్టుకొని నిలదొక్కుకోవడానికి అవసరమైంది అపర చాణక్యంతో పాటు అవసరమైన రాజకీయజ్ఞత. అందివచ్చే అన్ని అవకాశాలను అందిపుచ్చుకొనే నేర్పు అవసరం. దానిలో మొదటిదే రాజకీయ పునరేకీకరణ. నేటి ఈ రాజకీయ పునరేకీకరణ తెలంగాణ ఆస్తిత్వానికి ఆయువు పట్టు.

కరెంట్ సమస్యలు: మాజీ సీయం కిరణ్‌కుమార్‌రెడ్డి మాట.. 'తెలంగాణ వస్తే అంధకారమవుతుంది, పరిశ్రమలు మూతపడుతాయి'. నిజంగా ఇది చాలా క్లిష్టమైన సమస్యే. కానీ సీఎం కేసీఆర్ నిబద్ధతతో ప్రణాళికాబద్ధంగా అధికారులందరినీ సమన్వయపరుస్తూ కరెంట్ సమస్యను తీర్చడమేకాదు తెలంగాణను విద్యుత్ సమృద్ధిరాష్ట్రంగా మలిచారు. దీంతో పోతాయనుకొన్న పరిశ్రమలు పోలేదు కదా ఇబ్బడి ముబ్బడిగా కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. ముందుచూపుతో అటు థర్మల్ ఇటు సోలార్ విద్యుత్ తోపాటు పవన విద్యుత్ ప్రణాళికలు భవిష్యత్తులో తెలంగాణను గ్రీన్ ఎనర్జిలో ముందువరసలో నిలబెట్టడం ఖాయం.

సామాజికాంశాలు: చాలామంది అనే మాట సామాజిక తెలంగాణ రావాలని, వచ్చింది సామాజిక తెలంగాణ కాదని. అసలు ఒక రాష్ట్రాన్ని సామాజిక రాష్ట్రమని ఎప్పుడంటారు? మూడున్నరేండ్లలో వచ్చిన వస్తున్న మార్పులను చూస్తే.. పౌరసరఫరాల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసి పేదవారికి నిత్యావసర వస్తువులను అందిస్తూ అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజాధనాన్ని రక్షించడం ప్రభుత్వ సామాజిక బాధ్యత కాదా? కళ్యాణలక్ష్మీ పథకంతో పేద ఆడపిల్ల పెళ్లి తల్లిదండ్రులకు భారంగా కాక వరంగా మారడం సామాజిక రాష్ట్రంలో భాగం కాదా? పేద పిల్లలకు విదేశీ విద్యకు 20 లక్షల వరకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించడం సామాజిక రాష్ట్ర లక్షణం కాదా? గ్రామ గ్రామాన చెరువుల పునరుద్ధరణ సామాజికం కాదా? మత్స్యకారుల కోసం చెరువుల్లో చేపల పంపిణీ, గొల్లకురుమల కోసం గొర్రెల పంపిణీ, క్షురకులకోసం క్షౌరశాలలకు సహాయం, రజకులకు అవసర వస్తువుల పంపిణీ, ఇప్పుడు బీసీలకు ప్రత్యేకంగా లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు రూపుదిద్దుకోవడం సామాజిక న్యాయానికి సంబంధించింది కాదా? డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, మిషన్‌భగీరథ తదితరాలు సమాజికాంశాలు కావా?

కాబట్టి సామాజిక విషయాల్లో ప్రభుత్వ బాధ్యతలను చర్చించే క్రమంలో అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం పాత్రను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. మూడు దశాబ్దాలుగా వ్యవస్థీకృతమైన అవినీతిని ఉన్నపలంగా తొలిగించాలంటే సాధ్యంకాని విషయమని ప్రతి ఒక్కరు అంగీకరించేదే. అయితే విపక్షాలు విమర్శించడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ దురదృష్టమేమంటే సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన మేధావి వర్గాలు కూడా సరైన విమర్శలు కాకుండా విమర్శలు విమర్శల కోసమే అన్నట్లు మాట్లాడటం సమాజాన్ని తప్పుదోవపట్టించడమే.

ప్రభుత్వ వర్గాల నిర్ణయాల్లో ఏవైనా తప్పులున్నా, ప్రజా సంక్షేమానికి వ్యతిరేక నిర్ణయాలున్నా వాటిని లేవనెత్తి చూపాల్సిన బాధ్యత ప్రతి పక్షాలదే. అసలు సూచనలు, సలహాలను పక్కనబెట్టి అన్నిటిని విమర్శించడానికే మేమున్నాంఅంటే ప్రజల్లో చులకన అవడమే కాకుండా అసలు ప్రతిపక్షమే లేని రాష్ట్రంగా చేస్తారేమోననిపిస్తుంది. ఏ నాగరిక ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా దీన్ని కోరుకోదు.

ఆరోగ్యరంగంలో కూడా తెలంగాణ ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఆరోగ్య తెలంగాణను ఆవిష్కృతం చేస్తున్నయి. పౌరుల ఆరోగ్యం బాగున్నప్పుడే మానవవనరులను ప్రభావవంతంగా రాష్ట్ర ప్రగతికి ఉపయోగించుకోగలం. గత ప్రభుత్వాలు ప్రజలు వైద్య అవసరాలకు ప్రైవేట్ రంగాన్ని ఆశ్రయించే విధంగా చేశారు. ప్రభుత్వ వైద్యశాలలను నిర్వీర్యం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలలను పరికరాలపరంగా, వైద్యులు సహాయక సిబ్బంది నియామకాలను చేపడుతూ ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తున్నది.

ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య పథకం నాణ్యమైన విద్యను ప్రతి చిన్నారి దరిచేర్చేది. అందుకోసం అన్ని వర్గాల కోసం అధిక సంఖ్యలో గురుకులాలను ఏర్పరుస్తూ మొదటి అడుగు వేసింది. గురుకులాల మీద వస్తున్న విశ్లేషణలు వాటిపై నమ్మకాన్ని పెంచుతున్నాయి. అయితే రానున్న సంవత్సరాల్లో పెరిగే తరగతులకు, విద్యార్థుల సంఖ్యకు సరిపడే సంఖ్యలో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉంటుంది. ఇంకా వీటి సంఖ్యను పెంచి విద్యార్థులందరికి అందుబాటులోకి తెస్తే కేజీ టు పీజీ పట్టాలకెక్కినట్లే. అన్ని పాఠశాలల్లో కనీస వసతులను కల్పించి ఉన్న ఉపాధ్యాయులను నేటి అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దితే విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించగలుగుతాం. గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల సాంకేతిక విద్య చాలావరకు ప్రైవేట్ సంస్థల చేతిలోకి వెళ్లింది. అయినా గత మూడేండ్లలో విశ్వవిద్యాలయాలను పటిష్ఠపరిచి, అఫిలిఏషన్ ప్రక్రియలో రాజకీయ జోక్యాన్ని నిలువరించి సాంకేతిక విద్యా ప్రమాణాలను పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నవి. కానీ యూనివర్సిటీ విద్య పటిష్ఠతకు ఇంకా అనేక చర్యలు తీసుకోవాలి. ఈ మధ్యనే ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టింది. రెండు విశ్వవిద్యాలయాలు మినహా అన్నింటికీ ఉపకులపతులను నియమిం చింది. దాదాపు 500 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరుచేసి మూడు విశ్వవిద్యాలయాలు

ఈ మధ్యనే ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టింది. రెండు విశ్వవిద్యాలయాలు మినహా అన్నింటికీ ఉపకులపతులను నియమిం చింది. దాదాపు 500 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరుచేసి మూడు విశ్వవిద్యాలయాలు న్యాక్ గ్రేడ్ పొందడంలో తోడ్పాటునందించింది. యూనివర్సిటీలలోని ఖాళీలను గుర్తించడానికి కమిటీని వేసి దాదాపు 1600 ఖాళీలను నింపడానికి అనుమతులను మంజూరుచేసింది.

న్యాక్ గ్రేడ్ పొందడంలో తోడ్పాటునందించింది. యూనివర్సిటీలలోని ఖాళీలను గుర్తించడానికి కమిటీని వేసి దాదాపు 1600 ఖాళీలను నింపడానికి అనుమతులను మంజూరుచేసింది. అలాగే అన్ని విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీలను సమర్థులైన వారిచే నియమించాలి. ఇందులో రాజకీయప్రమేయం లేకుండా చూస్తే విశ్వవిద్యాలయాల ప్రగతికి వారే బాటలు వేస్తారు. నాణ్యతాప్రమాణాలను పాటించడంలో రాజీపడకుండా నియామకాలు చేపట్టేలా చూడాలి. దీని కోసం ముగ్గురు ఉపకులపతులు సమర్పించిన నివేదిక ఆధారంగా త్వరగా జీవోను వెలువరిస్తే అటు అభ్యర్థులకు, ఇటు విశ్వవిద్యాలయాల అధికారులకు మార్గదర్శకంగా ఉంటుంది. అన్ని విశ్వవిద్యాలయాల్లో సమాంతరంగా అధ్యాపక నియామకాలను చేపట్టడానికి మిగతా రెండు విశ్వవిద్యాలయాలకు కూడా ఉపకులపతు లను నియమించాలి. అధ్యాపకేతర సిబ్బందిని తాత్కాలికంగా నియమించే విషయంలో విశ్వవిద్యాలయాలకు నిర్దిష్ట సూచనలు చేయాలి. తాత్కాలిక సిబ్బంది అవసరంలేని పరిస్థితిని కల్పిస్తే విశ్వవిద్యాలయాలు మరింత బలోపేతమవుతాయి. ఇంజినీరింగ్ విద్యలాగానే ప్రైవేట్ డిగ్రీ కోర్సులను పటిష్ఠం చేయాలి. ఈ విధంగా ప్రగతికి అందరు కృషిచేస్తే దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ వెలుగొందుతుంది.

(వ్యాసర్త: మాజీ రిజిస్ట్రార్, డీన్, కాకతీయ విశ్వవిద్యాలయం)

విద్యుత్ వెలుగుల తెలంగాణ

తెలంగాణం



టి. తుల్జారాంసింగ్

2018 జనవరి 1 చరిత్రలో నిలిచిపోయిన రోజు. ప్రతి నూతన సంవత్సరం ప్రారంభ దినంగా వేడుకలు సాక్షీభూతంగా క్యాలండర్లో మరుగున పడిపోయే షరామామూలు దినం కాదు. తెలంగాణ రాష్ట్ర సమస్త రైతాంగం చిరకాల స్వప్నం వ్యవసాయానికి 24 గంటలు కరెంటు పల్లకీని మోసుకొస్తున్న పర్వదినం, పండుగ రోజు.

నాలుగు సంవత్సరాలకు పూర్వం ఆరు గంటలు కరెంటును రెండు విడుతలుగా కూడా నోచుకోని రైతాంగానికి 24 గంటల కరెంటు నిజంగానే నమ్మలేని సాకారమవుతున్న స్వప్నం. గతంలో రెండు, మూడు విడుతలుగా వచ్చే ఆరు గంటల వ్యవసాయ విద్యుత్ బదులు స్థానిక ఒత్తిడికి తలొగ్గి లేదా సబ్‌స్టేషన్ ఆ పరేటర్ల తప్పిదం మూలంగా అరగంట ఎక్కువ కరెంటు ఇచ్చినా పై అధికారుల మెమోలు, షోకాజ్ నోటీసులు అందుకు చీకటి రోజుల అనుభవం క్షేత్రస్థాయి విద్యుత్ ఇంజినీర్లది.

పండుగలకు, గ్రామాల్లో ఏమైనా శుభకార్యాలు జరిగినప్పుడు లేదా చనిపోయి అంత్యక్రియల అనంతరం స్నానపానాదుల నిమిత్తం పగటి పూట అరగంట కరెంటు ఇవ్వడానికి ఆపసోపాలు పడిన నేపథ్యం ఇప్పటికీ విద్యుత్ ఉద్యోగుల, ప్రజల మనసుల్లో స్పష్టంగానే ఉంది.

గృహ, వాణిజ్య వినియోగదారులకు పట్టణ, నగర ప్రాంతాల్లో 4 నుంచి 8 గంటలు, గ్రామాల్లోనైతే ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు విద్యుత్ కోతులుండేవి. పరిశ్రమలకు సెలవు రోజును కలుపుకొని వారానికి మూడురోజుల వరకు 'పవర్ హాలిడే' కొనసాగిన దుర్భర పరిస్థితుల నుంచి దేశం మొత్తమ్మీద మొట్టమొదటిసారిగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేస్థాయికి కేవలం నాలుగేండ్లలోపు చేరుకోవడం రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ సంస్థలు సాధించిన అపురూప విజయంగా అభివర్ణించవచ్చు.

చిమ్మ చీకట్ల నుంచి జిలుగు వెలుగుల దిశగా కొనసాగిన పయనంలో విద్యుత్ సంస్థలు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పనుల గురించి రైతాంగానికి తెలియజేసి నూతన సంవత్సర ఆరంభం నుంచి అందించనున్న 24 గంటల విద్యుత్ మూలంగా ఎదురుకాబోయే ఇబ్బందులు రైతాంగంతో చర్చించడమే ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

రాష్ట్రం ఏర్పడిన మొదలు రైతులకు 9 గంటల విద్యుత్‌ను అందిస్తూ వచ్చిన మఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల కరెంటు గురించి పక్కా ప్రణాళికలు రచించారు. సుమారు 22 లక్షల 60 వేల పంపుసెట్లు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నిరంతర విద్యుత్ అందించడానికి అవసరమైన విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం, ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్లు, 33 కేవీ లైన్ల సామర్థ్యం పెంపుదల, 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం తదితర పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 6574 మెగావాట్లు మన విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం కాగా ప్రస్తుతం 14845 మెగావాట్లకు చేరుకున్నాం. 13251 మెగావాట్ల ప్రాజెక్టులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. దీంతో తెలంగాణలో 2022 నాటికి సుమారు 28 వేల మెగావాట్ల విద్యుత్‌ను అందుబాటులోకి వస్తుంది. 9500 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ సెప్టెంబర్ 2017లో నమోదు కాగా వచ్చే ఫిబ్రవరిలో డిమాండ్ 10869 మెగావాట్లకు చేరుకోవచ్చునని ఒక అంచనా. కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం ఏడవ స్టేజీ ద్వారా 800 మెగావాట్లు, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం 1080 మెగావాట్లు, యాదాద్రి సూపర్ థర్మల్ కేంద్రం ద్వారా 4000 మెగావాట్ల విద్యుత్ అనగా సుమారు 5910 మెగావాట్ల థర్మల్ విద్యుత్ 2021 నాటికి గ్రిడ్‌కు అనుసంధానమవుతుంది. తద్వా రా తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా మిగులు దిశగా పయనిస్తున్నదని చెప్పవచ్చు.

పంప్‌సెట్లకు 24 గంటల కరెంటును కాకుండా నిర్మాణంలో ఉన్న వివిధ ఎత్తిపోతల పథకాలకు కూడా విద్యుత్‌ను అందించే దిశగా 400 కేవీ, 220 కేవీ, 132 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతున్నది. జూన్ 2, 2014 నాటికి కేవలం ఆరు 400 కేవీ సబ్‌స్టేషన్లు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 11కు చేరుకుంది. అదేవిధంగా నూరేళ్లలో పూర్తయిన 220 కేవీ సబ్‌స్టేషన్లు 20 కాగా, 132 కేవీ సబ్‌స్టేషన్లు 37 పూర్తి కావించబడ్డాయి. తద్వారా 200 కేవీ సబ్‌స్టేషన్ల సంఖ్య 71, 132 కేవీ సబ్‌స్టేసన్ల సంఖ్య 213కు చేరుకుంది. 2014 నాటికి 1683 కి.మీ. 400 కేవీ లైన్లకు 1950 కి.మీ. అదనంగా జోడించడవం ద్వారా 3633 కి.మీ. చేరుకోగా 220 కేవీ లైన్లు 5559 కి.మీ నుంచి 6899 కిలోమీటర్లకు, 132 కేవీ లైన్లు 9137 కి.మీ. నుంచి 10358 కి.మీ. చేరుకొని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్నాయి.

పంటల పొలాలు పొట్టకొచ్చే దశలో నీటి కొరత ఏర్పడి రైతులు పంట నష్టపోయే ప్రమాదం ఉన్నది. లోతు, ఎక్కువగా వేసుకున్న బోర్ల మూలంగా లోతు తక్కువున్న బోర్లలో నీరు ఇంకిపోవడం జరుగుతుంది. పంట పొలాలకు అధికంగా నీరుపారితే మొక్కలు మురిగిపోయి పంట నష్టం జరుగుతుంది.

ఇక డిస్కంల విషయానికి వస్తే వరంగల్ కేంద్రంగా ఉన్న టీఎస్ఎన్పీడీసీఎల్ పరిధిలో 17 జిల్లాల్లో 1147974 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా 14 జిల్లాలకు విస్తరించి వున్న టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో 1112025 కనెక్షన్లు వున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి వున్న 2180 సబ్‌స్టేషన్లకు అదనంగా 33/11 కేవీ సబ్‌స్టేషన్లు 519 నిర్మించుకొని 2699కు చేరుకోగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను 3231 నుంచి 4902కు పెంచడం జరిగింది. సుమారు 3236 కి.మీ.ల 33 కేవీ నూతన లైన్లను 17469 11 కేవీ లైన్లను రాబోయే వ్యవసాయ వినియోగం అవసరాల రీత్యా నిర్మించడం జరిగింది.

జులై 2016 నుంచి పాత కరీంనగర్, మెదక్, నల్గొండ జిల్లాల రైతులకు ప్రయోగాత్మకంగా 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేశారు. అనంతరం 2016 నవంబర్ 6 నుంచి 20వ తేదీ వరకు 15రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని 22 లక్షల 60 వేల పంపుసెట్లకు ప్రయోగాత్మకంగా 24 గంటల కరెంటు సరఫరా విజయవంతం కావడంతో 20 18 జనవరి 1 నుంచి ఉచిత విద్యుత్ అందించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. సుమారు రూ.12,610 కోట్ల వ్యయంతో 24 గంటల కరెంటు విద్యుత్ అందించేందుకు జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసుకొని సర్వ సన్నద్ధంగా వున్నాయి.

వనరుల సంరక్షణ–గురుతర బాధ్యత: ఇంతకాలం 9 గంటల విద్యుత్ అందిస్తున్న కారణంగా రైతులందరూ ప్రత్యేకించి వరి పంటను పండించే వారు ఆటోమెటిక్ స్టార్టర్లను బిగించి ఉన్నారు. 24 గంటలు కరెంటును అందిస్తున్న క్రమంలో ఆటో స్టార్టర్లను తొలగించకుంటే కింద పేర్కొన్న అనర్థాలు జరిగి రైతులు, విద్యుత్ సంస్థలు తద్వారా తెలంగాణ రాష్ట్రం కూడా నష్టపోయే ప్రమాదం పొంచి ఉన్నది.

అవసరం లేకున్నా మోటార్లు నీటిని తోడివేయడంతో భూగర్భ జలాలు వృథా అయ్యి నీటి మట్టం పడిపోయే అవకాశం ఉన్నది. పంటల పొలాలు పొట్టకొచ్చే దశలో నీటి కొరత ఏర్పడి రైతులు పంట నష్టపోయే ప్రమాదం ఉన్నది. లోతు, ఎక్కువగా వేసుకున్న బోర్ల మూలంగా లోతు తక్కువున్న బోర్లలో నీరు ఇంకిపోవడం జరుగుతుంది. పంట పొలాలకు అధికంగా నీరుపారితే మొక్కలు మురిగిపోయి పంట నష్టం జరుగుతుంది. ఆటోమెటిక్ స్టార్టర్లను తొలిగించని పక్షంలో విలువైన విద్యుత్‌ను నష్టపోతాం.

కాబట్టి రైతులందరూ ముఖ్యమంత్రి కోరినవిధంగా ఆటోస్టార్టర్లను తొలిగించి రాష్ట్ర పర్యావరణాన్ని, ప్రకృతిని పరిరక్షించడంలో తమవంతు సహకారాన్ని అందించడం వారి సామాజిక బాధ్యత.

రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందివ్వడానికి విశేష కృషి సల్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి, జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు, డిస్కంల చైర్మన్లు జి.రఘువీరారెడ్డి, గోపాల్‌రావు, సమస్త ఇంజినీర్లు సిబ్బంది ప్రతీ ఒక్కరూ ఈ సందర్భంగా అభినందనీయులు. బహుధా ప్రశంసనీయులు.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.437, Near Velama Kalyana Mandapam, Devara Yamjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078, Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.

అంతరిక్షంలో సూక్ష్మజీవుల గుర్తింపు

తొలిసారిగా సుసాధ్యం చేసిన ఐఎస్ఎస్ వ్యోమగాములు



వాషింగ్టన్, జనవరి 1: గుర్తుతెలియని సూక్ష్మజీవుల్ని తొలిసారిగా అంతరిక్షంలోనే గుర్తించారు వ్యోమగాములు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) వ్యోమగాములు ఈ ఘనత సాధించారు. ఇప్పటివరకు సూక్ష్మజీవుల గుర్తింపు కోసం వ్యోమగాములు భూమికి వాటి నమూనాలను పంపేవారు. కానీ, తొలిసారిగా ఐఎస్ఎస్‌లోనే వారే సొంతంగా సూక్ష్మజీవుల్ని గుర్తించగలిగారు. దీనిద్వారా వ్యోమగాముల అస్వస్థతకు కారణమయ్యే సూక్ష్మజీవుల విశ్లేషణతోపాటు, జీవం ఉనికికి సంబంధించిన పరీక్షలు జరిపేందుకు ఆస్కారం ఏర్పడింది. సూక్ష్మజీవుల డీఎన్ఏ శాంపిళ్లను వేరుచేసిన వ్యోమగాములు వాటిని విశ్లేషించగలిగారు. అమెరికాలోని నాసా కేంద్రం నుంచి మైక్రోబయాలజిస్ట్ సారా వాలెస్ ఇచ్చిన సూచనల మేరకు ఐఎస్ఎస్‌లో వ్యోమగామి పెగ్గీ విట్సన్ నేతృత్వంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఐఎస్ఎస్‌లోని వివిధ విడి భాగాల నుంచి పాలిమర్ చైన్ రియాక్షన్ (పీసీఆర్)తో సూక్ష్మజీవుల నమూనాలను సేకరించడం, క్రమ అమరికలో వాటిని విశ్లేషించి గుర్తించడం అనే రెండుదశల్లో ఈ ప్రయోగం జరిగింది.

కానిస్టేబుల్ సుదర్శన్ షిండే... హీరో!

ముంబై ప్రమాదంలో బాధితులను భుజాలమీద మోసుకెళ్లి కాపాడిన ధైర్యశాలి

పబ్ యాజమానులు అరెస్ట్

ముంబై, జనవరి 1: ఇటీవల ముంబైలోని 'వన్ ఎబోవ్' పబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలకు తెగించి బాధితులను కాపాడారు. ఆయన బాధితులను భుజాలపై తీసుకెళ్తున్న ఫొటోను ఓ పోలీసు అధికారి సామాజిక మాధ్యమంలో పోస్ట్‌చేయడంతో అది వైరలయింది. కానిస్టేబుల్ సుదర్శన్ షిండే బాధితులను కాపాడకుంటే మృతుల సంఖ్య ఇంకా పెరిగి ఉండేది. ఈ ప్రమాదంలో 14 మంది చనిపోగా, 21 మంది గాయపడ్డారు. నాటి ప్రమాద ఘటనను సుదర్శన్ షిండే గుర్తుచేసుకుంటూ..'ఆ రోజు అర్ధరాత్రి ఘటనస్థలానికి వెళ్లేసరికి చుట్టూ పొగ కమ్ముకున్నది. బాధితులను కాపాడాలని మెట్లెక్కి భవనం పైకెళ్లాను. మెట్లగుండా స్ట్రెచర్ తీసుకెళ్లే వెసులుబాటు లేనందున క్షతగాత్రులను భుజాలపై మోసుకొచ్చాను' అని వివరించారు. ధైర్య సాహసాలతో విధులు నిర్వర్తించిన సుదర్శన్‌ను సోమవారం సాయంత్రం ముంబై మేయర్ సన్మానించారు. మరోవైపు పబ్ మేనేజర్లు కెవిన్ బాబా (35), లిస్బన్ లోప్స్ (34)ను సోమవారం పోలీసులు అరెస్ట్‌చేశారు. వీరిని జడ్జి ముందు ప్రవేశపెడుతామని తెలిపారు.



గాయపడిన యువతిని మోసుకెళ్తున్న కానిస్టేబుల్ సుదర్శన్ షిండే

భారత్-పాక్ రహస్య భేటీ!

థాయ్‌లాండ్‌లో జాతీయ భద్రత సలహాదారుల సమావేశం

అజిత్ దోవల్ చాలా బాగా మాట్లాడారన్న పాక్ అధికారులు



నాజర్‌ఖాన్, అజిత్‌దోవల్

ఇస్లామాబాద్, జనవరి 1: భారత్, పాకిస్థాన్ దేశాల జాతీయ భద్రత సలహాదారులు థాయ్‌లాండ్‌లో రహస్యంగా సమావేశమైనట్లు పాక్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత భద్రత సలహాదారు అజిత్ దోవల్ స్నేహపూర్వకంగా మాట్లాడారని తెలిపాయి. గతవారం కుల్‌భూషణ్ జాదవ్‌తో కుటుంబసభ్యుల సమావేశం తర్వాత పాకిస్థాన్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. అయితే ఆ ఘటన జరిగిన రెండురోజులకు.. డిసెంబర్ 27న థాయ్‌లాండ్‌లో పాక్ భద్రత సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ నాజర్‌ఖాన్ జంజువా, అజిత్‌దోవల్ భేటీ జరిగినట్లు పాకిస్థాన్‌కు చెందిన డాన్ పత్రిక వెల్లడించింది. 'సమావేశం చాలా బాగా జరిగింది. ఈ భేటీ ఉపయోగకరం కూడా. దోవల్ చాలా స్నేహపూర్వకంగా మాట్లాడారు' అని పాక్ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించినట్లు ఆ పత్రిక పేర్కొన్నది. అయితే ఈ భేటీపై భారత్ ఇంతవరకు పెదవి విప్పలేదు. కుల్‌భూషణ్ జాదవ్ ఘటనకూ ఈ భేటీకి ఎలాంటి సంబంధం లేదని, ముందుగా నిర్ణయించుకున్న మేరకే సమావేశం జరిగిందని పాక్ అధికారులు చెబుతున్నారు. ఇరుదేశాల భద్రతాసలహాదారులు మూడోదేశంలో భేటీ కావడం ఇది మొదటిసారి కాదు. 2015 డిసెంబర్‌లో భద్రతాసలహాదారులు, విదేశాంగశాఖ కార్యదర్శులు బ్యాంకాక్‌లో సమావేశమయ్యారు. అయితే ఆనాటి సమావేశ వివరాలను ఇరుదేశాల ప్రభుత్వాలే బయటకు వెల్లడించాయి. కానీ, తాజా భేటీ వివరాలను మాత్రం భారత్ ఇంతవరకు ఎక్కడా విడుదల చేయలేదు.



నూతన సంవత్సర సందేశాన్నిస్తున్న కిమ్‌జోంగ్ ఉన్

నా టేబుల్ మీదే అణు బటన్!

ఇది బెదిరింపు కాదు వాస్తవం

అమెరికాకు కిమ్‌జోంగ్ ఉన్ హెచ్చరిక

భారీగా అణ్వాయుధాలు తయారు చేయండి

ఉత్తర కొరియా శాస్త్రవేత్తలకు నూతన ఏడాది సందేశం

సియోల్, జనవరి 1: అణ్వస్త్ర పరీక్షలు, క్షిపణి ప్రయోగాలతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్న ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్.. కొత్త ఏడాది కూడా అదే సందేశం ఇచ్చారు. అణుదాడికి సంబంధించిన బటన్ తన టేబుల్ మీద ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అమెరికాను హెచ్చరిస్తూనే.. నూతన ఏడాదిలో భారీగా అణ్వాయుధాలను, ఖండాంతర క్షిపణులను తయారు చేయాలని ఉత్తరకొరియా శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఆయన దేశప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. అణ్వస్త్ర కార్యక్రమాన్ని తాను మరింత వేగవంతం చేస్తానని ప్రపంచానికి స్పష్టం చేశారు. 'అణ్వస్త్ర రాజ్యంగా ఆవిర్భవించాలన్న లక్ష్యాన్ని మనం ఇప్పటికే సాధించాం. అమెరికా ప్రధాన భూభాగాన్ని లక్ష్యంగా చేసుకుని గత ఏడాది ఆయుధ కార్యక్రమాన్ని రూపొందించాం. దీంతోపాటు ఏడాది మొత్తం ఖండాంతర క్షిపణి ప్రయోగాలు విస్తృతంగా నిర్వహించాం. అమెరికా ఎటువంటి అణుదాడి చేసినా ఎదుర్కొనే సత్తా మనకుంది. మన వద్ద పటిష్ఠమైన అణ్వస్త్ర నిరోధక వ్యవస్థ ఉన్నది. నిప్పుతో అమెరికా చెలగాటం ఆడలేదు. అణ్వస్త్ర దాడి బటన్ ఎల్లప్పుడూ నా టేబుల్‌పైనే ఉంటుంది. ఇది ఉట్టి బెదిరింపు అని అమెరికా అనుకుంటే పొరపాటు. ఇది బెదిరింపు కాదు.. వాస్తవం' అని కిమ్ హెచ్చరించారు.

ఇరాన్‌లో ఊపందుకుంటున్న నిరసన

పలు నగరాలు, పట్టణాలకు విస్తరిస్తున్న ఉద్యమం

ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై వెల్లువెత్తుతున్న ప్రజాగ్రహం

ఇప్పటివరకు 12 మంది నిరసనకారుల మృతి

విమర్శలకు అవకాశం కల్పిస్తామని.. హింసను వీడాలని అధ్యక్షుడు రౌహానీ పిలుపు





టెహరాన్ వీధుల్లో నిరసనకారుల ఆగ్రహజ్వాలలు; టెహరాన్ యూనివర్సిటీలో పొగబాంబులు వేసినా.. పిడికిలి దించని యువతి

టెహరాన్, జనవరి 1:

ఇరాన్‌లో ప్రజానిరసన రోజురోజుకీ తీవ్రమవుతున్నది. ఆర్థిక అంశాలపై మొదలైన ఆందోళన ప్రభుత్వ ఏకపక్ష నియంతృత్వ ధోరణులకు వ్యతిరేకంగా ఊపందుకుంటున్నది. నిరసనకారులపై ప్రభుత్వ దళాలు విరుచుకుపడుతున్నాయి. ఘర్షణల్లో ఇప్పటివరకూ 12 మంది నిరసనకారులు మృతిచెందినట్టు అక్కడి ప్రభుత్వ మీడియా సోమవారం వెల్లడించింది. సాయుధులైన నిరసనకారులు పోలీస్‌స్టేషన్లను,



భద్రతాసిబ్బందితో నిరసనకారుల ఘర్షణ

సైనిక శిబిరాలను స్వాధీనం చేసుకుంటుండగా జరిగిన ఘర్షణల్లో మరణాలు సంభవించాయని పేర్కొన్నది. ఆర్థిక సంబంధమైన అంశాలపై ఇరాన్ రెండో అతిపెద్ద నగరం మషహద్‌లో గురువారం ప్రారంభమైన నిరసన.. వెంటనే ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనగా మారింది. అల్లర్లు వేగంగా ఇతర నగరాలకు వ్యాపించాయి. వేలసంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. దేశాధ్యక్షుడిని ఉద్దేశించి 'నియంత మరణించాలి' అంటూ నినదించారు. ప్రభుత్వ బలగాలు వందల మంది ప్రజలను అరెస్టు చేశాయి. ఇటీవలి అల్లర్లలో పది మంది మృతిచెందారని మొదట వెల్లడించిన ప్రభుత్వ మీడియా.. పశ్చిమ ఇరాన్‌లోమరో ఇద్దరు మృత్యువాత పడినట్టు తెలిపింది. సాయుధులైన నిరసనకారులు పోలీస్‌స్టేషన్లను, సైనిక శిబిరాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా ప్రభుత్వ దళాలు తీవ్రంగా ప్రతిఘటించాయని వెల్లడించింది. ఇజహ్ పట్టణంలో ఆదివారం రాత్రి ఇద్దరు మృతిచెందారని స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు చెప్పినట్టు ప్రభుత్వ సంస్థ అయిన ఐఎల్ఎన్ఏ మీడియా పేర్కొన్నది. ఆయుధాల కోసం పట్టణంలోని చాలా ఇండ్లలో ప్రభుత్వ బలగాలు గాలిస్తున్నట్టు తెలిపింది. కాగా ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై ఇరాన్ నిషేధం విధించింది. ఈ మొత్తం వ్యవహారం నేపథ్యంలో కొంత వెనుకకు తగ్గిన ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ ఆదివారం రాత్రి మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని ఆర్థికరంగ స్థితిగతులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అంగీకరించారు. 2009 ప్రజాఉద్యమం అనంతరం ప్రభుత్వ పాలనకు ఇదే అతిపెద్ద పరీక్ష అని పేర్కొన్నారు. 'ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడానికి, నిరసన తెలుపడానికి ప్రజలకు సంపూర్ణమైన అధికారం ఉన్నది. కానీ విమర్శ వేరు.. హింస, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం వేరు. పాలనలో మరింత పారదర్శకత ఉండాలి. మీడియా సమతౌల్యం పాటించాలి'అని పిలుపునిచ్చారు. మరోవైపు ఇరాన్ అంటేనే మండిపడే అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. నిరసనకారులకు మద్దతు పలికారు. భారీఎత్తున కొనసాగుతున్న నిరసనలు ప్రజల ఆగ్రహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని తెలిపారు. తమ డబ్బు, సంపద దుర్వినియోగం అవుతున్నదని.. డబ్బును ఉగ్రవాదంపై ఖర్చుపెడుతున్నారని ప్రజలు గుర్తించారని పేర్కొన్నారు. ఇరాన్‌లో మానవహక్కులకు తీవ్ర విఘాతం ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై రౌహానీ మండిపడ్డారు. 'ఇరాన్‌ను ఉగ్రవాద దేశంగా పేర్కొన్న ఈ మనిషి ప్రస్తుతం ఇరాన్ ప్రజల కోసం సానుభూతి వ్యక్తం చేస్తున్నారు'అని విమర్శించారు. అల్లర్ల ప్రారంభంలో నిశ్శబ్దంగా ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా.. ఆదివారం జరిగిన పలు నిరసన కార్యక్రమాలను ప్రసారం చేసింది.

రజినీ యాప్, వెబ్‌సైట్!

లోగోగా 'బాబాముద్ర'



రజినీ వెబ్‌సైట్

చెన్నై: రాజకీయ ప్రస్థానంలో రజినీకాంత్ తొలి అడుగు వేశారు. తన అభిమానులను, ప్రజలను కూడగట్టే లక్ష్యంతో ఆండ్రాయిడ్ మొబైల్ యాప్‌ను, వెబ్‌సైట్‌ను, ట్విట్టర్ ఖాతాను సోమవారం ప్రారంభించారు. 'rajinimandram' (రజినీ సంఘం) పేరుతో విడుదలైన యాప్ ఇప్పటికే గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులోకి వచ్చింది. వెబ్‌సైట్‌ను www.rajinimandram.org పేరుతో, ట్విట్టర్ ఖాతాను '@officialairrm' పేరుతో ప్రారంభించారు. ఇవన్నీ కూడా 'అఖిల భారత రజినీకాంత్ అభిమానుల సంఘం' కింద ప్రజలను, అభిమానులను సంఘటితం చేయటం కోసమేనని సంబంధితవర్గాలు తెలిపాయి. సభ్యులుగా నమోదు చేసుకోదలిచిన వాళ్లు తమ పేరు, ఓటరు కార్డు వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. యాప్, వెబ్‌పేజీల్లో రజినీ సందేశంతోపాటు.. ఆయన నటించిన 'బాబా' చిత్రంలో రెండువేళ్లతో చూపించే ముద్రను లోగోగా పెట్టారు. నిజాయితీ, కఠినశ్రమ, అభివృద్ధి అనే మూడు నినాదాలను పొందుపరిచారు. మరోవైపు, తన రాజకీయ ప్రవేశ ప్రకటనను స్వాగతించిన ప్రజలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రజినీకాంత్ ఒక నిమిషం నిడివి ఉన్న వీడియోను విడుదల చేశారు. తమిళనాడులో మంచి మార్పును తీసుకురావటానికి తనతోపాటు ముందుకురావాలని ఆయన ఆ వీడియోలో పిలుపునిచ్చారు.

స్థానికేతరుడైన రజినీ పాలనను అంగీకరించం

రజినీ రాజకీయప్రవేశంపై అప్పుడే నిరసనలు కూడా మొదలయ్యాయి. కర్ణాటకలో పుట్టి పెరిగిన రజినీకాంత్ మరిన్ని సినిమాల్లో నటిస్తే తమకు అభ్యంతరం లేదుగానీ, తమిళనాడు ముఖ్యమంత్రిగా ఆయనను అంగీకరించే ప్రసక్తే లేదని 'నామ్ తమిజర్ పార్టీ' అధిపతి సీమన్ సోమవారం పేర్కొన్నారు. తమిళ నేలకు చెందిన భూమిపుత్రులే తమిళనాడును పాలించటానికి అర్హులని, ఇతర్ల పాలనలో తాము బానిసల్లాగా ఉండబోమన్నారు.

ప్రాంతీయ భాషల్లో సైన్స్

- పరిశోధనలు ప్రజల జీవనాన్ని మెరుగుపర్చాలి
- ప్రతీ శాస్త్రవేత్త ఒక విద్యార్థిని ఎంచుకుని మార్గనిర్దేశనం చేయాలి
- శాస్త్రవేత్తలు, పరిశోధకులకు ప్రధాని మోదీ సూచన
- 20 ఉన్నత విద్యారంగ సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభోపన్యాసం చేస్తున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జనవరి 1: శాస్త్రరంగాలపై యువతలో ఆసక్తిని పెంచడానికి సైన్స్ సమాచారాన్ని ప్రాంతీయ భాషల్లో విస్తృతంగా అందించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శాస్త్రవేత్తలకు సూచించారు. భాష అనేది సైన్స్‌కు తోడ్పడాలే తప్ప, అడ్డు కారాదని ఆయన అన్నారు. నవీన భారతానికి ఉపయోగపడేలా ప్రతీ శాస్త్రవేత్త, పరిశోధకుడు వినూత్న ప్రయోగాలు సాగించాలని పిలుపునిచ్చారు. కోల్‌కతాలో సోమవారం ప్రొఫెసర్ సత్యేంద్రనాథ్ బోస్ 125వ జయంతి ఉత్సవాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా బెంగాలీలో తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన మోదీ.. ప్రజలకు, వారి సామాజిక, ఆర్థిక అవసరాలకు ఉపయోగపడేలా పరిశోధనలుండాలని ఆకాంక్షించారు. పేదప్రజల స్థితిగతులను మెరుగుపరిచే ప్రభావవంతమైన పరిశోధనలకు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ప్రాధాన్యముందని చెప్పారు. ప్రాంతీయ భాషలో విజ్ఞానశాస్త్ర బోధన ప్రారంభించి బెంగాలీ సైన్స్ మ్యాగజైన్‌ను తీసుకువచ్చిన ఘనత సత్యేంద్రనాథ్‌బోస్‌దేనని మోదీ గుర్తుచేశారు. సౌర విద్యుత్, గ్రీన్ ఎనర్జీ, నీటి సంరక్షణ, వ్యర్థాల పునరుత్పాదక రంగాల్లో వివిధ సైన్స్ సంస్థల్ని ఏకతాటిపైకి తెస్తూ కేంద్రప్రభుత్వం పరిశోధన-అభివృద్ధి మండలిని ప్రారంభించిందని ఆయన చెప్పారు. స్టార్టప్ ఇండియా, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు శాస్త్రీయ వ్యవస్థలను జోడించే పలు ప్రాజెక్టుల్లో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిమగ్నమై ఉందన్నారు. ప్రతీ శాస్త్రవేత్త ఒక విద్యార్థిని ఎంచుకుని అతడికి విజ్ఞానరంగాల్లో మార్గనిర్దేశనం చేయాలని, తద్వారా శాస్త్రీయంగా ఆలోచించే లక్షమంది విద్యార్థుల్ని ప్రతీ ఏడాది దేశానికి అందివ్వగలుగుతారని మోదీ తెలిపారు. విద్యారంగానికి, పరిశోధన-అభివృద్ధి రంగాలకు మధ్య అనుసంధానం ఉన్నప్పుడే.. నేర్చుకున్న జ్ఞానం నూతన ఆవిష్కరణగా రూపుదాల్చుతుందని ఆయన అన్నారు. ఉన్నత విద్యారంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 20 సంస్థల్ని ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంలో కేంద్రం నెలకొల్పనుందని ప్రధాని వెల్లడించారు.

ప్రపంచమంతా మనవైపు చూసింది..

గత ఏడాది ఫిబ్రవరిలో 104 ఉపగ్రహాలను ఇస్రో అంతరిక్షంలోకి పంపినప్పుడు ప్రపంచమంతా ఆశ్చర్యంతో భారత్‌వైపు చూసిందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక సవాళ్లను స్వీకరించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. 'తాగునీరు, విద్యుత్, విమానాశ్రయాలు, రోడ్లు, డిజిటల్ సౌకర్యాల వంటి రంగాల్లో కొత్త ఆవిష్కరణల కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. అలాంటి ఆవిష్కరణలను సమర్థవంతంగా అమలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది' అని మోదీ వివరించారు. ఆచార్య జేసీ బోస్, మేఘనాథ్ సాహా, ఎస్ఎన్ బోస్ వంటి అనేకమంది శాస్త్రవేత్తల్ని దేశానికి బెంగాల్ అందించిందని ఆయన చెప్పారు. 'యంత్ర గతిశాస్త్రం'పై సత్యేంద్రనాథ్ బోస్ చేసిన పరిశోధనలు నేటికీ పలురకాలుగా ఉపయోగపడుతున్నాయని మోదీ తెలిపారు.

నేడు ప్రైవేటు దవాఖానల సిబ్బంది నిరసన

ఎన్ఎంసీ బిల్లును వ్యతిరేకిస్తూ బ్లాక్ డే ప్రకటించిన ఐఎంఏ

న్యూఢిల్లీ: ప్రైవేటు దవాఖానల్లోని సిబ్బంది మంగళవారం తమ రోజు వారీ విధులకు హాజరుకావద్దంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) పిలుపునిచ్చింది. భారత వైద్య మండలి(ఎంసీఐ)ని రద్దు చేసి దాని స్థానంలో జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ)ను ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం బిల్లును తీసుకొచ్చిందని, దీన్ని వ్యతిరేకిస్తూ ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విధులకు దూరంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుపై మంగళవారం పార్లమెంట్‌లో చర్చ జరిగే అవకాశమున్న నేపథ్యంలో సిబ్బంది తమ నిరసనను వ్యక్తంచేయాలని కోరింది. ఈ నిరసన నుంచి అత్యవసర సేవలకు మినహాయింపునివ్వాలని తెలిపింది. ఐఎంఏ వర్గాలు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు వల్ల వైద్యవృత్తి దెబ్బతింటుందని చెప్పాయి. వైద్య వృత్తితో సంబంధం లేని వారిని కూడా ఎన్ఎంసీలో సభ్యులుగా నియమించనున్నారని పేర్కొన్నాయి. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారాన్ని 'బ్లాక్ డే'గా ప్రకటిస్తున్నామని తెలిపాయి.

సైన్యం మౌలిక విలువలను కాపాడుదాం

జవాన్లకు ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ పిలుపు

న్యూఢిల్లీ: సైన్యం మౌలిక విలువలను కాపాడుకుందామని, రాజకీయ నిరపేక్ష వైఖరిని నిలబెట్టుకుందామని భారత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ సైనికులకు పిలుపునిచ్చారు. అందుకోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేద్దామని సూచించారు. భారత సైన్యానికి ఇచ్చిన కొత్త సంవత్సర సందేశంలో రావత్ ఈ వ్యాఖ్యలు చేశారు. డోక్లాం ప్రతిష్టంభన సమయంలోనూ, సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచివేయడంలోనూ భారత సైన్యం అద్భుతమైన పాత్రను పోషించిందని.. అంతర్గతంగా, బయటినుంచి వస్తున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నదని ఆయన కితాబిచ్చారు. 'చెక్కుచెదరని విశ్వసనీయత, దేశంపట్ల నిబద్ధత, రాజకీయ నిరపేక్ష వైఖరి భారత సైన్యానికి ప్రత్యేకమైనవి. ఆ మౌలిక విలువలను కాపాడుకుందాం. రాజ్యాంగ బాధ్యతలను, కేటాయించిన విధుల్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇనుమడించిన ఉత్సాహంతో పనిచేద్దాం' అని బిపిన్‌రావత్ తెలిపారు. విధినిర్వహణలో దేశం కోసం అమరులైన వీరసైనికులకు రావత్ నివాళులర్పించారు.

భద్రత వైఫల్యం వల్లే ఉగ్రదాడి!

ముందే సమాచారం ఉన్నా నివారించలేకపోయిన సైన్యం



పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన సైనికుల భౌతికకాయాలను స్వస్థలాలకు తరలిస్తున్న సైన్యం

శ్రీనగర్, జనవరి 1: జమ్ముకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ శిబిరంపై ఉగ్రవాదులు మరోసారి విరుచుకుపడి ఐదుగురు జవాన్ల ప్రాణాలు తీయటం.. భద్రతా వైఫల్యానికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. దాడి జరుగవచ్చునని చాలా ముందుగానే సమాచారం అందినా కూడా సైనికాధికారులు అప్రమత్తంగా ఉండలేకపోయారు. దాడిని నివారించలేక పోయారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు స్థానికులు కావడం, దాడికి ముందు ఒక వీడియోను రికార్డు చేయడం.. వారు ఎంత నిర్భయంగా, స్వేచ్ఛగా ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారనేది తెలుపుతుంది. 'పూల్వామా జిల్లాలోని సీఆర్పీఎఫ్ శిక్షణ శిబిరంపై జైషే మహ్మద్ దాడి చేయవచ్చునని 12 గంటల ముందే నిఘావిభాగం నుంచి జమ్ముకశ్మీర్ పోలీసులకు పక్కా సమాచారం అందింది' అని దక్షిణకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే ఒక ఉన్నతాధికారి మీడియాకు చెప్పారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఉగ్రదాడులు జరుగవచ్చునని, అప్రమత్తంగా ఉండాలని గతవారమే హెచ్చరికలు వచ్చాయి. అయినప్పటికీ భద్రతాదళాలు నివారించలేకపోయాయి. ఉగ్రవాదులు పూల్వామా జిల్లా లేథ్‌పురాలోని సీఆర్పీఎఫ్ శిబిరంలోకి చొరబడి ఐదుగురు జవాన్లను పొట్టన పెట్టుకున్నారు. వారిని అంతమొందించడానికి 36 గంటలపాటు తీవ్రంగా పోరాడాల్సి వచ్చింది. కశ్మీర్‌లో ఫిదాయీ దాడులు కొత్తేమి కాదు. అయితే ఇతర ప్రాంతాలకు చెందిన ఉగ్రవాదులు ఆ దళాల్లో ఉండేవారు. కానీ, శనివారం దాడిచేసినవారు స్థానికులు కావడం ఆందోళనకరమైన విషయం. స్థానిక ఫిదాయీలు దాడి చేయడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమం.

వీడియో తీసిన ఉగ్రవాది


పూల్వామా సీఆర్పీఎఫ్ శిబిరంపై దాడి ఘటన ముగిసిన కొన్ని గంటల తరువాత ఒక వీడియో బయటికి వచ్చింది. దాడికి బయలుదేరడానికి ముందు ఉగ్రవాదుల్లో 16 ఏండ్ల కుర్రాడు దానిని తీశాడు. అతడు ఒక పోలీసు కుమారుడని, కొద్ది నెలల ముందే దళంలో చేరాడని తెలిసింది. 'భారత్ ఆక్రమణకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో కశ్మీరులు పాల్గొనాలి' అని వీడియోలో అతడు పిలుపునిచ్చాడు. 'ఈ వీడియోను మీరు చూసే సమయానికి నేను స్వర్గంలో ఉంటాను' అని కూడా అన్నాడు. ఉగ్రవాదుల ఏరివేతకు 2017 జూన్‌లో సైన్యం ఆపరేషన్ ఆల్ అవుట్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇక ఈ రాష్ట్రంలో ఉగ్రవాదులెవరూ లేరని ఆపరేషన్ తరువాత ప్రకటించింది. ఆ ప్రకటనలో నిజం లేదన్నది ఫిదాయిల తాజా దాడితో రుజువైంది.

మూడో ఉగ్రవాది కూడా హతం

పూల్వామా సీఆర్పీఎఫ్ శిబిరంపై దాడిచేసి తప్పించుకున్న మూడో ఉగ్రవాది కూడా హతమయ్యాడు. శనివారంరాత్రి సీఆర్పీఎఫ్ శిబిరంపై దాడి చేసిన ఉగ్రవాదుల్లో ఇద్దరు ఎదురుకాల్పుల్లో హతం కాగా వారి మృతదేహాలు ఆదివారం దొరికిన సంగతి తెలిసిందే. ఘటనా స్థలం నుంచి తప్పించుకున్న మూడో ఉగ్రవాది శవం సోమవారం లభించింది. దీంతో తాము మొదలు పెట్టిన 36 గంటల ఉగ్రవాదుల వేటను ముగించామని డీజీపీ ఎస్పీ వైద్ తెలిపారు.

పాక్ పచ్చి మోసకారి

- ఉగ్రవాదంపై పోరాటం పేరుతో 15 ఏండ్ల నుంచి అబద్ధాలు చెప్పి నిధులు పొందింది
- ఇక ఆ దేశం ఆటలు సాగవు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ధ్వజం



వాషింగ్టన్, జనవరి 1: పాకిస్థాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ దేశం పచ్చి మోసకారని, గత 15 ఏండ్ల నుంచి అబద్ధాలు చెప్పి అమెరికా నుంచి దాదాపు 3300 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని పొందిందని ధ్వజమెత్తారు. అమెరికన్లకు తెలివిలేదని పాకిస్థాన్ భావిస్తున్నదని, ఆ దేశం ఆటలు ఇక సాగవని చెప్పారు. నూతన సంవత్సరంలో మొదటి ట్వీట్ చేసిన ట్రంప్ పాక్ తీరును దుయ్యబట్టారు. 'పాకిస్థాన్ తమ దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందిస్తామని అబద్ధాలు చెప్పి అమెరికా నుంచి నిధులు పొందింది. కానీ, ఆ దేశం ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారింది. పాక్ అబద్ధాలను గత 15 ఏండ్లుగా మావాళ్లు(అమెరికన్లు) ఎలా నమ్మారో అర్థం కావడం లేదు. నిధులు ఇస్తూనే పోయారు. ఇక దీనికి అడ్డుకట్ట వేయాల్సిందే' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో రానున్న రోజుల్లో పాకిస్థాన్‌కు అమెరికా ఆర్థిక సహాయాన్ని నిలివేసే అవకాశముందని పలువురు భావిస్తున్నారు. గత నవంబర్‌లో ఉగ్రవాద సంస్థ జమాత్ ఉద్ దవా అధిపతి హఫీజ్ సయీద్‌ను గృహనిర్బంధం నుంచి పాక్ విడుదల చేయడంపైనా అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హఫీజ్‌ను మళ్లీ అరెస్టు చేయాలని, లేకుంటే ద్వైపాక్షిక సంబంధాలపై దీని ప్రభావం పడుతుందని హెచ్చరించింది. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలపై త్వరలోనే స్పందిస్తామని, వాస్తవాలన్నీ వెలుగులోకి వస్తాయని పాకిస్థాన్ విదేశాంగశాఖమంత్రి ఖవాజా ఆసిఫ్ చెప్పారు. ట్రంప్ ట్వీట్‌పై ఆయన ప్రధాని అబ్బాసీతో చర్చించారు.

హాఫీజ్ ఆస్తుల స్వాధీనానికి పాక్ చర్యలు?

జమాత్ ఉద్ దవాను జప్తు చేసే యోచన

ఇస్లామాబాద్: ముంబై ఉగ్రదాడి సూత్రధారి హాఫీజ్ సయీద్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని, అతడి ఉగ్ర సంస్థ జమాత్ ఉద్ దవాను జప్తు చేయాలని పాకిస్థాన్ భావిస్తున్నట్లు రాయిటర్స్ వార్తాసంస్థ వెల్లడించింది. సయీద్ ప్రధానంగా తాను స్థాపించిన సంస్థల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, ఈ నేపథ్యంలో అతడి ఆస్తులు, సంస్థలను జప్తు చేయాలని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు డిసెంబర్ 19న పలు రాష్ట్రాలకు రహస్య ఉత్వర్వులు జారీ చేసినట్లు వెల్లడైంది. సయీద్‌కు చెందిన జమాత్ ఉద్ దవా, అతడు స్థాపించిన స్వచ్ఛంద సంస్థ ఫల్హా ఇన్సానియత్ ఫౌండేషన్‌ను స్వాధీనం చేసుకోవడానికి గల ప్రణాళికను తెలియజేయాలని ఆ ఉత్వర్వులో పాక్ సర్కార్ పేర్కొంది. పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి హసన్ ఇక్బాల్ మాట్లాడుతూ అమెరికా ఒత్తిడి మేరకు తాము చర్యలు తీసుకోవడం లేదని, ఉగ్రవాదుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికే ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పాక్ చర్యలపై స్పందించడానికి జమాత్ ఉద్ దవా నిరాకరించింది. మరోవైపు జమాత్ ఉద్ దవా, ఫల్హా ఇన్సానియత్ ఫౌండేషన్ నిధుల సమీకరణపై పాక్ నిషేధం విధించింది.



న్యూ ఇయర్ సంబురాలను హైదరాబాద్‌వాసులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంగురంగుల విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న ట్యాంక్‌బండ్ ప్రాంతం

నేడు అరుణ్‌సాగర్ స్మారకోపన్యాసం

- గోరటి వెంకన్నకు సాహిత్య పురస్కారం



హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ప్రముఖ పాత్రికేయుడు, కవి, రచయిత అరుణ్‌సాగర్ స్మారకోపన్యాసం మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రముఖ పాత్రికేయుడు పాలగుమ్మి సాయినాథ్ 'సామాజిక మాధ్యమాలు - ప్రధాన స్రవంతి ప్రసార మాధ్యమాలు' అనే అంశంపై స్మారకోపన్యాసం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలోని ఉత్తమ జర్నలిస్టులకు అరుణ్‌సాగర్ అవార్డులను అందజేయనున్నట్టు పేర్కొన్నారు. భారీ నీటిపారుదల, మార్కెటింగ్‌శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని, ఈ సందర్భంగా ప్రముఖ వాగ్గేయకారుడు గోరటి వెంకన్నకు అరుణ్‌సాగర్ సాహిత్య పురస్కారం అందజేస్తామని ప్రకటించారు.



రాష్ట్రవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం నుంచే ఏ ఇంట చూసినా న్యూ ఇయర్ సందడే కనిపించింది. బంధుమిత్రులంతా ఒక చోట చేరి పండుగ చేసుకున్నారు. హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి యువత ఇండ్ల నుంచి బయటకు వచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ట్యాంక్‌బండ్‌పైకి చేరి కేరింతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న దృశ్యమిది.
-ఫొటో: నర్రె రాజేశ్

పండుగలా నుమాయిష్

- ఇక్కడ దొరికే మిర్చి చాలా ప్రత్యేకం
- సందర్శకులకు ఫ్రీ వైఫై సౌకర్యం
- ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ
- సొసైటీ విద్యాసంస్థలకు పూర్వవైభవం తెస్తాం
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



బెలూన్లను ఎగురవేసి నుమాయిష్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, ఆర్థిక మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ తదితరులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లో నిర్వహించే నుమాయిష్ జంటనగరాలే కాకుండా తెలంగాణతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిందని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశీయులు సైతం నుమాయిష్ సందర్శనకు వస్తుంటారన్నారు. సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అఖిల భారత పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన (నుమాయిష్)-2018ను సహచర డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఆర్థిక మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి తర్వాత బెలూన్లను ఎగురవేసి ప్రదర్శనను ప్రారంభించినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ తాను ఐదేండ్ల వయస్సున్నప్పటి నుంచే నుమాయిష్‌కు వచ్చేవాడినని, జనవరి వచ్చిందంటే అప్పట్లో నగరంలో పండుగ వాతావరణముండేదన్నారు. కాశ్మీర్‌సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే వస్తువులన్నీ ఒకేచోట లభించడం నగరవాసులకు దక్కిన గొప్ప అదృష్టమన్నారు. నుమాయిష్‌లో లభించే బట్టలు, ఆహార పదార్థాలంటే అమితంగా ఇష్టపడేవారున్నారని, ఇవి అంతర్జాతీయంగా సైతం ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు. చుట్టపుచూపుకోసం వచ్చే విదేశీయులు నుమాయిష్‌ను తప్పక సందర్శిస్తారన్నారు. ప్రత్యేకించి నుమాయిష్‌లో దొరికే మిర్చిని రుచి చూడడానికి అమెరికా నుంచి వచ్చేవారున్నారని గుర్తుచేశారు. నుమాయిష్‌కు వచ్చేవారికి ఫ్రీ వైఫై సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు.

విద్యావ్యాప్తికి సొసైటీ సేవలు భేష్

రాష్ట్రంలో విద్యావ్యాప్తికి ఎగ్జిబిషన్ సొసైటీ నేతృత్వంలో 18 విద్యాసంస్థలను నిర్వహించడం అభినందనీయమని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి పేర్కొన్నారు. ప్రత్యేకించి 1996లోనే బాలికల కోసం పాలిటెక్నిక్ కాలేజీని నెలకొల్పడం సంతోషదాయకమన్నారు. ఈ విద్యాసంస్థలకు పూర్వవైభవం తెచ్చేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. సొసైటీ అంగీకరిస్తే 18 విద్యాసంస్థలను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వంగా సిద్ధంగా ఉన్నదని, లేదంటే వాటిని ప్రత్యేకంగా పరిగణించి ఖాళీల భర్తీపై గల నిషేధాన్ని ఎత్తివేసి, పోస్టుల భర్తీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో విద్యావ్యాప్తికి ఎయిడెడ్ విద్యాసంస్థలు కృషిచేశాయని, వరంగల్‌లో ఎల్బీ కాలేజీ ఎందరినో తీర్చిదిద్దిందన్నారు. తాను చదువుకునే రోజుల్లో ఎల్బీకాలేజీ, సీకేఎం, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలు ప్రసిద్ధికెక్కాయని, అలాంటి ఎల్బీకాలేజీ అధ్యాపకులు, సిబ్బంది లేక వెలవెలబోవడం బాధాకరమన్నారు. ఈ కాలేజీలను కాపాడుకునేందుకు సహకరిస్తానన్నారు.

గొప్పగా తీర్చిదిద్దుతాం: మంత్రి ఈటల

అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నుమాయిష్‌ను గొప్పగా తీర్చిదిద్దుతామని ఆర్థిక మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీకి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం కేసీఆర్ గతంలోనే ప్రకటించారని, కొత్త ఒరవడితో ఎగ్జిబిషన్‌ను నిర్వహించాలని తమకు సూచించారని గుర్తుచేశారు. ఈ మేరకు ఎగ్జిబిషన్ మైదానంలో ప్రపంచ ప్రమాణాలతో గొప్ప అంతర్జాతీయ సెంటర్‌ను నెలకొల్పబోతున్నామన్నారు. మారిన పరిస్థితులకనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వస్తువులను నగరవాసులకు అందించేందుకు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే ప్రపంచంతో పోటీపడేలా ఎగ్జిబిషన్‌ను రూపుదిద్దబోతున్నామన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు కనీసం జీతాలివ్వలేని పరిస్థితుల్లో ఉన్నా వాటిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, అవసరమైతే కార్పస్‌ఫండ్‌ను కేటాయించి విద్యాసంస్థలను కాపాడుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి ఎన్వీఎన్ చార్యులు ఎగ్జిబిషన్‌లో చేపట్టిన వినూత్న కార్యక్రమాలను సభ ముందుంచగా, ఉపాధ్యక్షుడు పీ నరోత్తంరెడ్డి నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో సలహాదారుడు కే నిరంజన్, జాయింట్ సెక్రటరీ వంశీతిలక్, ఇన్ఫర్మేషన్, పబ్లిక్ రిలేషన్‌సబ్ కమిటీ కన్వీనర్ సాజిద్ మహ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి యత్నం

రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో బ్యాంకు గోడకు కన్నం.. రంగంలోకి దిగిన క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్

ఆదిబట్ల: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మన్నెగూడలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆదివారం రాత్రి దుండగులు చోరీకి యత్నించారు. సీఐ గోవిందారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మన్నెగూడలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు వెనుక భాగంలో గల వాచ్‌మెన్ గది, స్టోర్‌రూం తాళాలను దుండగులు పగులగొట్టారు. అక్కడి బ్యాంకు లాకర్ గది గోడకు కన్నం పెట్టి లోపలికి ప్రవేశించారు. సేఫ్ లాకర్‌ను బద్దలు కొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో మరో డోర్ తాళాలు పగులగొట్టి క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లారు. అక్కడ నగదు లభించకపోవడంతో వెనుదిరిగారు. బ్యాంకులోని సీసీ కెమెరాల్లో చోరీ చేసేందుకు ఒకరు వచ్చినట్టు కనిపించింది. బ్యాంకులో చోరీ జరిగినట్టు సోమవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ శ్రీకాంత్ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని బ్యాంకుకు కన్నం వేసిన ప్రాంతాన్ని, బ్యాంకును పరిశీలించారు. అనంతరం సీఐ గోవిందారెడ్డి, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి విచారణ చేపట్టారు. చోరీకి నలుగురైదుగురు వచ్చినట్టు అనుమానిస్తున్నారు.



బ్యాంకు గోడకు దుండగులు చేసిన కన్నం

మెట్రోకు న్యూ ఇయర్ లుక్!

- ప్రయాణాన్ని ఆస్వాదించిన 1.07 లక్షల మంది

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: మెట్రో రైలు కొత్త సంవత్సరం సందర్భంగా కళకళలాడింది. సోమవారం తెల్లవారుజామున 2.45 గంటల వరకు మెట్రో రైలును ప్రజలకు అందుబాటులో ఉంచిన నేపథ్యంలో మెట్రోలో సురక్షితంగా ప్రయాణం చేసి సద్వినియోగం చేసుకున్నారు. ప్రమాదరహిత ప్రయాణంగా నగరవాసులు మెట్రోను ఎంపిక చేసుకున్నారు. 1.07 లక్షల మంది మెట్రో ప్రయాణం చేసినట్టు అధికారులు తెలిపారు.




ప్లాట్ విక్రయం పేరుతో కంట్రీక్లబ్ మోసం!

- వ్యక్తి ఫిర్యాదుతో కేసు నమోదు

బంజారాహిల్స్, నమస్తే తెలంగాణ: లక్కీ డ్రాలో గిఫ్ట్ వచ్చిందంటూ నమ్మించి మీటింగ్‌కు పిలిచిన కంట్రీక్లబ్ సంస్థ తమను మోసం చేసిందని ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ యూసుఫ్‌గూడ సమీపంలోని ఎల్ఎన్ నగర్‌లో ఉంటున్న జీ సాయికుమార్ మాదాపూర్‌లోని కార్వీ కంప్యూటర్స్ సంస్థలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు. వచ్చే జీతాన్ని పొదుపుగా వాడుకుంటూ జీవనం సాగిస్తున్న సాయికుమార్‌కు ఇటీవల కంట్రీక్లబ్ హాస్పిటాలిటీ, హాలిడేస్ లిమిటెడ్ సంస్థ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. లక్కీ డ్రాలో 'మ్యారీడ్ కపుల్ గిఫ్ట్' వచ్చిందని, దాన్ని తీసుకెళ్లేందుకు భార్యతో కలిసి రావాలని సూచించారు. సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న కంట్రీక్లబ్ కార్యాలయంలో సమావేశానికి వెళ్లిన సాయికుమార్ దంపతులను మాటల్లోకి దింపిన సంస్థ ప్రతినిధులు నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తీటేడు గ్రామం సమీపంలో కొత్తగా వేస్తున్న సాగర్ సుందర్‌వన్ ఎక్స్‌టెన్షన్ వెంచర్లో ప్లాట్ కొనాలని ఒప్పించారు. ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ ఇస్తామంటూ చెప్పడంతో డబ్బులు చెల్లించారు. అయితే ఈస్ట్ ప్లాట్‌ను ఇవ్వకుండా మోసానికి పాల్పడిందని, తనను మోసం చేసిందని బాధితుడు సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు కంట్రీక్లబ్ ప్రతినిధులు గులాం రసూల్, సంతోష్‌కుమార్ తదితరులపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మూడేండ్ల చిన్నారిపై లైంగిక దాడి

పటాన్‌చెరుటౌన్: ఓ ఆగంతుకుడు మూడేండ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి వెలుగుచూసింది. రామచంద్రాపురం పట్టణానికి చెందిన మూడేండ్ల చిన్నారి ఆదివారం సాయంత్రం తన తల్లితో కలిసి అంగడికి వెళ్లింది. కూరగాయలు కొంటున్న సమయంలో తన కూతురు కనిపించక పోవడంతో కంగారు పడిన తల్లిదండ్రులు పలుచోట్ల వెతికారు. జాడ తెలియకపోవడంతో రాత్రి 11 గంటలకు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో పట్టణంలోని బీహెచ్ఈఎల్ ఆర్టీసీ డిపోనుంచి కొందరు ఫోన్‌చేసి.. పాప ఏడుస్తుండగా ఓ వ్యక్తి ఎత్తుకెళ్తున్నాడని తెలిపారు. పోలీసులు గాలించి అమీన్‌పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పట్టుకున్నారు. రక్తస్రావమవుతున్న చిన్నారిని హైదరాబాద్‌లోని నిలోఫర్ దవాఖానకు తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ భాస్కర్ తెలిపారు. నిందితుడిని నేర చరిత్రగల వ్యక్తిగా గుర్తించారు. గతంలో వాచ్‌మన్‌గా పనిచేసి ప్రస్తుతం జులాయిగా తిరుగుతున్నట్టు సమాచారం.



నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బిర్లా మందిర్ భక్తులతో కోలాహలంగా మారింది. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో స్వామివారి దర్శనానికి గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది.

బీఆర్‌ఎస్ క్షేత్రస్థాయి తనిఖీలు!

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఎంతోకాలంగా పెండింగులో ఉన్న అక్రమ భవనాల క్రమబద్ధీకరణ పథకాని(బీఆర్‌ఎస్)కి కదలిక వచ్చింది. జీహెచ్‌ఎంసీ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుచేసుకున్న ఆయా భవనాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని ఫొటోలుతీసి మొబైల్ అప్లికేషన్ ద్వారా బీఆర్‌ఎస్ డేటాలో నిక్షిప్తంచేస్తారు. ధ్రువీకరణ పత్రాల జారీపై హైకోర్టు నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. అక్రమ భవనాలు, లేఔట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం 2015 చివర్లో బీఆర్‌ఎస్, ఎల్ఆర్‌ఎస్ పథకాలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బీఆర్‌ఎస్‌కు సుమారు 1.39 లక్షల దరఖాస్తులురాగా, దీనికి వ్యతిరేకంగా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు కావడంతో స్టే విధించింది. దరఖాస్తులు పరిశీలించి అందులో క్రమబద్ధీకరణకు అర్హతలేని భవనాలపై చర్యలు తీసుకోవాలని గత ఏడాది కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. బోగస్ బీఆర్‌ఎస్ దరఖాస్తుల(ఖాళీ స్థలాలపై దరఖాస్తుచేసుకొని అనంతరం నిర్మాణాలు చేపట్టినవి)ను నివారించే ఉద్దేశంతో జీహెచ్‌ఎంసీ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను సేకరించేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ(ఎన్‌ఆర్‌ఎస్‌ఏ)తో ఒప్పందం కుదుర్చుకున్నది. దరఖాస్తు చేసుకున్ననాటి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు, తాజాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో క్షేత్రస్థాయిలో పరిస్థితుల ఫొటోలను సేకరించారు. తాజాగా కోర్టు ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయి తనిఖీలకు సన్నాహాలు చేస్తున్నారు. ముందుగా వివాదాస్పద స్థలాలు, చెరువులు, కుంటల ప్రాంతాల్లోగల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ఈనెలాఖరులోగా పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని నిర్ణయించారు. దీనికోసం ఇప్పటికే సుమారు 100 మంది ఇంజినీర్లను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించిన జీహెచ్‌ఎంసీ సర్కిళ్లవారీగా వారికి లక్ష్యాలను నిర్ధారించింది. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి మొబైల్ ఫోన్‌ద్వారా వాటి ఫొటోలను సేకరిస్తారు. అనంతరం మొబైల్ యాప్ ద్వారా కేంద్ర కార్యాలయంలోని బీఆర్‌ఎస్ డేటాబేస్‌తో అనుసంధానం చేస్తారు. అనంతరం ఎన్ఎస్ఎస్ఏ నివేదికతో క్షేత్రస్థాయి నివేదికను సరిపోల్చి కొత్తగా వచ్చిన అక్రమ నిర్మాణాలు, క్రమబద్ధీకరణకు అర్హతలేని నిర్మాణాలతో నివేదిక రూపొందించి హైకోర్టుకు సమర్పిస్తారు. నిబంధనల ప్రకారం వాటిపై తగిన చర్యలు కూడా తీసుకునే ఆస్కారమున్నది. ముందుగా వివాదాస్పద ప్రాంతాలు, చెరువులు, కుంటలు తదితరవాటిల్లో నిర్మించుకున్న భవనాలను పరిశీలించి అనంతరం రెండో దశలో ఇతర దరఖాస్తులను పరిశీలించాలని నిర్ణయించారు.

మొబైల్ యాప్ ద్వారా ఫొటోలు అప్‌లోడ్

సిద్ధమైన ఎన్‌ఆర్‌ఎస్‌ఏ నివేదిక

ఖాళీ స్థలాలపైనా బీఆర్‌ఎస్ దరఖాస్తులు

ఖాళీ స్థలాలపై కూడా బీఆర్‌ఎస్ దరఖాస్తులు భారీ సంఖ్యలో వచ్చినట్టు అధికారులు చెప్తున్నారు. గత ఏడాది నానక్‌రాంగూడలో నిర్మాణం సందర్భంగా కూలిన ఆరు అంతస్తుల భవనానికి సైతం ముందుగానే బీఆర్‌ఎస్ దరఖాస్తు చేసుకున్నట్టు దర్యాప్తులో తేలడం ఇందుకు నిదర్శనమంటున్నారు. క్రితంసారి బీఆర్‌ఎస్ సందర్భంగా కూకట్‌పల్లి, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలపై వందల సంఖ్యలో బీఆర్‌ఎస్ దరఖాస్తులు రావడమేకాకుండా చాలావరకు దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ధ్రువీకరణ పత్రాలు జారీచేసినట్టు విచారణలో తేలింది. దీంతో ఈసారి ఆన్‌లైన్ పద్ధతిని ప్రవేశపెట్టడంతోపాటు ఎన్‌ఆర్‌ఎస్‌ఏతో ఒప్పందం కూడా చేసుకున్నారు. అయినా ఈసారి కూడా పెద్దసంఖ్యలో ఇటువంటి దరఖాస్తులు వచ్చినట్టు పలు సందర్భాల్లో వెల్లడికావడం అధికారులను ఆందోళనకు గురిచేస్తున్నది. వీటికితోడు గత ఏడాది సుమారు 40 వేల దరఖాస్తులను క్రమబద్ధీకరణకు అర్హత లేకపోవడంతో తిరస్కరించారు. ఇవన్నీ ప్రభుత్వ భూములు, కుంటలు, చెరువులు, బఫర్‌జోన్లలో ఉన్నవి. ఈ సారి కూడా ఇటువంటివి భారీగా వచ్చినట్టు అధికారులు పేర్కొంటున్నారు. మొత్తానికి క్షేత్రస్థాయి పరిశీలనలో అన్ని అంశాలూ వెలుగుచూసే ఆస్కారమున్నది.

సుశీల్‌ను కిడ్నాప్ చేసింది బంధువు నందే

ఏడాది తర్వాత వీడిన పల్లవి స్కూల్ డైరెక్టర్ కిడ్నాప్ కేసు మిస్టరీ

2016 డిసెంబర్ 14న కిడ్నాప్.. 16న విడుదల.. 2018లో నిందితుల అరెస్ట్


హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ఏడాది కిందట జరిగిన ఓ ప్రైవేట్ పాఠశాల డైరెక్టర్ కిడ్నాప్ కేసు మిస్టరీని రాచకొండ పోలీసులు సోమవారం ఛేదించారు. వ్యాపారంలో నష్టపోయిన నగదును సంపాదించేందుకు సమీప బంధువు ఆస్తులపై ప్రధాన సూత్రధారి కన్నేయడంతో డిసెంబర్ 14, 2016లో కిడ్నాప్ జరిగింది. మరుసటి రోజు బాధితుడిని విడుదల చేసినప్పటికీ మిస్టరీ మాత్రం సోమవారం వరకు కొనసాగింది. పెద్దపల్లి జిల్లా కిస్టంపల్లి, కమాన్‌పూర్ ప్రాంతానికి చెందిన గడ్డి సదానంద్ అలియాస్ నందు రియల్ ఎస్టేట్ వ్యాపారంతోపాటు హైదరాబాద్ హబ్సిగూడలో గ్రాఫ్ టెక్నాలజీ పేరుతో ఓ కన్సల్టెన్సీని నిర్వహిస్తున్నాడు. వీటిలో తీవ్ర నష్టం రావడంతో ఆర్థికంగా చిన్నాభిన్నమయ్యాడు. నిలదొక్కుకునేందుకు నాచారంలో ఉంటున్న సమీప బంధువు పల్లవి స్కూల్ డైరెక్టర్ సుశీల్‌పై కన్నేశాడు. అతనిని కిడ్నాప్ చేసి రూ.కోటి డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు పెద్దపల్లి జిల్లాకు చెందిన తన స్నేహితుడు చల్లగోని సంతోష్‌ను సంప్రదించాడు.

కిడ్నాప్‌నకు పోలీస్ తనిఖీ స్కెచ్..

గడ్డి సదానంద్‌తో ఒప్పందం ప్రకారం సంతోష్ తన బృందం సభ్యులు అల్గొటి రాహుల్, కిరణ్, నరేశ్, ఎండీ యూనిస్‌ఖాన్, రాజ్‌కుమార్‌తో కలిసి రంగంలో దిగాడు. 2016 సెప్టెంబర్ నుంచి ఈ బృందం సుశీల్‌ను దగ్గర నుంచి మేడిపల్లిలోని అతని స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే రూట్‌ను నాలుగు సార్లు పరిశీలించారు. దీంతో కీసర ప్రాంతంలోని ఆర్ఎల్ఎన్ కాలనీలో ఓ ఇంటిని కూడా అద్దెకు తీసుకున్నారు. కిడ్నాప్‌పై ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు పోలీస్ తనిఖీ సెటప్ చేసుకొని, ఇందుకు సుశీల్ ప్రయాణించే నాచారం, చిలుకానగర్ మధ్యలోని ఓ నిర్మానుష్య ప్రాంతాన్ని ఎంచుకున్నారు. డిసెంబర్ 14న రాత్రి 7 గంటలకు స్కూల్ నుంచి బయలు దేరిన విషయాన్ని తెలుసుకొని కిడ్నాప్ స్పాట్‌లో ఇండికా కారును పెట్టుకుని బయట ముగ్గురు కారులో ఇద్దరు ఉన్నారు. సుశీల్ కారు రాగానే సంతోష్ అతనిని ఆపి సార్ పిలుస్తున్నాడంటూ తీసుకెళ్లాడు. ఇండికా కారు వద్దకు వెళ్లగానే సుశీల్‌ను లోపలికి తోసేసి కీసరలో అద్దెకు తీసుకున్న ఇంటికి తీసుకెళ్లారు. ఈ మధ్యలో సుశీల్‌కు మంకీ క్యాప్ తొడిగి జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. నందు అక్కడికి చేరుకొని తుపాకీ చూపించి రూ.కోటి ఇవ్వాలని, లేదంటే తనతోపాటు తల్లిదండ్రుల ప్రాణాలు తీస్తానని బెదిరించాడు. ఆ సమయంలో డిమానిటైజేషన్ నడుస్తుండడంతో సుశీల్ తనకు వారం రోజులు గడువు కావాలని వేడుకున్నాడు. కిడ్నాప్ ఘటన హల్‌చల్ కావడంతో భయపడిన దుండగులు డిసెంబర్ 16న వారం రోజుల తర్వాత నగదును తెచ్చి ఇవ్వాలని లేదంటే నీ చావు ఖాయమని బెదిరించి శామీర్‌పేట ప్రాంతంలో వదిలేశారు. సుశీల్ కిడ్నాప్‌పై అతని తండ్రి రాజమౌళి డిసెంబర్ 14న మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. సుశీల్ ఇంటికి చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అన్వేషణలో దొరికిన కీలక క్లూ..

ఇంటికి చేరిన సుశీల్‌కు కిడ్నాపర్లు పలు మార్లు ఫోన్లు చేసినా అతను స్పందించలేదు. దీంతో సంతోష్ తన బృందం జనవరి 31న 2017లో ఇంటి ముందు పార్క్ చేసిన సుశీల్ కారును చోరీ చేసి బెంగళూరుకు తీసుకెళ్లితప్రధాన సూత్రధారి నందు భార్య శిరీష ఇంట్లో దాచిపెట్టారు. ఈ పెండింగ్ కేసు ఛేదనలో పోలీసులకు ఓ కీలక ఆధారం దొరికింది. సంతోష్‌ను అదుపులోకి తీసుకోవడంతో విషయం బయటపడింది. మూడు కార్లు, పిస్తోలు, 6 బుల్లెట్లు, 6 పాసుపోర్టులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన సూత్రధారి పరారీలో ఉన్నాడు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ



170 గంటల యోగా

ఎన్ని ఇష్టాలున్నా పెళ్లైన తర్వాత కొన్నింటినీ వదులుకొని నలుగురితో నారాయణ అన్నట్లు జీవిస్తుంటారు కొందరు మహిళలు. కానీ కవిత మాత్రం అలాకాదు.

చెన్నైకి చెందిన కవితకు యోగా అంటే అమితమైన ఇష్టం. చిన్నప్పట్నుంచి యోగాలో నైపుణ్యం సాధించిన కవిత.. పెళ్లయిన తర్వాత కూడా రికార్డులు బద్దలు కొడుతున్నది. గతంలో ఓ వ్యక్తి 103 గంటల పాటు యోగా చేస్తేనే వామ్మో అన్నారు. అయితే కవిత భరణిధరన్ తాజాగా 170 గంటల పాటు యోగాసనాలు వేసి చరిత్ర సృష్టించింది. గత నెల 30న జరిగిన ఈ ఫీట్‌తో కవిత ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 180 గంటల పాటు యోగా చేయాలనుకున్న కవిత.. అనివార్య కారణాల వల్ల 170 గంటలే యోగా చేసిందట. వచ్చే ఏడాది మరోసారి ఈ మారథాన్ నిర్వహిస్తానని చెబుతున్నది. ఓ మహిళ 100 గంటలకు పైగా యోగా చేయడం ఇదే తొలిసారి. గతంలో ఓ మహిళ నిర్విరామంగా 67 గంటల పాటు యోగా చేసింది. డిసెంబర్ 23న యోగా ప్రారంభించిన కవిత.. డిసెంబర్ 30తో యోగాసనాలు ముగించింది.

టెస్ట్ ట్యూబ్ చికెన్ వస్తోంది..

మీరు చదివింది నిజమే. త్వరలో టెస్ట్ ట్యూబ్ చికెన్.. మన ఫుడ్ మెనూలోకి చేరనున్నది. పరిశోధకులు ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.

చికెన్ నుంచి కణాలు సేకరించి టెస్ట్ ట్యూబ్ చికెన్ తయారుచేసేందుకు ప్లాన్ చేస్తున్నారు పరిశోధకులు. టెల్ అవివ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ అమిత్ గెఫెన్ ఇప్పటికే లాబొరేటరీలో చికెన్ కణాలతో ఈ ప్రయోగం చేస్తున్నాడు. మోడ్రన్ అగ్రికల్చర్ ద్వారా చికెన్ కణాల్లో దీన్ని తయారు చేసేందుకు కూడా ప్లాన్ చేస్తున్నారట. రాబోయే నాలుగు సంవత్సరాలలో ఈ తరహా చికెన్ సూపర్ మార్కెట్లలోకి రానున్నది. మొత్తం మీద లెక్కకు మించి జనాభా పెరిగిపోతున్న నేపథ్యంలో నాన్ వెజ్ రుచుల అవసరాలు తీర్చాలంటే ఇక టెస్ట్ ట్యూబ్ ఫుడ్డే దిక్కు. టెస్ట్ ట్యూబ్ హాంబర్గర్స్ వరల్డ్ మార్కెట్లో ఆదరణ పొందిన క్రమంలో చికెన్ కు కూడా ఆదరణ లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఒకసారి టెస్ట్ ట్యూబ్ చికెన్ మార్కెట్లోకి వచ్చిందంటే పౌల్ట్రీల దగ్గర, చికెన్ షాపుల దగ్గర వెయిట్ చేసే అవసరం ఉండబోదేమో.



7. జిందగీ
Life is Beautiful
నమస్తే తెలంగాణ
జిందగీ పేజీపై మీ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయండి.
zindagi@ntdaily.news
www.ntzindagi.com
/nt.zindagi
హైదరాబాద్
మంగళవారం 2 జనవరి 2018
WWW. NTNEWS.COM



పట్టా కోసం.. పరోటాలు చేస్తుంది!

చదువు మీద ఇష్టం ఉంటే ఎట్టి పరిస్థితిలో పుస్తకాలను వదులుకోరు. ఈ ఫొటోలో కనిపించే స్నేహ కూడా అంతే. చదువుకోవడం కోసం ఏం చేస్తుందో తెలుసా?

ఈమె పేరు స్నేహ లింగోకర్. కేరళ యూనివర్సిటీలో బయో ఇన్ఫర్మేటిక్స్‌లో పీహెచ్‌డీ చేస్తున్నది స్నేహ. అందరిలా ఈమె కూడా తన చదువు తను చదువుకుంటే ఆమె గురించి ప్రస్తావించాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ ఈమె చేసే పని, చదువు కోసం ఆమె పడే తపన ఆమె గురించి మాట్లాడుకునేలా చేసింది. సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి తొమ్మిదిన్నర వరకు తిరువనంతపురంలోని ఓ రద్దీ రోడ్డు పక్కన నాలుగు పరదాలు కట్టుకుని, గ్యాస్‌స్టవ్ మీద పరోటాలు తయారుచేసి అమ్ముతున్నది. పని పూర్తవగానే సర్దుకుని ఇంటికెళ్లి పీహెచ్‌డీకి సంబంధించిన థీసిస్ రాసుకుంటుంది. గతేడాది స్నేహకు ఆమె తల్లిదండ్రులు ప్రేమ్‌శంకర్ అనే వ్యక్తితో వివాహం నిశ్చయించారు. కానీ స్నేహ మాత్రం పీహెచ్‌డీ పూర్తయిన తర్వాతనే పెళ్లి చేసుకుంటా అని మొండిపట్టు పట్టింది. అదే విషయం తనను పెళ్లి చేసుకోబోయే అబ్బాయికి కూడా చెప్పింది. స్నేహ ఆలోచనను, పట్టుదలను గమనించిన ప్రేమ్‌శంకర్ స్నేహను ప్రోత్సహించాడు. అంతేకాదు.. ఆమెకు పరోటాలు అమ్మడంలో సహాయం కూడా చేస్తున్నాడు.

బొప్పాయి మంచిదే!

గర్భవతులు బొప్పాయి పండు తింటే గర్భస్రావం అవుతుందని చెబుతారు. గర్భం దాల్చినవారు బొప్పాయి పండు తినొద్దని ఇంట్లో పెద్దవారు, వృద్ధులు చెబుతుంటారు. కానీ ఇది అపోహమాత్రమేనని వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి పండు తింటే గర్భవతులకు ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. తల్లీతోపాటు కడుపులో ఉన్న బిడ్డకు కూడా అవసరమయ్యే విటమిన్లు బొప్పాయిలో ఉంటాయి. ఇందులో విటమిన్-ఎ, సిలతో పాటు ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. బొప్పాయి పండును గర్భవతులు నిశ్చింతగా తినొచ్చు. కాకపోతే.. చిన్న జాగ్రత్త తీసుకోవాలి. బొప్పాయి అనగానే ఏది పడితే అది తినొద్దు. బాగా పండిన బొప్పాయి పండును మాత్రమే గర్భినులు తినాలి. పచ్చిగా ఉన్నది, పూర్తిగా పండని బొప్పాయిని తినొద్దు. ఎందుకుంటే.. పండని బొప్పాయిలో పపాయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది గర్భసంచిని బాగా ముడుచుకుపోయేలా చేస్తుంది. దీనివల్ల కొన్నిసార్లు గర్భస్రావం అయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పచ్చిది, దోర దోరని బొప్పాయిని గర్భిణులు తినకూడదు అని వైద్యులు చెబుతున్నారు.





పురుషులే వ్యాపారం చేయాలి.. మహిళలు ఇంటి పట్టున ఉండి అన్ని పనులు చేసి పెట్టాలనే రోజులు పోయాయి. ఇప్పుడు మహిళలు పురుషులతో సమానంగా.. వారికంటే ధీటుగా రాణిస్తున్నారు. అలాంటివారిలో సౌమ్య జనగామ ఒకరు. వ్యాపారం చేయడానికి ఎన్నో వ్యాపార ఆలోచనలు ఉన్నా.. రెస్టారెంట్ వ్యాపారాన్నే ఎంచుకుని.. మంచి లాభాలను ఆర్జిస్తూ.. తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న యువ వ్యాపారవేత్త ఆమె. పక్కా ప్రణాళికలతో అమలు చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని సౌమ్య చెప్తున్నారు.

మహిళా సాధికారత కోసం..

సౌమ్యాలోచన!

'మహిళలు వ్యాపార రంగంలో రాణించగలరా?'.. కొందరి అనుమానం! 'ఇంటిని నిలబెట్టాలన్నా.. వ్యాపారాన్ని నిలబెట్టాలన్నా మహిళల పాత్ర లేనిది కష్టమే'.. ఇంకొందరి సందేశం! వీటిలో ఏది నిజం? ముమ్మాటికి రెండోదే నిజం. పురుషులకన్నా ధీటుగా మహిళలు వ్యాపార రంగంలో రాణించగలరని నిరూపిస్తున్న వారిలో సౌమ్య జనగామ ఒకరు! 'చీబో రెస్టారెంట్' ద్వారా మంచి టర్నోవర్ సాధిస్తూ.. బిజినెస్‌పై పట్టు సాధిస్తూ దినదినాభివృద్ధి చెందుతున్న సౌమ్య పరిచయం ఇది.

నానా రుచుల చీబోహౌజ్



రెస్టారెంట్ వ్యాపారం ఈరోజుల్లో ట్రెండ్‌గా మారింది. లాభాలకు కేంద్రంగానూ మారుతున్నది. వ్యాపార నిపుణులు చెప్పేది కూడా ఇదే. అత్యంత విజయవంతమైన వ్యాపార ఆలోచనల్లో రెస్టారెంట్ బిజినెస్ కూడా ఒకటనేది వారి అభిప్రాయం. బిజీలైఫ్‌లో వంట చేసుకోవడం వీలుకాని వారిని.. అకేషనల్‌గా రెస్టారెంట్‌కు వెళ్లేవారిని దృష్టిలో ఉంచుకుని కొత్త కొత్త ఐడియాలతో రెస్టారెంట్లు వస్తున్నాయి. కొన్ని ప్రత్యేకమైన థీమ్‌తో రుచుల ఘుమఘుమలను అందిస్తున్నాయి. అలాంటి వాటిలో చీబో ఒకటి. ఆరోగ్యకరమైన.. రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ రోజురోజుకూ విస్తరిస్తున్నది చీబో హౌజ్. ఈ రెస్టారెంట్‌ను సౌమ్య నిర్వహిస్తున్నారు. 45 ఐటెమ్స్ ఇక్కడ లభిస్తాయి. హైటెక్‌సిటీ.. గచ్చిబౌలి రెండు సెంటర్లలో చీబోహౌజ్ బ్రాంచీలు ఉన్నాయి. త్వరలో మరింత విస్తరింపచేసేందుకు ప్రణాళిక వేస్తున్నారు సౌమ్య.



పని.. ఆమె సిద్ధాంతం

చీబోహౌజ్‌ను సౌమ్య భర్త వరుణ్ 2015లో స్టార్ట్ చేశారు. కొంతకాలం నడిపించిన తర్వాత రెస్టారెంట్ బాధ్యతలు సౌమ్యకు అప్పగించారు. అప్పటి వరకు వ్యాపారంలో ప్రవేశం లేని ఆమెకు మొదట్లో కొంతకాలం ఇబ్బందులు తప్పలేదు. రెస్టారెంట్ రంగం.. అందులోనూ పూర్తిగా వ్యాపారంలో అనుభవం లేకపోవడం వల్ల మొదటి నాలుగైదు నెలలు ఆందోళన చెందారామె. కానీ పనిని.. పట్టుదలను.. టాలెంట్‌ను నమ్ముకుని హండ్రెడ్ పర్సెంట్ ఎఫర్ట్ పెట్టారు సౌమ్య. ఎవరి సలహాలూ తీసుకోలేదు. మొదట కష్టపడు.. ఎవరి సలహాల మీద ఆధారపడకు. పనిపై పట్టు సాధిస్తే సలహాలు వాటంతట అవే వస్తాయనే నమ్మకంతో ముందుకు సాగారు. అనుకున్నట్టే ఆమె సంస్థను ఆందోళన నుంచి గట్టెక్కించారు. ఏ నమ్మకంతో భర్త నుంచి రెస్టారెంట్ బాధ్యతలు తీసుకున్నారో ఆ నమ్మకాన్ని నిరూపించారు. సంవత్సరం దాటేలోపే మంచి టర్నోవర్ సాధించే రెస్టారెంట్‌గా చీబోహౌజ్‌ను నిలబెట్టారు సౌమ్య.

డబ్బు కాదు.. ఖాళీగా ఉండొద్దు

అమెరికాలో చదివి.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేసిన ఆమె పెండ్లయిన తర్వాత కొంత కాలం ఖాళీగా ఉండాల్సి వచ్చింది. చిన్నప్పట్నుంచి ఈ ధోరణి అలవాటైందని చెప్తారు సౌమ్య. ఖాళీగా ఉండటం.. కాలయాపన చేయడం ఆమెకు నచ్చదట. అందుకే పెండ్లయిన తర్వాత కూడా ఉద్యోగం చేయడానికి ఆసక్తి చూపారు. మంచి ఉద్యోగం కోసం కొన్ని సంస్థలను సంప్రదించారట. అయితే ఉద్యోగం కంటే వ్యాపారంలోకి అడుగుపెడితే బాగుంటుందని భర్త సలహా ఇవ్వడంతో చీబోహౌజ్‌ను హ్యాండిల్ చేయాల్సి వచ్చిందట. ఐటీ కంపెనీల్లో పనిచేసిన అనుభవం.. పనిపట్ల నిబద్ధత.. టైమ్ మేనేజ్‌మెంట్‌పై ఉన్న కమిట్‌మెంట్‌తో రెండున్నర ఏండ్లలోపే టాప్‌టెన్ రెస్టారెంట్లలో చీబోహౌజ్‌ను నిలబెట్టారామె. డబ్బు కన్నా ఖాళీగా ఉండొద్దు.. మిగతావాళ్లను ఖాళీగా ఉండనివ్వొద్దనే ఆలోచనతో రోజంతా పనిచేస్తానని చెప్తున్నారు.



కొత్త ఫ్లేవర్ పరిచయం

హైదరాబాద్‌లో చాలా రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మన వంటకాలకు ప్రత్యేకత ఉన్నది. ఇలాంటి రుచులకు సరికొత్త ఫ్లేవర్‌ను అందించిన ఘనత సౌమ్యది. ఇక్కడ మిగిలిన రెస్టారెంట్లలో దొరికే రెగ్యులర్ ఫుడ్ ఐటెమ్స్ కాకుండా ఇటాలియన్, యూరోపియన్ రుచులు కూడా కలిపి అందిస్తున్నారు. ఇటాలియన్.. యూరోపియన్ రుచులను దక్కనీ క్యుజైన్ ఫ్లేవర్‌లో చీబో హౌజ్ ద్వారా పరిచయం చేశారు సౌమ్య. ఇదే ఈ రెస్టారెంట్ ప్రత్యేకత. 150 సీట్ ఫెసిలిటీతో ఇటాలియన్.. యూరోపియన్ వంటకాలు అందిస్తున్న ఫస్ట్ రెస్టారెంట్ ఇదే కావడం మరో విశేషం. వండిన తర్వాత ఆర్డర్‌తో వడ్డించడం కాకుండా కస్టమర్ ఇష్టాన్ని బట్టి అప్పటికప్పుడే వండి వార్చే పద్ధతి ఇక్కడ అందుబాటులో ఉంటుంది. పూర్తిగా బఫే సౌకర్యం ఉండటంతో కస్టమర్ తనకు నచ్చిన ఐటెమ్‌ను తృప్తిగా తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ఫార్మాట్ హైదరాబాద్ రెస్టారెంట్లలో చాలా తక్కువ.

సృజనాత్మక వ్యూహాలు

హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన సౌమ్య ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇంజినీరింగ్ చేశారు. తర్వాత అమెరికా వెళ్లారు. జేడీఏ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేసిన అనుభవమూ ఉన్నది. తల్లిదండ్రులు ప్రభాకర్‌రావు, రమాదేవి. వాళ్లకు వ్యాపారంలో ఎలాంటి అనుభవమూ లేదు. చిన్నప్పట్నుంచి కష్టపడి ఎదిగిన ఆమె 'తల్లిదండ్రులకు వ్యాపారంలో ప్రవేశం లేకపోతే మనము చేయొద్దా' అని ఆలోచించారు. భర్త ప్రోత్సాహంతో ఒకవైపు చీబోహౌజ్‌ను నడిపిస్తూనే మరోవైపు ఆయన నడిపించే రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్స్‌కు మార్కెట్ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఒక వ్యక్తి.. అందులోనూ మహిళ అయి ఉండి రెండు సంస్థల్లో బాధ్యతలు పంచుకుంటూ.. కుటుంబానికి సమయం కేటాయిస్తూ ధైర్యంగా ముందుకెళుతున్నారు. ఈ ప్రయాణంలో తాను చాలా నేర్చుకున్నానని చెప్తున్నారామె. మహిళలు వ్యాపారంలో సృజనాత్మక వ్యూహాలు అనుసరిస్తే విజయం వరిస్తుందంటున్నారు.


భవిష్యత్ అంతా మహిళలదే

'ఈ రోజుల్లో కూడా మహిళలు ఇంటికే పరిమితం అంటే నడవదు. ఎన్నో రంగాలున్నాయి. స్టార్టప్ సంస్థలకు ప్రోత్సాహం కూడా ప్రభుత్వం కల్పిస్తున్నది. పెట్టుబడులను సమకూర్చుకుంటే భవిష్యత్ అంతా మహిళలదే' అని చెప్తున్నారు సౌమ్య. 'జీఈఎస్‌కు 52 శాతం మహిళా ప్రతినిధులు హాజరయ్యారంటే వ్యాపారంలో వాళ్ల పాత్ర ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీన్నిబట్టి వ్యాపారంలో మహిళల పాత్ర పెరుగుతుందని చెప్పొచ్చు అంటారామె. మహిళలు శక్తివంతమయ్యేందుకు చక్కని విద్య పునాది వేస్తుంది అనేది సౌమ్య నమ్మిన సిద్ధాంతం. ఆర్థికంగా ఎదగడమే కాకుండా తన చుట్టూ ఉన్నవారిని సైతం ఆర్థికాభివృద్ధిలో భాగం చేయాలనేది ఆమె ఆశయం. సామాజిక అవసరాలకు అనుగుణంగా మహిళల్ని వ్యాపార పరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనేది ఆమె ఆకాంక్ష. ఇలా చేస్తేనే దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం అవుతారు అనేది సౌమ్య అభిప్రాయం.

సిరిముగ్గు



వెన్నెం నర్మద
తొర్రూర్
వరంగల్



మా చిరునామా:
సిరి ముగ్గు,
నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9,
కృష్ణాపురం, బంజారాహిల్స్,
రోడ్ నెం - 10,
హైదరాబాద్ - 500034.
zindagi@ntdaily.news,
zindagi.nt@gmail.com

నల్లని చర్మాన్ని తొలగించుకోండి..




- రెండు స్పూన్ల నిమ్మరసం, స్పూన్ రోజ్‌వాటర్ కలిపి.. దూదిని ముంచి నల్లగా ఉన్న ప్రాంతంలో రాయాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడుగాలి. ఇలా వారానికి 4-5సార్లు చేయాలి.
- ఆలుగడ్డను ముక్కలుగా కోసి, నలుపుగా ఉన్న ప్రాంతంలో పెట్టాలి. 15-20 నిమిషాలు ఉంచి గోరువెచ్చని నీటితో కడుగాలి. ఇలా రోజూ చేస్తే ఫలితం ఉంటుంది.
- అలోవెరా జెల్‌ను నేరుగా నల్లబడిన ప్రదేశంలో రాయాలి. ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేయవచ్చు.
- ఒక స్పూన్ గంధంపొడి, రెండు స్పూన్ల రోజ్ వాటర్ కలిపి నల్లగా ఉన్న ప్రదేశంలో రాయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడుగాలి. ఇలా వారానికి 4 సార్లు చేయాలి.

అడుగండి చెబుతా

నాన్న కోలుకుంటారా?

మా నాన్నగారి వయసు 65 సంవత్సరాలు. ఆయన చాలా ఏళ్లుగా బీపీతో బాధపడుతున్నారు. ఆయన క్రమం తప్పకుండా మందులు వాడుతుండే వారు. అయితే ఈ మధ్య వారం నుంచి మందులు ఆపేశారు. నిన్న లేవగానే ఆయన కుడి చెయ్యి, కుడి కాలు కదల్లేదు. మాట కూడా సరిగ్గా రావడం లేదు. మాకు దగ్గరలో ఉన్న హాస్పిటల్‌లో చేర్చాము. సీటీ స్కాన్ చేసి మెదడులో రక్తస్రావం అయిందని చెప్పారు. ఆయన కోలుకుంటారా?

- శారద, మొయినాబాద్



బీపీ ఉన్న వారు ఎలాంటి పరిస్థితుల్లోనూ మందులు ఆపకూడదు. అలా మందులు ఆపేస్తే అకస్మాత్తుగా బీపీ పెరిగిపోతుంది. ఇలా జరిగితే మెదడులోని రక్తనాళాలు పగిలిపోయే ప్రమాదం ఉంటుంది. జీవిత పర్యంతం రక్తం ఒక నిర్ణీత పీడనంతో రక్తనాళాల్లో ప్రవహిస్తూ ఉంటుంది. అందువల్ల రక్తనాళాల్లోని లోపలి పొరలకు కొంత నష్టం జరుగుతుంది. శరీరం ఎప్పటికప్పుడు ఇలా జరిగే నష్టాన్ని తిరిగి బాగు చేసుకుంటుంది. అయితే వయసు పెరిగే కొద్దీ ఈ సామర్థ్యం తగ్గిపోతుంది. ఫలితంగా బీపీ ఎక్కువగా ఉన్న వారిలో రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంటుంది. మెదడులోని రక్తనాళాలు చిట్లిపోతే మెదడులో ఏ భాగంలో రక్తనాళాలకు నష్టం వాటిల్లి రక్తస్రావం జరిగిందనే దాని మీద ఆధారప పడి శరీరంలోని అవయవాలు బలహీన పడతాయి. మీ నాన్న గారికి కుడి వైపు అవయవాలు బలహీనపడ్డాయి అంటే ఆయన మెదడులో ఎడమ వైపు భాగంలో రక్తస్రావం జరిగి ఉంటుంది. రక్తస్రావం జరిగిన భాగం చిన్నగా ఉంటే మందులతో చికిత్స అందించవచ్చు. ఒకవేళ నష్టం ఎక్కువగా ఉంటే సర్జరీ కూడా అవసరం పడవచ్చు. ఆ తర్వాత రీహాబిలిటేషన్ థెరపీ, స్పీచ్ థెరపీ అవసరమవుతాయి. తిరిగి ఆయన పూర్తి స్థాయిలో కోలుకోగలుగుతారనే విషయాన్ని ఇప్పుడే చెప్పడం కష్టం. మీరు వెంటనే చికిత్స ప్రారంభించి ఓపికగా వేచి చూడడం మాత్రమే ప్రస్తుతం చెయ్యగలిగింది. బీపీ మందులను క్రమం తప్పకుండా వాడితే ఇలాంటి పరిస్థితి ఎదురుకాకుండా నివారించవచ్చు.



డాక్టర్ వెంకటేష్
కన్సల్టెంట్ న్యూరోసర్జన్
సన్‌షైన్ హాస్పిటల్స్
హైదరాబాద్

నమస్తే తెలంగాణ
జీవనరేఖ
[హైదరాబాద్]
మంగళవారం 2 జనవరి 2018

శుక్లం సర్జరీ vs ఆయుష్షు

శుక్లాల ఆపరేషన్ వాయిదా వేస్తున్నారా? అస్సలు వద్దు. వయసు పెరిగిన వయసులో వచ్చే శుక్లాలకు ఎంత తొందరగా ఆపరేషన్ చేయించుకుంటే మీరంత ఎక్కువ కాలం జీవిస్తారంటున్నారు శాస్త్రజ్ఞులు. వృద్ధాప్యంలో బాధించే శుక్లాలకు సర్జరీ చేయించుకున్నవాళ్లు అనేక కారణాల వల్ల ఎక్కువ కాలం బతుకుతున్నారని ఇటీవలి అధ్యయనం స్పష్టం చేసింది. 74 వేల 44 మంది పెద్దవయసు మహిళలపై చేసిన ఈ అధ్యయనంలో 41 వేల 735 మంది మహిళలు కాటరాక్ట్ సర్జరీ చేయించుకున్నారు. వీటిలో మరణానికి కారణమయ్యే రిస్కులు 60 శాతం తక్కువగా ఉన్నట్టు గమనించారు అధ్యయనకారులు. యాక్సిడెంట్లు, ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ ఆరోగ్యం, న్యూరలాజికల్, వాస్కులర్ సంబంధ వ్యాధుల రిస్కు 37 నుంచి 69 శాతం ఉన్నట్టు స్పష్టమైంది. శుక్లాలకు ఆపరేషన్ చేయించుకున్న తరువాత కనిపించక కింద పడడం, ఫ్రాక్చర్లు లాంటి సమస్యలు తగ్గడం, ఇతరత్రా ఆరోగ్యం మెరుగుపడడం ఇందుకు కారణమంటున్నారు అధ్యయనకర్తలు. శుక్లాల సర్జరీ చేయించుకున్నవాళ్లలో కాగ్నిటివ్ సామర్థ్యం కూడా మెరుగుపడినట్టు చెప్తున్నారు. ఈ పరిశోధన ఫలితాలు జామా అప్తమాలజీ మేగజైన్‌లో ప్రచురితమైంది.



సహనం లేనితనం, ఓటమిని ఎదుర్కోలేకపోవడం, విపరీతమైన అహంకారం, పంచుకునే ఆత్మీయులు లేకపోవడం... వెరసి హత్యలూ, ఆత్మహత్యలూ.. యాసిడ్ దాడులూ.. పెట్రోల్ మంటలూ.. ఈ పరిస్థితులపై విశ్లేషణ....

టైం లేదు..!



నీతో స్నేహానికి, కబుర్లు చెప్పడానికి.. నేనున్నాను!
నీతో కష్ట, సుఖాలు పంచుకోవడానికి... నేనున్నాను! అంటాడు అబ్బాయి.
ఒంటరి మనసుకు తోడు దొరికిందని చనువిస్తుందా అమ్మాయి.
తనతో మాట్లాడే మనిషి దొరికిందని ఎగిరి గంతేస్తాడా అబ్బాయి. ఈ క్రమంలో తను కాకుండా ఆ అమ్మాయికి ఇంకో జీవితం ఉంటుందని మరిచిపోతాడు.
ఉక్కిరిబిక్కిరై అతణ్ణి దూరం పెడుతుందామె. అవమానంతో రగిలిపోతాడతడు.. కసి పెరుగుతుంది... ఎదురుగా పెట్రోల్ కనిపిస్తుంది!
అంతే! అమ్మాయి కాలిపోతుంది అతడి చేతిలో... కాలుతున్న మానవ సంబంధాల్లాగా..!

* * *

అవతలి పక్కన ఉండే రాజ్య రాకుమారిని సొంతం చేసుకోవాలనుకుంటాడు ఇవతలి పక్క రాజు. ఇంకేముంది! యుద్ధం.. రక్తపాతం.. లక్షల మందితో మారణహోమం. చివరికా రాజ్యం కాలి బూడిదవుతుంది... రాకుమారితో సహా! అహంకారంతో పాటు అధికారం, శక్తిసామర్థ్యాలున్నాయి కాబట్టి రాజ్యాన్ని కాల్చేశాడు వాడు. అహంకారం ఉన్నా శక్తిసామర్థ్యాలు లేవు కాబట్టి అమ్మాయిని కాల్చేశాడు వీడు.

* * *

ఆ మారణహోమానికైనా, ఈ అమ్మాయి మసి కావడానికైనా పునాది అహంకారం ఒక్కటే. నేను కోరుకున్నది నాకు దక్కాల్సిందే. నాకు దక్కకపోతే మరెవరికీ దక్కకూడదు. నేను పొందలేనిది మరెవరూ పొందేందుకు వీలుండకూడదు. నాకు సొంతం కాకపోతే ఇక భూమిపై ఉండేందుకే వీలులేదు.. లాంటి ధోరణి. ఇలాంటి స్వభావం, వ్యక్తిత్వలోపం రావడం వెనుక కారణాలను విశ్లేషిస్తే మన ఆధునిక జీవనశైలి, ఉరుకులూ, పరుగులే ప్రధానం అని తేలుతుంది.
నీ భార్యతో కాస్త కబుర్లు చెప్పు... టైం లేదు!
నీ పిల్లలతో కాసైపైనా గడుపు... టైం లేదు!
నీ కోసమైనా కాసేపు కేటాయించు... ఓ అర్థగంట వ్యాయామం చెయ్... టైం లేదు!
కనీసం సమయానికి తిండైనా తిను.. టైం లేదు!
మనకి టైం దొరికే సమయానికి.. భార్యతో గొడవలై విడాకుల దాకా వెళ్తుంది.
పిల్లల చదువు అటకెక్కుతుంది.. రెండు లవ్ ఎఫయిర్లూ.. మూడు యాసిడ్ దాడులతో జీవితం తగులబడుతుంది. ఆరోగ్యం కనుమరుగవుతుంది...
ఇంకెందుకయ్యా.. టైం...?

మొన్నటికి మొన్న స్నేహితురాలు సంధ్యారాణిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన యువకుడికి తన బాధ చెప్పుకునేందుకు మంచి స్నేహితులు ఉండివుంటే అంత ఘోరం జరిగి ఉండేది కాదేమో!

పొజెసివ్‌నెస్‌కి పరాకాష్ఠ!

ప్రేమించిన వాళ్ల పట్ల కొద్దిగా పొజెసివ్‌నెస్ ఉండడం సహజమే. కాని కొందరిలో ఇది శ్రుతి మించి అనేక అనుమానాలు, వేధింపులకూ దారితీస్తుంది. ఇలాంటివాళ్లను పారనాయిడ్ పర్సనాలిటీస్ అంటారు. ఎక్కడికి వెళ్లావు, ఎవరితో మాట్లాడుతున్నావు?, ఫలానా వాళ్లతో ఎందుకు మాట్లాడావు..? వాళ్లతో మాట్లాడొద్దు.. స్నేహం చేయొద్దు.. అంటూ పదే పదే అడుగుతుంటారు. విసిగిస్తుంటారు. ఆమె చుట్టూ హద్దులు గీసి, అవి దాటి వెళ్లొద్దంటారు. అప్పటివరకూ బాగున్న స్నేహం ఇక బీటలు వారడం మొదలవుతుంది. ఇక అతనితో పెళ్లేమో గానీ, స్నేహం కూడా చేయలేనని అనిపిస్తుందామెకు. అతని హద్దుల్లో ఒదిగివుండాలంటే కష్టమని భావిస్తుంది. అందుకే దూరం పెడుతుంది. దీనికితోడు ఆమె వైపు నుంచి రెచ్చగొట్టే ధోరణి ఏమైనా ఉండొచ్చు. రెచ్చగొట్టడం అంటే లైంగికంగా అని మాత్రమే కాదు. అతని ఇగోకి తగిలే విధంగా మాటలు అని ఉండొచ్చు. చేతలు ఉండొచ్చు.



అతని పొజెసివ్‌నెస్‌కి ఆమె రియాక్షన్ అది. అది తప్పేం కాదు. కాని పారనాయిడ్ స్వభావం ఉన్న అతనిలో కసి పెరుగుతుంది. తనని అవమానించిన ఆ అమ్మాయిని సర్వనాశనం చేయాలన్నంత కక్ష పెంచుకుంటాడు. మాటా మాటా పెరుగుతుంది. అది కాస్తా దాడుల దగ్గర ముగుస్తుంది.

ఎందుకింత ఆవేశం..?

పాతకాలంలో పొద్దున్నే లేచింది మొదలు సూర్యాస్తమయంతో పడుకునేవరకు చాలా సమయం ఉండేది. నలుగురూ కూర్చుని ముచ్చట్లు పెట్టుకునేవాళ్లు. విజయమే కాదు ఓటమి కూడా ఎదురవుతుందన్న స్పృహ ఉండేది. మాటా, ముచ్చట మాట్లాడుకోవడం వల్ల ఇతరుల జీవితానుభవాల నుంచి కూడా ఎంతో నేర్చుకునేవాళ్లు. ఏ పనైనా స్థిమితంగా ఆలోచించి, చేసేవాళ్లు. ఒక సమస్య వస్తే ఆత్మీయులందరూ కలిసి, చర్చించుకుని దాన్ని ఎదుర్కొనేవాళ్లు. సమస్య పరిష్కారం అయ్యేవరకు ఓపిగ్గా ఎదురుచూసేవాళ్లు. ఉరుకులు, పరుగులు లేవు కాబట్టి మానసికంగా ప్రశాంతమైన వాతావరణం ఉండేది.

ఇప్పుడు ఒక ప్రవాహంలో కొట్టుకుపోతున్నాం. ఇలా కొట్టుకుపోయేటప్పుడు స్థిమితం తగ్గుతుంది. ప్రశాంతంగా నడిస్తే తట్టుకుని కింద పడరు. హడావుడిగా, వేగంగా వెళ్తే ఏదో ఒకటి తట్టుకుని కింద పడతారు. కొంచెం వేగం తగ్గిస్తే తట్టుకుని పడకుండా ఉంటాం. కాని వేగం తగ్గించే ఆలోచనే మనకు ఉండదు. అస్తమానం పరుగులే. అవతలివాళ్లతో మాట్లాడడానికి మాత్రమే కాదు.. స్థిమితంగా కూర్చుని తినేందుకు కూడా మన దగ్గర టైం లేదు.

ఈ పరుగుల్లో.. ఈ వేగంలో.. కూర్చుని ఆలోచించే టైం లేదు. పిల్లలకు మంచీ చెడూ చెప్పే పెద్దవాళ్లు లేరు. మనతో పాటు పరుగులు తీయడం వాళ్లకూ అలవాటైపోయింది. అన్నీ క్షణాల్లో జరిగిపోవాల్సిందే. సహనం లేశమాత్రమైనా ఉండదు.

కోపం వర్జయేత్!

ఏ మత సిద్ధాంతాలను చూసినా, ఆధ్యాత్మిక బోధనలు చూసినా ముందుగా చెప్పేది కోపాన్ని వదిలేయమని. చివరికి సైన్సు కూడా కోపం తగ్గించుకోమనే చెప్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే కోపం తగ్గాలనే సూచిస్తుంది. కానీ తన కోపమే తన శత్రువు అని చెప్పే కథలూ, పురాణాలూ చదివే పిల్లలేరీ?!

దేనిపైనా వ్యామోహం పెంచుకోవద్దనీ, భవబంధాలను వదిలేయడానికి సిద్ధపడినప్పుడే ఆనందమనే మోక్షం సిద్ధిస్తుందంటాయి ఆధ్యాత్మిక సిద్ధాంతాలు. అంటే అటాచ్‌మెంట్ (బంధాలు) పెంచుకోవద్దనీ, ఒకవేళ పెంచుకున్నా అవసరాన్ని బట్టి వాటిని వదిలేయడానికి (డిటాచ్‌మెంట్) సిద్ధంగా ఉండాలనీ చెప్తాయి. పొజెసివ్‌నెస్ అనర్థమని బోధిస్తాయి. ఇవన్నీ తెలియాలంటే వాటిని బోధించే పెద్దవాళ్లు ఇంట్లో ఉండాలి. కానీ ఇప్పుడా వాతావరణమే లేదాయె. ప్రతి ఒక్కరూ ఇండిపెండెంట్ అయ్యారు. వాళ్లకు మాత్రమే పరిమితమైన పరిధి గీసుకున్నారు. పంచుకోవడానికి, చెప్పుకోవడానికి ఎవరూ లేరు. సమాజం విచ్ఛిన్నం అయింది. దాంతో భావోద్వేగాలు కమ్మేసి, జంతువు అయిపోతాడు. అందుకే కోపం తగ్గించుకుని, కాస్త సమయం మిగుల్చుకోండి.

...✍ రచన ముడుంబై

గతంలో ఒక్కసారి తాగి కనిపిస్తే తాగుబోతు అనేవారు. ఇప్పుడు తాగనివాడు అనాగరికుడంటే అతిశయోక్తి కాదు. మద్యం తీసుకోవడానికి అంతలా యాక్సెప్టెన్సీ పెరిగిపోయింది. అప్పుడు దాని జోలికి వెళ్లేవారు కాదు. ఇప్పుడు వారంలో ఒకసారైనా సాధారణం అయిపోయింది. అదేవిధంగా అప్పట్లో పెళ్లికి ముందు సెక్స్ అనేది పాపంగా, క్షమించరాని నేరంగా ఉండేది. ఇప్పుడవి అతి సాధారణం అయ్యాయి. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఇల్లు వదిలి, తమ పరిధిని విస్తరించుకోవడంతో పురుషులకు సంబంధాలకు అవకాశాలు ఎక్కువ అయ్యాయి. ఈ క్రమంలో తమ స్వభావం ఎలాంటిదైనా, పరిస్థితుల వల్ల అవతలివారి చేత ట్రాప్ అయ్యే అవకాశం పెరిగింది. ఇంట్లో తమ కష్టసుఖాలు పంచుకునేవాళ్లు కరువవడంతో చాలా సులువుగా బయటివారి చేతిలో పడుతున్నారు. ఆడవాళ్లు, మగవాళ్లు కలిసి పనిచేసే క్రమంలో ఇంటరాక్షన్స్ పెరుగుతున్నాయి. 15-30 ఏళ్ల మధ్య వయసువారిలో సెక్స్ అనేది చాలా శక్తివంతమైన వెపన్. దాంతో చివరికి మహిళలే బలిపశువులవుతున్నారు.



ఏం చేయాలి?

చిన్నప్పటి నుంచే పిల్లలకు ఓటమిని తట్టుకునే శక్తిని అలవరచాలి. తాను కావాలనుకున్నవి అన్నీ దొరికేందుకు ఆస్కారం ఉండదని తెలుసుకునేలా చేయాలి. పిల్లలు అడిగిందల్లా కొనివ్వడం మానుకోవాలి. చాక్లెట్లడిగితే రెండు ఇచ్చి, ఇక మూడోది దొరికే ప్రసక్తే లేదని చెప్పాలి. అదేవిధంగా తనవి అనుకున్నవాటిపై డిటాచ్‌మెంట్ ఉండేలా నేర్పించాలి. ఉదాహరణకు ఈ బొమ్మ ఇప్పటివరకు నీదగ్గర ఉంది. కానీ ఇప్పుడు వాడికి ఇవ్వు. నువ్వు ఇప్పటివరకు ఆడుకున్నావు కదా. ఇప్పుడు వాడికి ఇవ్వాల్సిందే. వాడూ ఆడుకోవాలి కదా అని చెప్పాలి. అప్పటి వరకు ఆ బొమ్మ తనది. తనతో ఒక బంధం ఉంది. ఇప్పుడు అవసరమైతే దానితో ఉన్న బంధాన్ని వదులుకోవాలి. మరొకరికి ఇవ్వాలి... అంటే దాంతో డిటాచ్డ్‌గా ఉండడం అలవడుతుంది.

- నాగరికతలో వస్తున్న మార్పును ఆపలేం. కాని ప్రవాహంలో కొట్టుకుపోకుండా నియంత్రించాలి. ఆ ప్రవాహంలో మానవత్వాలను కూడా తీసుకురావాలి.
- పిల్లల్లో ఓపిక, సహనం పెంచాలి. టాలరేట్ చేయగల సామర్థ్యాన్ని అలవరచాలి. కమ్యూనికేట్ చేయడం నేర్పాలి.



- అవతలి వాళ్లు పదే పదే హద్దుల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నప్పుడు, ఎక్కువ పొజెసివ్‌గా అనిపిస్తున్నప్పుడు ఆడపిల్లలు జాగ్రత్తపడాలి. విషయాన్ని పోస్ట్‌పోన్ చేయొద్దు. కుటుంబ సభ్యులతో మాట్లాడాలి. అబ్బాయి కుటుంబంతో కూడా మాట్లాడాలి. మాట్లాడే మూడోవ్యక్తి కూడా రెచ్చగొట్టే ధోరణిలో కాకుండా వారికి అర్థమయ్యేలా కౌన్సిల్ చేయాలి.
- తల్లిదండ్రులు పిల్లలతో తగినంత సమయం వెచ్చించడం అవసరం.
- అలవాట్లు. ఆల్కహాల్ తీసుకున్నప్పుడు ధ్యాసలో ఉండరు. రేషనల్ థింకింగ్ (విచక్షణ) ఉండదు. కాబట్టి ఈ అలవాట్లకు దూరంగా ఉంచాలి.
- ఉద్వేగపూరితమైన పని చేయడానికి ముందు ఎమోషనల్‌గా చార్జ్ అవుతారు. బీపీ పెరుగుతుంది. హార్మోన్ల స్థాయిలో మార్పులు వస్తాయి. భావోద్వేగ హార్మోన్ల స్థాయి పెరుగుతుంది. కార్టిసాల్ ఎక్కువగా యాక్టివేట్ అవుతుంది.
- అమిగ్డలా ఎక్కువగా రియాక్ట్ అవుతుంది. అమిగ్డలా భావోద్వేగాల కేంద్రం. కంట్రోల్ చేసుకోవాలనే సిగ్నల్స్ ఇస్తుంది గానీ హార్మోన్ల చైతన్యస్థాయి ఎక్కువ కావడంతో వినిపించుకోరు.



డాక్టర్ ఎం.ఎస్. రెడ్డి
సీనియర్ సైకియాట్రిస్ట్
డైరెక్టర్, ఆశ హాస్పిటల్స్
హైదరాబాద్

మొబైల్‌తో గుండెకు చేటు!?



ఈరోజుల్లో సెల్‌ఫోన్‌తో మనకు విడదీయరాని సంబంధం ఏర్పడిపోయింది. చేతిలో సెల్ లేకపోతే చేయి విరిగినట్టే ఉంటుంది. కాని ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌లో గడిపితే అనేక రకాలుగా హానికర ప్రభావాలుంటాయని ఎప్పటినుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు వైద్యరంగ నిపుణులు. మొబైల్ ఫోన్ నుంచి విడుదలయ్యే విద్యుదయస్కాంత తరంగాలు కార్సినోజెనిక్ ప్రభావాన్ని అంటే క్యాన్సర్ కలిగించే లక్షణాన్ని కలిగివుంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్తూనే ఉంది. సెల్‌ఫోన్ల నుంచి ఉద్గారం అయ్యే శక్తి ఆక్సిజన్ ఫ్రీ రాడికల్స్ ఏర్పడడానికి కారణమవుతుంది. ఇది వివిధ రకాల జబ్బులు, తొందరగా వయసు మీద పడడం లాంటి వాటికి దారి తీస్తుంది.

ఇకపోతే ఇటీవలి అధ్యయనాలు సెల్‌ఫోన్ వల్ల గుండెకు కూడా హాని కలుగుతుందని హెచ్చరిస్తున్నాయి. ఒక్క సెల్‌ఫోన్ రింగ్ కూడా 8 మి.మీ.హెచ్‌జీ రక్తపోటును పెంచుతుందని అమెరికన్ సొసైటీ ఆఫ్ హైపర్‌టెన్షన్ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలం సెల్‌ఫోన్ వాడేవారిలో ఒక నిమిషం పాటు మాట్లాడే కాల్ వల్ల కూడా గుండె స్పందన రేటు పెరుగుతుందట. మొబైల్ నుంచి వచ్చే రేడియేషన్ రక్తకణాల నుంచి హిమోగ్లోబిన్ లీక్ అయ్యేందుకు దోహదం చేస్తుంది. అయితే గుండెకు ఇది ఏ మేరకు హాని కలిగిస్తుందనే అంశంలో స్పష్టమైన అధ్యయనాలు జరగాల్సి ఉంది.

ఏది ఏమైనా సెల్‌ఫోన్‌ను వీలైనంతవరకు వాడకుండా ఉండడమే మేలు. కనీసం 10 మి.మీ. దూరంలో ఉంచాలి. డైరెక్ట్‌గా మాట్లాడే బదులుగా ఇయర్ ఫోన్లు, స్పీకర్‌లో మాట్లాడడం మేలని సూచిస్తున్నారు నిపుణులు.

బరువును మెదడు గుర్తిస్తుంది!?

శరీర బరువు ఎంత పెరుగుతుందనే విషయాన్ని మెదడు గుర్తిస్తుందని గుటెన్‌బర్గ్ యూనివర్సిటి శాస్త్రవేత్తలు గుర్తించారు. లేచి నిలబడిన ప్రతి సారీ శరీరపు బరువును మెదడు గుర్తిస్తుంది. బరువు పెరుగుతున్నట్టు గమనించగానే మెదడు తనంతట తానే ఆహారం తక్కువ తీసుకోవాల్సిందిగా సంకేతాలు పంపుతుంది. ఫలితంగా తీసుకునే ఆహారం మోతాదు తగ్గిపోతుంది. ఇలా బరువు అదుపులో పెట్టుకునే మెకానిజం శరీరానికి సహజంగానే ఉంటుందట. అయితే ఎక్కువ సమయం పాటు కూర్చుని గడిపే వారి మెదడుకు ఈ సామర్థ్యం తగ్గిపోతుందని ఈ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల వారి మెదడు పెరుగుతున్న బరువును గుర్తించడంలో విఫలమవడం వల్ల బరువు పెరిగిపోతారని వీరి అధ్యయనం వెల్లడి చేస్తుంది. వీరు ఈ ప్రయోగంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు చెబుతున్న దాన్ని బట్టి ''ఎక్కువ సమయం పాటు కూర్చుని గడిపే వారిలో ఇంటర్నల్ బాడీ స్కేల్స్ శరీర బరువును గుర్తించడంలో పొరబడి అసలు బరువు కంటే తక్కువగా బరువును అంచనా వేస్తాయి. ఫలితంగా తీసుకునే ఆహారం మీద అదుపుకోల్పోతారు. అందువల్ల ఆహారం ఎక్కువగా తీసుకోవడంతో బరువుపెరిగిపోతారు' అని వివరించారు. ఈ ప్రయోగ వివరాలను నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో ప్రచురించారు.



దంత చికిత్సలో కొత్త పుంతలు



దంత చికిత్సలో మూలకణాలను ఉపయోగించి దంతాల్లో దంతకణజాలాలను సహజంగా ఏర్పాటు చెయ్యవచ్చు అని అంటున్నారు బ్రిటన్‌కు చెందిన శాస్త్రవేత్తలు. వారి ప్రయోగాలను అనుసరించి దంతాల్లో వాటంతటవే చికిత్స చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు అని నిరూపించారు. లండన్‌లోని కింగ్స్ కాలేజికి చెందిన శాస్త్రవేత్తలు క్లినికల్ ట్రయల్స్‌లో ఉన్న అల్జీమర్స్ మందులో చాలా తక్కువ మొత్తంలో ఉండే టిడ్‌గ్లుసిబ్ అనే పదార్థానికి దంత కణజాలమైన డెంటిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నట్టు గుర్తించారు. ఈ డెంటిన్ దంతాల్లోని ఎనామిల్ కింది పొరలో ఉంటుంది. ఇదే దంతాన్ని రిపేర్ చేస్తుంది.

బయోడీగ్రేడబుల్ సామర్థ్యం కలిగిన స్పాంజ్‌ను ఈ మందులో నానబెట్టి దాన్ని ఎలుక దంతంలో రంధ్రం ఉన్న ప్రదేశంలో మూలకణాలు ఉన్న చోట ఉంచారు. కొన్ని వారాల్లో ఆ భాగంలో డెంటిన్ తిరిగి రూపొందడాన్ని గమనించారు. కొన్ని వారాల్లో ఈ ప్రక్రియ పూర్తయి పూర్తి దంతం ఏర్పడింది. ఈ ప్రయోగం మనుషుల్లో కూడా విజయవంతమైతే ఇక దంతాల్లో ఏర్పడే రంధ్రాలకు చికిత్స మరింత సమర్థవంతంగా ఉంటుంది.

వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే..

ఇన్‌ఫెక్షన్లు, వాతావరణంలోని రకరకాల హానికర పదార్థాల నుంచి రక్షణగా నిలుస్తుంది మన శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థ. దీన్నే ఇమ్యూనిటీ అంటాం. వ్యాధినిరోధక చర్యలు ఎక్కువగా జరిగినా, జరగాల్సినంత లేకపోయినా సమస్యే. వీటి మధ్య బ్యాలెన్స్ ఉండడం అవసరం. ఇమ్యూనిటీని పెంచడంలో మనం తినే ఆహారం, వ్యాయామం ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే వీటి మీద దృష్టి పెట్టడం అవసరం.

- **యాంటి ఆక్సిడెంట్స్ :** ఇమ్యూనిటీని బ్యాలెన్స్ చేయడంలో యాంటి ఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్ బారి నుంచి కాపాడుతాయి. వ్యాధి నిరోధక వ్యవస్థ తగిన మోతాదులో పనిచేసేలా చేస్తాయి.
- **లిపిడ్స్ :** వ్యాధినిరోధక వ్యవస్థ సరిగ్గా పనిచేయడంలో కొవ్వు ఆమ్లాలు కూడా సహాయపడుతాయి. మనం తీసుకునే ఆహారాన్ని బట్టి వ్యాధినిరోధక కణాల్లోని కొవ్వు ఆమ్లాల మోతాదులు మార్పు చెందుతాయి. ముఖ్యమైన ప్రొటీన్లు, కొవ్వు ఆమ్లాలు, శక్తి తగ్గితే పోషకాహార లేమి, తద్వారా వ్యాధినిరోధక లోపం ఏర్పడుతుంది. ఫలితంగా ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువ. అందుకే కొవ్వులు (లిపిడ్స్), ప్రొటీన్లు ఉన్న పోషకాహారాన్ని తీసుకోవాలి.





- **వ్యాయామం :** ఏ రకమైన వ్యాయామం, ఎంత సమయం చేస్తున్నామనే దాన్ని బట్టి దాని వల్ల కలిగే లాభం ఉంటుంది. సాధారణంగా మధ్యస్థంగా చేసే వ్యాయామం వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుందని అనేక పరిశోధనలు రుజువుచేశాయి.
- స్ట్రెస్ : మానసిక ఒత్తిడి ఇమ్యూనిటీపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కాబట్టి ఒత్తిడి తగ్గించుకుని ఎంత రిలాక్స్‌డ్‌గా ఉంటే ఇమ్యూనిటీ అంత బలంగా ఉంటుంది.

అవయవమార్పిడిలో కొత్త ఆశలు!

అవయవ మార్పిడి గురించి ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ అవసరమైనంత మేర అవయవాల దాతలు అందుబాటులో ఉండడం లేదు. తద్వారా అకాల మరణాలు పెరుగుతున్నాయి. దాదాపుగా 1లక్షా 16 వేల మంది పేషెంట్లు అవయవ మార్పిడి కోసం రిజిస్టర్ చేయించుకొని ఉన్నారు. ఈ నేపథ్యంలో అవయవమార్పిడిలో కొత్త ఆశలు కలిగిస్తున్నాయి ఇటీవలి పరిశోధనలు. పంది నుంచి అవయవాలను తీసుకుని మార్పిడి చేసే అవకాశం ఉందనే ఆలోచన రేకెత్తిస్తున్నాయి. కొన్ని జన్యుపరమైన మార్పులు కలిగించిన తరువాత పంది శరీర కణజాలాలను మానవ శరీరానికి అనువుగా రూపొందించవచ్చు. ఈ దిశగా వేసిన తొలి అడుగే పిగ్లెట్స్‌ను రూపొందించడం. ఇలా జన్యుమార్పులతో కొత్త పిగ్లెట్స్ (పంది పిల్లలను) తయారుచేశారు శాస్త్రజ్ఞులు. క్రిస్పర్(సీఆర్ఐఎస్‌పీఆర్) అనే జెనెటిక్ టూల్‌ను ఉపయోగించి పిగ్లెట్లను రూపొందించారు.

ఇలా జన్యుపరమైన మార్పులతో రూపొందించిన పంది నుంచి సేకరించిన కణజాలాలు మానవ శరీరానికి హాని చేయవు. అందువల్ల ఈ పరిశోధన గ్జినో ట్రాన్స్‌ప్లాంటేషన్ దిశగా ఆశలు రేకెత్తిస్తున్నది. అంటే వేర్వేరు జాతులకు చెందిన జీవుల మధ్య అవయవ మార్పిడికి బాటలు వేస్తున్నది. పంది నుంచి తీసుకున్న అవయవాలను మనుషులకు మార్పిడి చేసే వీలు కలుగుతుందన్న వాదనకు ఈ పరిశోధన బలం చేకూరుస్తున్నది.


పంది శరీరం కణం మానవ శరీరంలో చేరితే ప్రమాదకర వైరస్‌ల దాడికి కారణం కావొచ్చు. ఇలాంటి అవకాశం లేకుండా ఇందుకు కారణమయ్యే దాదాపు 2 డజన్ల కాపీల పంది జన్యువులను నిర్మూలించారు. ఈ జన్యువులు లేని పంది పిల్లలు ఇప్పుడు రూపొందాయి. వీటిని ఈ - జెనెసిస్ కంపెనీ రూపొందించిది.

ఈ పరిశోధనలు మరింత ముందంజ వేస్తే త్వరలోనే అవయవ మార్పిడి కోసం ఇన్ని అగచాట్లు పడనవసరం ఉండదు. పందుల నుంచి అవయవ మార్పిడి సాధ్యం కావొచ్చు. ఈ దిశగా మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది.

నమస్తే తెలంగాణ
శాస్త్ర
[హైదరాబాద్]
మంగళవారం 2 జనవరి 2018

ఎండలోనూ ఎంచక్కా..

ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ల హవా నడుస్తున్నది. అందుకు తగ్గట్టే మార్కెట్‌లోకి కళ్లు జిగేల్ అనిపించే డిస్‌ప్లేలతో కూడిన రకరకాల స్మార్ట్‌ఫోన్లు వచ్చేస్తున్నాయి. సమస్యంతా వీటి లైటింగ్‌తోనే. ఆ సమస్యలను అధిగమించేందుకే ఈ కొత్త టెక్నాలజీ.



స్మార్ట్‌ఫోన్ల డిస్‌ప్లేలు మామూలు లైటింగ్‌లో బాగా కనిపిస్తాయి. స్క్రీన్‌పై ఉన్న బొమ్మనైనా, టెక్స్ట్ అయినా క్లియర్‌గా చదువవచ్చు. కానీ కాస్త ఎండ ఎక్కువైందంటే చాలు. అది ఎంత పెద్ద డిస్‌ప్లే అయినా, ఎంత కలర్‌ఫుల్ డిస్‌ప్లే అయినా చూడలేం. కారణం స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌మీద ఉన్న కోటింగ్.. కాంతిని యూజర్ కళ్లమీదకి రిఫ్లెక్ట్ చేయడమే. ఆ సమస్యను అధిగమించేందుకు మోత్ ఐ ఫిల్మ్ అనే కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు సెంట్రల్ ఫ్లోరిడా యూనివర్సిటీ పరిశోధకులు. ఈ టెక్నాలజీతో సాధారణ పొడి వాతావరణంలో స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌పై కనిపించే సమాచారాన్ని చదవడం పదిరెట్లు ఎక్కువ అనుకూలంగా ఉంటుందట. ప్రత్యక్ష సూర్యకాంతిలో అది ఐదు రెట్లు ఎక్కువగా ఉంటుందని పరిశోధకుల బృందంలో ఒకరైన షింట్‌సన్ వు చెబుతున్నారు. మామూలుగా చీకట్లో స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే ఆన్ చేయగానే.. చుట్టూ పురుగులు చేరిపోతాయి. యూజర్‌ను ముప్పు తిప్పలు పెడుతుంటాయి. స్మార్ట్‌ఫోన్‌కు ఈ కోటింగ్ వేయించడం వల్ల అలాంటి కీటకాలను దూరంగా తరమవచ్చు. అవసరమైనప్పుడు బ్రైట్‌నెస్‌ను ఎక్కువ చేయడం, అవసరం లేనప్పుడు తక్కువ చేసుకోవడం వంటి చర్యలతో ఫోన్ బ్యాటరీ కూడా ప్రభావితమవుతుంది. అయితే మోత్ ఐ కోటింగ్ ద్వారా అలాంటి ఇబ్బందులు తప్పుతాయంటున్నారు పరిశోధకులు. ఈ కోటింగ్ కేవలం స్మార్ట్‌ఫోన్లకు మాత్రమేకాదు టాబ్లెట్స్, టీవీలకు కూడా వేయించొచ్చట. ఈ పరిశోధనను మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు పరిశోధకులు.



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ

కృత్రిమ మేధ విశ్వరూపం

మనిషి మేధస్సులోంచి పుట్టిన కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ–ఏఐ)లో విప్లవాత్మక ప్రగతికి రంగం సిద్ధమైంది. 2017 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ ఎఐ'గా నిపుణులు అభివర్ణించారు. 'మరులు గొలిపే మరబొమ్మల శకం' మనకెంతో దూరంలో లేదు. ఆ అద్భుత సౌకర్యాలను అందరం ఇక ఆస్వాదించడమే ఇక తరువాయి.



'అత్యంత తెలివైన మరబొమ్మల' (స్మార్టెస్ట్ మెషీన్స్) నైపుణ్యం మనకు చూడతరం కాదు. బుద్ధిజీవులైన మానవులకు ప్రాణశక్తి ఎలాగో.. యంత్రాలకు 'స్వయంచాలక వ్యవస్థ' (ఆటోమెటిక్ సిస్టమ్) అలాంటిదే. మనుషుల ప్రమేయం లేకుండా స్మార్ట్ (తెలివైన) యంత్రాలు, పరికరాలను నిర్దుష్ట లక్ష్యంతో నిరంతరం పనిచేయించే ఒక అనూహ్య ఎలక్ట్రాన్ల శక్తి అది. మామూలు మరకు–తెలివైన మరకు ఎంత తేడా అంటే, ప్రాణం లేని గుట్టకు– జీవానికి ఉన్నంత. ఒక మామూలు యంత్రానికి 'స్వీయచలన శక్తి'ని ఇవ్వడానికి మూలం 'కృత్రిమ జ్ఞానమే'. ఆ మరబొమ్మలు, పరికరాలకు ప్రాణం ఒక్కటే లేకపోవచ్చు. కానీ, జీవశక్తితో అలరారుతున్న మానవాళిని మించిన 'మేధో సంపత్తి'ని అవి ప్రోది చేసుకుంటున్న వైనం అత్యంతాశ్చర్యకరం.

ఈ రకమైన ఆటోమేటిక్ వ్యవస్థలు ఇప్పటికే కొన్ని రంగాలలో విజయవంతంగా పనిచేస్తుండగా, మరి కొన్నిట వినూత్న రీతిలో రానున్న కాలంలో రంగప్రవేశం చేయడానికి సిద్ధమవుతున్నై. తారాస్థాయికి చేరనున్న మేధోయంత్రాల విప్లవాత్మక ప్రగతిని మరి కొన్నేళ్లలోనే మనమంతా చూడబోతున్నాం. దీనికి సంకేతంగానే అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇప్పటికే కొన్ని లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులను సమకూర్చుకున్నై. 2020 కల్లా ఊహించని రీతిలో 'స్మార్టెస్ట్ మెషీన్స్' ప్రజలకు సేవలను అందించనున్నాయి. ఇక రానున్న దశాబ్దాల కాలమైతే అత్యంత తెలివైన మేధోయంత్రాల కొత్త శకానికి పరాకాష్ఠ కాగలదు.

అతి తొందరలోనే 'మేధోయంత్రాల యుగాన్నే' మనం చూడబోతున్నట్లు నిపుణులు భరోసా ఇస్తున్నారు. ఇప్పటికే అంతా ఆన్‌లైన్ విధానాలు, ఆటోమేటిక్ నైపుణ్యాలు వచ్చేసినై. ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని రంగాల్లోనూ ఎక్కడ, ఏ ఇంట, ఏ కార్యాలయంలో, ఎవరి చేతిలో చూసినా సున్నితమైన స్మార్ట్‌ఫోన్లు, సుకుమారమైన పరికరాలు, వస్తువులు, తెలివైన మెషీన్లు, రోబోలే దర్శనమిస్తున్నాయి.

నిజంగానే వాటిది మరులు గొలిపే రూపలావణ్యం. పనితనంలో అసాధారణ వేగం, అనూహ్య నాణ్యత. రానున్న 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' కాలమైతే ఎఐ శక్తికి ఒక దేదీప్యమాన యుగం. అప్పుడు స్మార్ట్–స్మార్టెస్ట్ వస్తువులన్నీ చాలా తెలివిగా తమంతట తాము సమాచారాలను చేరవేసుకుంటూ మనుషులకు కావలసిన పనులన్నీ నిర్దుష్ట వ్యవధుల్లో పూర్తి చేస్తుండటం నమ్మశక్యం కాని వాస్తవం. ఇది కలా, నిజమా! మనది భూలోకమేనా? మనిషే ఇంతటి మహోన్నత జ్ఞానావిష్కరణకు కారణమైనాడా? వంటి ప్రశ్నలు ముప్పిరిగొనే వేళ... మనమో లేక మన తదుపరి తరానిదో ఎంత అదృష్టమో కదా. అ ఉన్నతమైన జీవనస్థితి 'ఎంత త్వరగా వస్తే అంత బావుండు' అనిపిస్తుంటుంది కదూ!

మరకు, మేధోమరకు మధ్య..

కృత్రిమ జ్ఞానంలో శాస్త్రవేత్తలు ఇప్పటికే తొలి అడుగులు వేశారు. అవి సాధిస్తున్న అనూహ్య ఫలితాల స్ఫూర్తితోనే ఇప్పుడు మలి అడుగులకు వారు సిద్ధమయ్యారు. 'యంత్రం' (మర) అంటే నిర్దేశించిన పనిని మనుషుల ప్రమేయంతోనే పూర్తి చేసేది. 'యాంత్రిక శక్తి' (మెకానికల్ పవర్) దీనికి పట్టుగొమ్మ. కానీ, 'జ్ఞానయంత్రం' (మేధోమర) అలా కాదు. మనిషి నియంత్రణతో పనిలేకుండా తనదైన 'సొంత బుద్ధి'ని ఉపయోగిస్తుంది. అప్పజెప్పిన పనులన్నీ పద్ధతి ప్రకారం, అనుకున్న సమయానికి ఆటోమేటిక్‌గా పూర్తవుతై. మామూలు యంత్రానికి లేనిది, జ్ఞానయంత్రానికి ఉన్నదీ ఏమిటంటే ఈ 'కృత్రిమ జ్ఞానమే'. మనుషుల్లో వివిధ స్థాయి తెలివితేటలు గలవారు ఉన్నట్టే మేధోమరల్లోనూ పలు రకాలు ఉంటున్నై.

ఎటిఎం, వాషింగ్, కాఫీ తయారీ వంటి మెషీన్ల నుంచి స్మార్ట్, ఐ–ఫోన్ల దాకా ఇప్పుడు మనం వాటికి చెందిన తొలి తరం ప్రగతిని అనుభవిస్తున్నాం. సాధారణ వాషింగ్ మెషీన్‌లో బట్టలు ఉతికే సౌకర్యం ఒక్కటే ఉంటే, ఇప్పటి ఆటోమేటిక్ మెషీన్లలో నీళ్లు తీసుకోవడం నుంచి వస్త్రాలు ఆరబెట్టడం దాకా అన్ని పనులూ అవే అంతర్గతంగా చేసుకుంటూ పోతై. మరోవైపు డ్రెస్‌లను ఉతకడమేకాక చక్కగా ఇస్త్రీ (ఐరన్) చేసి మడత పెట్టి, వెలుపలకు తెచ్చే సౌకర్యం కూడా కొన్ని అత్యాధునాతన వాషింగ్ మెషీన్లలో త్వరలో వస్తున్నది. భారతీయ రైళ్లలో ఆటోమేటిక్ తలుపులను ప్రవేశపెట్టనున్నారు.

తెలివైన అన్ని సాంకేతికతలకు తల్లి వంటిది 'కృత్రిమ మేధ'. ఇప్పుడు మొత్తం ప్రపంచం 'తెలివైన కంప్యూటింగ్ పరికరాల'తో సుమారు 300 కోట్ల మంది చేతులలో వ్యవస్థీకృతమైంది. 1950లలో కంప్యూటింగ్ ఎలాగైతే ప్రారంభదశలో ఉండిందో ఇవాళ ఎఐ రంగం ఆ స్థాయికి చేరినట్లు నిపుణులు అంటున్నారు. 'ఇదంతా ఎందుకంటే, కేవలం మన జీవన కార్యకలాపాలలో మరింత నాణ్యతను, వేగాన్ని సాధించడం కోసమే' అని వారి భావన. భవిష్యత్తులో వ్యాధుల నిర్ధారణ, నేరాల పరిశోధన వంటివాటిలో ఇదివరకటి కంటే వేగం, నాణ్యత పెరుగుతాయని వారు అంటున్నారు. జీవన ప్రమాణాలలో ఒకనాటికి, నేటికీ వచ్చిన సంచలన మార్పులే ఇందుకు ఉదాహరణ.

మనమా!... మరలా?



మరో ఐదారు దశాబ్దాలలో ఎఐ ఎంతగా విస్తరించనుందంటే, 'అది మనిషి ఉనికిని, మానవీయ సంబంధాలను, ప్రాకృతిక నియమాలను ప్రమాదంలో పడేస్తుందా' అన్న అనుమానాలను పుట్టించేంతగా! అప్పటికి కృత్రిమమేధ అంత తీవ్రంగా శ్రుతి మించుతుందా అంటే 'అవునని' అంటున్న ప్రముఖులు పలువురు లేకపోలేదు. మానసిక సహజ ప్రవృత్తి, విలువలు వంటివీ తెరపైకి వస్తున్నయి. ఈ నైతిక సవాళ్లు సామాజిక శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తున్నయి. 'టర్మినేటర్' (సినిమా)ను పోలిన విధ్వంసక మహామరలు వస్తే మనుషుల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకం.

అనేక సైన్స్ ఫిక్షన్ కథనాలు నిజరూపంలోకి వచ్చినా ఆశ్చర్యం లేదని నిపుణులు భయాందోళనలు చెందుతున్నారు. అలాంటి వారిలో స్పేస్ ఎక్స్ సిఇవో ఎలోన్ మస్క్, ప్రఖ్యాత భౌతిక–ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్, మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిగ్ గేట్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధులూ ఉండడం గమనార్హం. కాగా, ఇదే సమయంలో ఇంకోవైపు రానున్న 'కృత్రిమమేధ విప్లవం' వల్ల ఒకనాటి పారిశ్రామిక విప్లవం కంటే అత్యధిక శాతం మేర మానవీయ వృత్తి, ఉద్యోగదాయక నష్టాలు సంభవించడం ఖాయమని కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు. ఏదైతేనేం, మనమా...మరలా? అన్న ప్రశ్న వచ్చినపుడు అవి మనకు సహాయకారిగానే ఉండాలె తప్ప ప్రత్యామ్నాయం కాకూడదన్నది ప్రజల అభిప్రాయం.

లక్షల రెట్లు అధిక వేగం

మరో 20 ఏళ్లలోపే ఎయిర్‌లైన్ రిజర్వేషన్ వ్యవస్థలు, బ్యాంక్ ఎటిఎంలు, చంద్రునిపై మానవులు కాలిడడం వంటివన్నీ కంప్యూటర్లు, కృత్రిమ మేధోయంత్రాల సహాయంతోనే పూర్తవుతాయని నిపుణుల అంచనా. వైద్య, రక్షణ, రోదసి వంటి రంగాలలోనూ అతి త్వరలో రాబోయే 'స్మార్టెస్ట్ మెషీన్ల' నైపుణ్యాలు మానవశక్తిని కొన్ని వందల రెట్లు మించిపోతాయనీ అంటున్నారు. 'గణాంక విషయాలలో అయితే దాని వేగం మనిషికంటే కొన్ని లక్షల రెట్లు అధికం. మనుషుల మాదిరిగా వీటికి అలసట అన్నదే ఉండదు' అనీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

'డ్రైవర్లు లేకుండానే నడిచే ట్రక్కులు' యూరప్‌ను త్వరలో ఏలబోతున్నాయనడానికి చిహ్నంగా నెదర్లాండ్‌లోని డచ్ ప్రభుత్వం ఇప్పటికే సదరు వాహనాల టెస్ట్ డ్రైవ్‌ను పూర్తి చేసింది. అమెరికాకు చెందిన ఊబర్ కంపెనీ అయితే ఇటీవలే 'ఆట్టో' సెల్ఫ్ డ్రైవింగ్ వాహనాల కోసం సుమారు 680 మిలియన్ యుఎస్ డాలర్లను వెచ్చించింది. దాదాపు మరో 8 ఏళ్లలోనే ఆయా దేశాలలో రోడ్డుమీది ట్రక్కులలో మూడొంతుల వాహనాలు డ్రైవర్లు లేకుండానే తిరగబోతున్నట్టు నిపుణుల అంచనా. ఇక, రాబోయే 15 ఏళ్లలో ఫ్యూయల్ ఫిల్లింగ్ స్టేషన్లు, ఇతరేతర కంపెనీలలో మానవ ప్రత్యక్ష ఉద్యోగ సేవలు దాదాపు నిలిచిపోయి, ఆ స్థానాలను 'మేధోమరలు' ఆక్రమిస్తాయి. ఐతే, ఈ రకమైన మార్పు ఏ ఒక్క సంస్థకో, వాహనానికో, ప్రాంతానికో పరిమితం కాదన్నది ఇక్కడ అసలు విషయం.

సహజ జ్ఞానమే చిన్నబోయేలా..!

కృత్రిమ జ్ఞానానికి మూలం మనిషిలోని సహజ జ్ఞానమే. ఇవాళ ఎఐ పరిధి తనను సృష్టించిన మానవ సహజ జ్ఞానాన్నే మించిపోయేలా ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన గుండె, శ్వాసకోశాలు వంటి శరీర సహజ అవయవాల మాదిరిగా రాబోయే అత్యంత తెలివైన కృత్రిమ మేధోమరల సేవలూ ఎంతో విలువైనవి కాగలవని వారు అంటున్నారు. మనిషి బుద్ధి కొన్ని విషయాలు, కొంతమేరకే పరిమితం. కానీ, అది సృష్టించిన కృత్రిమ జ్ఞానం (ప్రతిసృష్టి) అలా కాదు.

ఎఐ నిర్దేశించుకున్న లక్ష్యాలలో తార్కికత (రీజనింగ్), జ్ఞానం, ప్రణాళిక, అభ్యాసం, సమాచారం, అవగాహన, ఒక చోటు నుంచి మరో చోటుకు కదిలే సామర్థ్యం, వస్తువుల మార్పిడితోసహా లోకజ్ఞానం వంటి విస్తృత అంశాలూ ఉన్నై. గణాంక విధానాలు, కంప్యూటర్ జ్ఞానం, సంప్రదాయిక చర్యలతోసహా కంప్యూటర్ టూల్స్, అన్వేషణా వెర్షన్స్, గణిత సర్వోత్తమీకరణం, తర్కం, సంభావ్యత–ఆర్థిక రంగాలలోని విధానాలూ వంటివి కూడా వాటి పరిధిలోకి చేరినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కంప్యూటర్ సైన్స్, మ్యాథమేటిక్స్, సైకాలజీ, లింగ్విస్టిక్స్, ఫిలాసఫీ, న్యూరోసైన్స్, కృత్రిమ సైకాలజీ వంటి శాస్త్రాలూ ఇందులో భాగమైనాయి.

శతాబ్దాల చరిత్ర

చరిత్రలో మొట్టమొదట 17వ శతాబ్దంలో 'క్యాలిక్యులేటింగ్ మెషీన్' భావనను విస్తృత పరిచే ప్రయత్నమే 'మేధోమర ఆవిర్భావాని'కి బీజం వేసింది. అందులో అంకెలకు బదులు 'చర్యలను' ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఇంతటి ప్రగతిని సాధించింది. క్రీ.శ. 1623లో జర్మనీ ప్రొఫెసర్ విల్‌హెమ్ షికర్డ్ అనే ఇంజినీర్ యంత్రానికి కృత్రిమ జ్ఞానాన్ని ఆపాదింపజేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. తర్వాత 'ఆటోమేటిక్ వ్యవస్థ' ప్రతిపాదన 20వ శతాబ్ది మధ్యలో వచ్చింది. కాకపోతే కొన్ని దశాబ్దాల పాటు అది చర్చల స్థాయిలోనే ఉండింది. ఐతే, అదుపు తప్పిన 'కృత్రిమజ్ఞానం మానవాళికి ప్రమాదకరమని' అప్పట్లోనే కొందరు భావించినా, పరిశోధనా జిజ్ఞాస మాత్రం ఆగలేదు. ఈ క్రమంలో 1966–1993 మధ్య ఎఐ ఆవిష్కరణలలో పలు ఆటంకాలైతే ఎదురైనాయి.

1980ల నాటికి నమోదైన స్వల్పకాలిక అభివృద్ధితోనే ఆయా రంగాలలో ఒకింత ప్రగతిదాయకమైన 'వణుకు' పుట్టినట్లు ఎఐ చరిత్ర చెబుతోంది. ఆఖరకు 1997 మే 11న 'డీప్ బ్లూ' ఆవిష్కృతమైంది. ఆనాటి వరల్డ్ ఛాంపియన్ గ్యారీ కాస్పరోవ్‌ను చదరంగంలో ఓడించిన 'తొలి కంప్యూటర్ చెస్ ప్లేయింగ్ వ్యవస్థ'గా ఇది అప్పట్లో అవతరించింది. ఇక, 21వ శతాబ్ది మొదట్లో ఎఐ పరిశోధనలు ఊపందుకున్నై. గత దశాబ్దమైతే గణనీయ ప్రగతిని నమోదు చేసింది. 2010కల్లా 'మెషీన్ లెర్నింగ్ అప్లికేషన్స్' ప్రపంచవ్యాప్తమైనాయి. వీటి ఆధారంగానే ఐబిఎం 'వాట్సన్' పేర్న తెలివైన కంప్యూటింగ్ వ్యవస్థ (క్వొశ్చన్ ఆన్సరింగ్ సిస్టమ్)ను అభివృద్ధి పరిచింది. ఇద్దరు జియోపార్డీ ఛాంపియన్స్ (బ్రాడ్ రట్టర్, కెన్ జెన్నింగ్స్)ను ఓడించి ఇది చరిత్ర సృష్టించింది.

...✍ దోర్బల బాలశేఖరశర్మ

వస్తువులన్నీ ఆన్‌లైన్‌లోకి...!



కొన్నేళ్ల కిందట పెద్ద డబ్బాగా ఉన్న కంప్యూటర్ ఇవాళ్టికి చిన్నగా, ఇంత సొగసుగా ఎలా మారింది? అవి అప్పటి కంటే కూడా ఇప్పుడు చౌకగానూ మారిపోయాయి. ఇప్పటి కంప్యూటర్‌కు అమర్చేదేదైనా 'లోపలే' అమరుతోంది. అది కూడా ఒక్క 'స్విచాన్– స్విచాఫ్' బటన్‌కు అందేంత దూరంలోనే. ఇక, సమీప భవిష్యత్తులో కృత్రిమమేధ మనుషుల అవసరాలలో అన్నింటా సమూల మార్పులనే తేనున్నదనడానికి 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' ఒక నిలువెత్తు ఉదాహరణ. టోస్టర్ల (ఎలక్ట్రిక్ మెషీన్) నుంచి టూత్‌బ్రష్‌ల వరకు, థర్మోస్టాట్స్ నుంచి లైట్‌బల్బులు, కార్ల దాకా మనకు సంబంధించిన ప్రతి ఒక్క వస్తువూ స్మార్ట్ నెట్‌వర్క్ పరిధిలోకి వెళ్లిపోతుందని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు ఆన్‌లైన్ (ఇంటర్నెట్)లో మనుషులు, సంస్థలు వ్యవహారాలను నడిపిస్తున్నట్టుగానే రేపు వస్తువులన్నీ పరస్పరం అనుసంధానమవుతై.

ఆటోమేషన్, ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా అవి ఒకదాని కొకటి 'మాట్లాడుకోవడం' దగ్గర్నుంచి వ్యాపారాలు వృద్ధి చేసుకోవడం, వినియోగదారులతో సంబంధాలను పటిష్ఠ పరచుకోవడం వరకూ అన్నింటినీ తమంతట తాము సొంతంగా మనుషుల ప్రమేయం లేకుండానే నిర్వర్తిస్తయి. ఆఫీసు నుండి మనం ఇంటికి చేరేలోపే మన కారులోని స్మార్టెస్ట్ ఫోన్ వ్యవస్థ ద్వారా గృహావసరాలకు చెందిన ఆదేశాలను మనం ఇచ్చేయవచ్చు. ఇంట్లోకి మనం అడుగిడే లోపే ఇళ్లలో వాతావరణ మార్పులు, వంటకు కావలసిన ఏర్పాట్లు అన్నీ ముందే మేధోమరలు, పరికరాల ద్వారా నిర్దుష్ట సూచనల ప్రకారం చకచకా జరిగిపోతై. మనకు కావలసిన, ఎంపిక చేసుకున్న తినుబండారాల కొనుగోలుకు స్మార్ట్‌ఫోనే స్వయంగా ఆర్డర్ ఇచ్చేస్తుంది. ఇలా తదుపరి తరం వినియోగదారుల ఆశలకు అనుగుణంగానే ఇవి వారికి అత్యంత సొగసైన అనుభవాలను పంచనున్నట్టు శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

2018 చివరి కల్లా అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్లు విప్లవాత్మక మార్పులను తెస్తాయని అమెరికాకు చెందిన పరిశోధనా సంస్థ గార్ట్నర్ ఇటీవల ప్రకటించింది. అప్పటికి సుమారు 6 బిలియన్ల (600 కోట్లు) స్మార్ట్, స్మార్టెస్ట్ వస్తువులు ఇలా ఆన్‌లైన్ వ్యవస్థలలోకి వచ్చేస్తాయన్నది ఆ కంపెనీ అంచనా.

పాతవే.. కొత్తగా..!

'యు డోంట్ నీడ్ టు రీ ఇన్వెంట్ ద వీల్' అని ఇంగ్లీష్‌లో ఓ సామెత ఉంది. అంటే ఆల్రెడీ ఉన్నదాన్ని మళ్లీ కొత్తగా కనిపెట్టడం, తయారుచేయడంలో వింతేముంది! అనడంలో దీన్ని వాడుతారు. అయితే కొన్నిసార్లు ఉన్నదాన్నే మరింత మెరుగుపరిచి రూపొందిస్తారు. కాని ఇది అద్భుతమైన మార్పులతో కూడి ఉంటుంది. అలాంటి ఆవిష్కరణల్లో కొన్ని....

స్మార్ట్ లైట్ బల్బులు



లైట్ బల్బులు మనకు కొత్తేం కాదు. స్మార్ట్ ఫోన్లకు లైటు కూడా కొత్త విషయం ఏమీ కాదు. అయితే ఈ స్మార్ట్ బల్బులు మాత్రం కచ్చితంగా భిన్నమైనవే. ఇవి ఎల్ఇడి టెక్నాలజీ ఆధారంగా తయారైనవి. వీటి సామర్థ్యం ఎక్కువ మాత్రమే కాదు.. ఇవి కంట్రోలబుల్ బల్బులు కూడా. ప్రతీ బల్బు బ్లూటూత్ లేదా వైఫై మాడ్యూల్ నుంచి వస్తుంది. ఫోన్‌కి, టాబ్లెట్ లేదా కంప్యూటర్‌కి అనుసంధానం చేయొచ్చు. కాంతి తీవ్రతను ఈ లైటు కంట్రోల్ చేస్తుంది.

అదృశ్య హెల్మెట్



ద్విచక్ర వాహనం మీద వెళ్లేప్పుడు ధరించే హెల్మెట్ తల గాయపడకుండా కాపాడుతుంది. మరి సైకిల్ మీద వెళ్లినప్పుడు ఇదే హెల్మెట్ పెట్టుకుంటే బావుండదు. అందుకే సైకిల్‌కి ఉపయోగపడే ఒక అదృశ్య హెల్మెట్ ఇప్పుడు రానుంది. ఇద్దరు స్వీడిష్ విద్యార్థులు దీన్ని తయారుచేశారు. అదృశ్య హెల్మెట్ అంటే ఇది మామూలు హెల్మెట్ లాగా తలకు మాత్రమే ధరించేది కాదు. నిజానికి ఇదొక ఎయిర్‌బ్యాగ్. తలకు కూడా ధరించేట్టుగా ఇది ఉంటుంది. ఎయిర్‌బ్యాగ్‌తో తలకు రక్షణ ఎలా ఇస్తుందనుకోనక్కర్లేదు. ఇది తలకు దెబ్బ తగిలి, గాయాలవడాన్ని నివారించగలదు కూడా.

ఎడిబుల్ వాటర్ బాటిల్



ఇక వాటర్ బాటిల్స్‌తో పనిలేదు. బయో డీగ్రేడబుల్ వాటర్ కంటెయినర్లు వచ్చేశాయి. ఒక రకమైన శైవలం పొర నుంచి తయారుచేసిన వీటిలో నీటిని నిల్వ చేయవచ్చు. ఈ శైవలం సురక్షితమైనది. ఆరోగ్యకరమైనది. దీన్ని బాటిల్‌తో సహ తాగేయొచ్చు. మినరల్ వాటర్ బాటిళ్లతో పర్యావరణానికి హాని కలుగుతుందన్న బాధ నుంచి ఇవి తప్పిస్తాయి.

టాయిలెట్ అన్‌క్లాగర్



ఇది ప్రస్తుతం దక్షిణ కొరియాలో మాత్రమే అందుబాటులో ఉంది. ఇది ప్లంగర్ పంపులాగా పనిచేస్తుంది. టాయిలెట్స్‌లో ఏవైనా ఇరుక్కుపోయి జామ్ అయిపోయినప్పుడు వాటిని తొలగించి, నీళ్లు సాఫీగా పోవడం కోసం ఇది పనిచేస్తుంది. టాయిలెట్‌కి ఒక ప్లాస్టిక్ షీట్‌ను అమర్చాలి. దీనికి ఉన్న అధెసివ్ టాయిలెట్ కమోడ్‌కి ప్లాస్టిక్ అతుక్కునేలా చేస్తుంది. ఇప్పుడు ఫ్లష్ చేస్తే చాలా ఎక్కువ పీడనాన్ని కలిగిస్తుంది. ప్లాస్టిక్ కొంచెం ఉబ్బుతుంది. ఒకట్రెండు సార్లు ఫ్లష్ చేస్తే టాయిలెట్‌లో ఇరుక్కున్నవి వెళ్లిపోతాయి.

వింత తలుపు



క్లెమెన్స్ టార్‌గ్లర్ అనే ఆర్టిస్ట్ తయారుచేసిన తలుపు కొంచెం తట్టగానే తెరుచుకుంటుంది. మూసుకుంటుంది. ఈ తలుపును చెక్క, గ్లాస్, లోహం లేదా ప్లాస్టిక్‌తో తయారుచేస్తారు.

సుడోకు

డైలీ సుడోకు 87 సమాధానం

9	1	7	8	2	6	5	4	3
6	3	2	4	1	5	9	8	7
4	5	8	9	7	3	6	1	2
1	9	4	6	3	2	7	5	8
7	6	3	1	5	8	4	2	9
2	8	5	7	4	9	3	6	1
5	2	9	3	6	1	8	7	4
3	4	1	5	8	7	2	9	6
8	7	6	2	9	4	1	3	5

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

డైలీ సుడోకు -88

				4				5
				6	9	7	1	
			5			9		
3				1	2	6		
	1		9		5		3	
		7	3	8				2
		5			7			
	8	9	1	5				
4				2				

ట్వీట్



ఒక కొత్త కథ, కథనంతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాను. 'హాతి మేరే సాతి' సినిమాలోని బన్‌దేవ్ అనే పాత్రను పరిచయం చేస్తున్నాను.

రానా దగ్గుబాటి
@RanaDaggubati



రానాను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య
4,633,465

కామన్‌మ్యాన్ వాయిస్

గుర్తుకొస్తున్న సంఘటనలు

బషీర్‌బాగ్ : వ్యవసాయానికి పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించమని ఆందోళన చేస్తే కాల్పులు, మరణాలు.
సచివాలయం : తెలంగాణలో వ్యవసాయానికి విద్యుత్ విభజన జరిగితే తెలంగాణకు చీకటే (ఉమ్మడి సీఎం).
అసెంబ్లీ : సీఎం చెప్పినట్టు విద్యుత్ రంగంలో ప్రగతి సాధిస్తే అధికార పక్షంకు ఓటు వేయమని నేనే ప్రచారం చేస్తా (తెలంగాణ అసెంబ్లీలో విపక్షనేత).
తెలంగాణ పల్లెలు : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ప్రారంభం.
అరుదైన ఈ పరిణామాలు అన్నింటికీ నేను ప్రత్యక్ష సాక్షిని.
–Murali Buddha

వైరల్ వీడియో



కొడకా.. కొటేశ్వర్‌రావు.. అంటున్నాడు పవన్ కల్యాణ్. ఇదేదో వార్నింగ్ అనుకునేరు. 'అజ్ఞాతవాసి'లో పాట. యూట్యూబ్‌లో ట్రెండింగ్ అవుతున్నది.

Kodakaa Koteswar Rao Full Song || Agnyaathavaasi Songs || Pawan Kalyan || Trivikram || Anirudh
Total views : 3,781,822+
Published on Dec 31, 2017


నమస్తే తెలంగాణ
చిత్రం
[హైదరాబాద్]
మంగళవారం 2 జనవరి 2018

నిప్పుల ఉప్పెన ఈ సూరీడు


అల్లు అర్జున్

'సూర్య ఓ సైనికుడు. కానీ ప్రపంచానికి మాత్రం అతడు కోపిష్టిగానే పరిచయం. తన స్వభావాన్ని మార్చుకోకపోతే ప్రమాదమని హెచ్చరించినా లెక్కచేయడు. తాను చచ్చిపోతాను కానీ ఇక్కడ కాదు సరిహద్దులో అంటూ ధైర్యంగా వారికి సమాధానం చెబుతుంటాడు. ఈ సూర్య కథేమిటో తెలియాలంటే వేసవి వరకు ఆగాల్సిందే' అంటున్నారు అల్లు అర్జున్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'. రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై లగడపాటి శిరీష, శ్రీధర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. అను ఇమ్మాన్యుయేల్ కథానాయిక. నాగబాబు సమర్పకుడు. నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని సోమవారం ఈ చిత్ర ఫస్ట్ ఇంపాక్ట్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో సైనికుడిగా అల్లు అర్జున్ శక్తివంతమైన అభియనం, సైనిక దుస్తుల్లో ఆయన లుక్ అభిమానుల్ని ఆకట్టుకుంటున్నది. కోప స్వభావి అయిన సైనికుడి పాత్రలో అల్లు అర్జున్ భావోద్వేగాలు, సంభాషణలు చెప్పిన తీరు రొమాంచితంగా అనిపిస్తున్నది. సైనికుడి పాత్ర కోసం అల్లు అర్జున్ పడిన శ్రమ, అంకితభావాన్ని టీజర్ ద్వారా చిత్రబృందం ఆవిష్కరించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ జరుగుతున్నది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అర్జున్, శరత్‌కుమార్ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. ఏప్రిల్ 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నది.

భళ్లాలదేవ @బన్‌దేవ్


రానా

గత ఏడాది హ్యాట్రిక్ విజయాల్ని దక్కించుకున్నారు రానా. 2018లో అదే జోరును కొనసాగించేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం 'హాథీ మేరీ సాథీ' పేరుతో రానా ఓ త్రిభాషా సినిమా చేయబోతున్నారు. హిందీ,తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందనున్న ఈ చిత్రానికి ప్రభు సోలమన్ దర్శకుడు. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను సోమవారం ట్విట్టర్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు రానా. ఏనుగు ముందు ఠీవీగా నిల్చున్న రానా ఫొటో అభిమానులను ఆకట్టుకుంటున్నది. సినిమాలో తాను బన్‌దేవ్ అనే పాత్రలో కనిపించబోతున్నట్లు రానా పేర్కొన్నారు. జీవితంలో ప్రకృతి పోషించే మికను ఓ యువకుడు, ఏనుగు పాత్రల ద్వారా మానవీయ కోణంలో ఆవిష్కరించే ఈ చిత్రం ఈ నెలలోనే సెట్స్‌పైకి రానుంది. తెలుగులో 'అడవిరాముడు' పేరుతో ఈ సినిమాను విడుదలచేయనున్నట్లు సమాచారం.


అనుష్క

భాగమతి ప్రతీకారం

అనుష్క కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'భాగమతి'. అశోక్ దర్శకుడు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. నూతన ఏడాదిని పురస్కరించుకొని చిత్ర బృందం ట్విట్టర్‌లో అనుష్క కొత్త స్టిల్‌ను విడుదల చేసింది. ఈ చిత్రం ఈ నెల 26న ప్రేక్షకులముందుకురానుంది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'సమకాలీన అంశాల మేళవింపుతో సాగే సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రమిది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. మునుపెన్నడూ లేని విధంగా అనుష్కను సరికొత్త పంథాలో ఆవిష్కరిస్తుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నది' అన్నారు. ప్రతీకార పోరాట నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతున్నదని, అసాంఘిక శక్తులపై ఓ ధైర్యవంతురాలైన యువతి చేసిన పోరాటమేమిటన్నదే చిత్ర ఇతివృత్తమని సమాచారం. ఉన్నిముకుందన్, జయరాం, ఆశాశరత్, మురళీశర్మ, ధన్‌రాజ్, ప్రభాస్ శ్రీను, విద్యుల్లేఖరామన్, దేవదర్శిని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: మది, సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అశోక్.

పూలన్‌దేవి టైప్ పిల్ల కోసం


నాగశౌర్య, రష్మిక మందన

'నాకు పాటలు పాడటం రాదు. కానీ 'ఆరెంజ్' సినిమాలోని గీతాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అప్పుడప్పుడు ఆ పాటలను పాడుతుంటాను. 'ఛలో' సినిమాలో అలాంటి గీతాలు ఉంటే బాగుంటుందని కోరుకున్నాను. నేను ఆశించినట్లుగానే సినిమాకు మంచి పాటలు కుదిరాయి' అని అన్నారు నాగశౌర్య. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఛలో'. ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి నిర్మిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకుడు. రష్మిక మందన కథానాయిక. ఫిబ్రవరి 2న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సినిమాలోని 'చూస్తుంటే పువ్వుల షేపు.. కానీ పూలన్ దేవి టైప్' అనే గీతాన్ని సోమవారం హైదరాబాద్‌లో సీనియర్ సినీ పాత్రికేయులు పసుపులేటి రామారావు, బీఏ రాజు ఆవిష్కరించారు. నాగశౌర్య మాట్లాడుతూ 'సినిమా చాలా బాగా వచ్చింది. తప్పకుండా హిట్టు కొడతామనే నమ్మకముంది' అని చెప్పారు. ఇటీవల విడుదలైన తొలిపాటకు, టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నదని, దర్శకుడిగా తనకు ఈ సినిమా మంచి విజయాన్ని తెచ్చిపెడుతుందని విశ్వసిస్తున్నానని దర్శకుడు చెప్పారు. మెలోడీ, బీట్ ప్రధానంగా ఈ సినిమాలో గీతాలు అర్థవంతంగా ఉంటాయని గేయ రచయిత కాసర్ల శ్యామ్ చెప్పారు. ఈ సినిమాతో నాగశౌర్యకు మంచి విజయం దక్కాలని బీఏరాజు ఆకాంక్షించారు.


సూర్య, సెల్వ రాఘవన్

సరికొత్త కలయిక

తమిళ అనువాద చిత్రాలతో తెలుగులో మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు సూర్య. తెలుగు హీరోలతో సమానంగా ఆయన సినిమాల్ని ఇక్కడి ప్రేక్షకులు ఆదరిస్తుంటారు. తాజాగా సూర్య కథానాయకుడిగా సెల్వ రాఘవన్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్నది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్.ఆర్ ప్రభు, ఎన్.ఆర్ ప్రకాష్‌బాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయిపల్లవి కథానాయిక. సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా సినిమా ప్రారంభమైంది. నిర్మాతలు మాట్లాడుతూ ' సెల్వరాఘవన్. దర్శకత్వంలో వస్తున్న మరో విభిన్న చిత్రమిది. జనవరి 18 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం' అని చెప్పారు.

అంధ విశ్వాసాల తంత్రం

వాణిశ్రీ


బృంద గోపాల క్రియేషన్స్ పతాకంపై ఆబోతుల శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తంత్రం'. వాణిశ్రీ, కృష్ణయ్య ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. ఆబోతుల అనురాధ నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుకను చిత్రబృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ 'ఆధునికత వైపు అడుగులు పడుతున్న తరుణంలో మూఢనమ్మకాలు సమాజ ఎదుగుదలకు ఎలా అవరోధంగా మారుతున్నాయనే సందేశాత్మక కథాంశంతో సినిమాను రూపొందించడం అభినందనీయం' అని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'జోగిని వ్యవస్థ కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని కళ్లకు కట్టినట్లుగా సినిమాలో చూపిస్తున్నాం. దయ్యాలు, బానామతి వంటి అంధవిశ్వాసాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే ఆలోచనతో చేస్తున్న మంచి ప్రయత్నమిది. నూతన తారాగణంతో రూపొందించిన ఈ చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశక్తిదత్తా తదితరులు పాల్గొన్నారు.

'బృందావనమది అందరిది'


ప్రభాకర్‌రెడ్డి, సీరత్‌కపూర్, విక్రమ్, పృథ్వి, శ్రీధర్

సిద్ధు, విక్రమ్ లగడపాటి, సీరత్‌కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బృందావనమది అందరిది'. శ్రీధర్ సీపాన దర్శకుడు. జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ క్రియేషన్స్ పతాకంపై శ్రీనివాస్ వంగల, ప్రభాకర్ రెడ్డి కూతురు నిర్మిస్తున్నారు. ఈ చిత్ర తారాగణాన్ని సోమవారం ప్రకటించారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ప్రేమానుబంధాలు మేళవించిన కుటుంబ కథా చిత్రమిది. వినోద ప్రధానంగా సాగుతుంది. సంగీతానికి ప్రాధాన్యత వుంటుంది. సంక్రాంతి కానుకగా చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయబోతున్నాం. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం' అన్నారు. పృథ్వి, రఘు, సత్యం రాజేష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సి. రాంప్రసాద్, పాటలు: సిరివెన్నెల సీతారామశాస్త్రి, సంగీతం: మణిశర్మ, రచన-దర్శకత్వం: శ్రీధర్ సీపాన.

చీటింగ్ కంపెనీలకు ముకుతాడు!

చిట్‌ఫండ్ ఖాతాదారుల సొమ్ముకు మరింత భద్రత

ఆన్‌లైన్‌లో రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ కంపెనీల జాబితా

స్థిరాస్తుల తనఖా విధానానికి స్వస్తి.. కంపెనీల నగదు డిపాజిట్లకు మాత్రమే అనుమతి

స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ ఉత్తర్వులు

ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ: చిట్‌ఫండ్ కంపెనీలు ఖాతాదారులను మోసం చేయకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ నిబంధనలను కఠినతరం చేసింది. రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ కంపెనీలు తమ చీటి విలువ మొత్తాన్ని డబ్బురూపంలోనే డిపాజిట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇకపై స్థిరాస్తుల తనఖా చెల్లదని స్పష్టం చేసింది. అనధికార చిట్టీలు కట్టి మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయడానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన (రిజిస్టర్డ్) చిట్‌ఫండ్ కంపెనీల జాబితాను ఆన్‌లైన్‌లో పెట్టి అందరికీ అందుబాటులో ఉంచింది. రాష్ట్రంలో దాదాపు 1500 రిజిస్టర్డ్ కంపెనీలుండగా అందులో 500 ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో ఉన్నాయి. ఈ కంపెనీల ద్వారా దాదాపు రూ. 5000 కోట్ల మేరకు మనీ సర్క్యులేషన్‌లోకి వస్తున్నది. అయితే కొన్ని చీటింగ్ కంపెనీలు ఖాతాదారుల నుంచి భారీ మొత్తంలో సొమ్ము వసూలు చేసిన తర్వాత బిచాణా ఎత్తేస్తున్నాయి. వినియోగదారులు నిండా మునుగుతున్నారు. వాస్తవానికి చిట్‌ఫండ్ యాక్ట్ 1992 లోని సెక్షన్ 20 ప్రకారం ఆ కంపెనీల యజమానులు చీటి విలువ మొత్తాన్ని చిట్ రిజిస్ట్రార్ వద్ద డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక చిట్‌ఫండ్ కంపెనీ నెలకు రూ.5 లక్షల చొప్పున 20నెలల చీటీ నిర్వహిస్తున్నదనుకుంటే, అందులో ఒక నెల చీటి విలువకు సరిపడే రూ. 5 లక్షలను బ్యాంకులో నగదు రూపంలో డిపాజిట్ చేసి దాని తాలూకు కాగితాలను రిజిస్ట్రార్ వద్ద ఉంచాలి. లేదా అంతే మొత్తం విలువ గల స్థిరాస్తిని తనఖా(మార్టిగేజి) పెట్టాలి. ఖాతాదారులకు చిటీ డబ్బులు ఇవ్వక కంపెనీ మోసం చేస్తే వెంటనే చిట్ రిజిస్ట్రార్‌లు ఆ డిపాజిట్‌ను జప్తు చేసి ఖాతాదారులకు చెల్లిస్తారు. అయితే కొన్ని కంపెనీలు కోర్టు కేసులు వంటి వివాదాల్లో ఉన్న స్థిరాస్తులను తనఖా పెడుతున్నాయి. దీనివల్ల అవసరమైనపుడు చిట్ రిజిస్ట్రార్‌లు వాటిని జప్తు చేసి ఖాతాదారులకు చెల్లించడం కష్టమవుతున్నది. అందుకే స్థిరాస్తుల తనఖా విధానానికి స్వస్తి పలుకాలని స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించింది. 1882నాటి ఇండియన్ ట్రస్ట్స్ యాక్ట్‌ను గత ఏడాది కేంద్ర ప్రభుత్వం సవరించింది. దీని ప్రకారం కొన్ని రకాల వ్యాపారాలకు స్థిరాస్తులను సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకోవద్దనే నిబంధనను చిట్‌ఫండ్ కంపెనీలకు వర్తింపజేయాలని, కంపెనీల నగదు డిపాజిట్లను మాత్రమే సెక్యూరిటీగా పరిగణించాలని రాష్ట్రంలో అధికారులు నిర్ణయించారు. ఈ విధంగా చిట్‌ఫండ్ కంపెనీ ఖాతాదారులకు మరింత భరోసా ఇవ్వడానికి పకడ్బందీ చర్యలను తీసుకుంటున్నట్టు స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ జాయింట్ కమిషనర్ వేముల శ్రీనివాసులు 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు.

రాష్ట్రంలో ఎవరు పడితే వారు చాలామంది అనధికారికంగా చిట్టీలు నిర్వహిస్తున్నారు. వారిలో కొందరు అదను చూసి మోసం చేసి తమ వద్ద జమైన డబ్బులు తీసుకుని పారిపోతున్నారు. ఇటువంటి ఘటనలు తరచు ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. ఇటువంటి వాటి ని అరికట్టడానికి అధికారులు అనధికార చిట్‌ఫండ్‌లపై నిఘా పెట్టారు. రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ కంపెనీల జాబితాను రూపొందించి ఆన్‌లైన్‌లో పెట్టారు. www. registration.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఈ వివరాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.



సోమవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ప్రజారవాణాను మెరుగుపరుస్తాం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచి సేవలను మరింత విస్తృతం చేస్తామని రాష్ట్ర రవాణాశాఖమంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు ఆర్టీసీ, రవాణాశాఖ అధికారులు సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి నివాసంలో రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మ, ఆర్టీసీ ఎండీ రమణారావు, రాష్ట్ర ఎంవీఐల సంఘ అధ్యక్షుడు పాపారావు, డాక్టర్ పుప్పాల శ్రీనివాస్‌తో కలిసి కేక్ కట్ చేశారు. రవాణావాఖ ఆధునీకరణ, ఆర్టీసీ సేవలను విస్తృతం చేయడంపై దృష్టిసారించాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సత్యనారాయణ, రవీందర్, పురుషోత్తం నాయక్, జేటీసీ రమేశ్, డీటీసీ ప్రవీణ్‌రావు ఓఎస్డీలు సుధాకర్‌రెడ్డి, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవో నాయకులు కారం రవీందర్‌రెడ్డి, మామిడి రాజేందర్, విజయలక్ష్మి, ఫుడ్ అండ్ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొస్తున్నారు

రెవెన్యూ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణలో సీఎం కేసీఆర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొస్తున్నారని రెవెన్యూ ఉద్యోగులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో రైతులందరికీ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని సూచించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉద్యోగులు ఆసక్తిగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నారాయణరెడ్డి, వెంకటేశ్వరావు, నిరంజనరావు, శ్రీకాంత్ రెడ్డి, మునిరుద్దీన్, ఎల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జూనియర్ ఫారెస్ట్ అధికారుల సంఘం డైరీని ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఆవిష్కరిచారు. కార్యక్రమంలో జూనియర్ ఫారెస్ట్ అధికారుల సంఘం అధ్యక్షుడు నాగేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు మమత తదితరులు

అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో సీఎంను కలిసిన గెజిటెడ్ అధికారులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: కొత్తగా ఏర్పడిన రాష్ట్ర అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమైందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో అధికారులందరూ భాగస్వాములై పనిచేస్తున్నందుకు సీఎం కేసీఆర్ అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించేలా అధికారులంతా సహకరించాలని సూచించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షుడు వీ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సోమవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షురాలు వీ మమత, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, కోశాధికారి విష్ణువర్ధన్‌రావు, ఎస్ సహదేవ్, ప్రణయ్‌కుమార్, ఎంబీ కృష్ణయాదవ్, అశోక్‌కుమార్, రవీందర్‌కుమార్, మోహన్‌సింగ్, సబిత, సుజాత, వీరప్రతాప్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులు సీఎంను కలిశారు. గెజిటెడ్ అధికారుల సంఘం నుంచి ఎలాంటి వినతులు వచ్చినా వాటికి న్యాయం చేస్తామని సీఎం కేసీఆర్ తెలిపినట్టు సంఘం ప్రతినిధులు వెల్లడించారు.



సచివాలయంలో ఎస్టీయూటీఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

ఎస్టీయూటీఎస్ డైరీ ఆవిష్కరణ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఎస్టీయూటీఎస్, యూటీఎఫ్‌టీఎస్ నూతన సంవత్సర డైరీలను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆ తర్వాత ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం క్యాలండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్, ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్ల రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం, శేఖర్, కడారి శ్రీనివాస్ పాల్గొన్నారు. పీఆర్టీయూ నూతన సంవత్సర డైరీని సచివాలయంలోని తన కార్యాలయంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి, ఎం చెన్నయ్య పాల్గొన్నారు. టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర డైరీని మాజీ ఎమ్మెల్సీ కే నాగేశ్వరరావు యూటీఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి చావ రవి, పూర్వ అధ్యక్షుడు ఎన్ నారాయణ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమవారం సచివాలయంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

మద్యం జోష్ 160 కోట్లు

నయా సాల్ తొలిరోజు లెక్క ఇదీ..

- ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో రూ.90 కోట్ల అమ్మకాలు
- ఇతర జిల్లాల్లో మరో రూ.70 కోట్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:



పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా మద్యానికి చేసిన ఖర్చు అక్షరాలా 160 కోట్ల రూపాయలు. అర్ధరాత్రి వరకు మద్యం షాపులు తెరిచిఉండడం, డిసెంబర్ 31 వేడుకలు ఆదివారం రావడం వంటి కారణాలతో ఈ ఒక్కరోజే రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా పాత రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా రూ.50 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, రెండోస్థానంలో రాజధాని హైదరాబాద్ ఉంది. హైదరాబాద్ జిల్లాలో 40 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ఇక రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన జిల్లాల్లో 70 కోట్ల మద్యం విక్రయమైంది. హైదరాబాద్‌లో సాధారణంగా రోజుకు సరాసరి 8 కోట్ల పైచిలుకు మద్యం అమ్ముడువుతుంది. డిసెంబర్ 31న పాత సంవత్సరానికి వీడ్కోలు పేరిట ఐదు రెట్లు ఎక్కువగా మద్యం విక్రయాలు జరిగాయి. అలాగే పాత రంగారెడ్డి జిల్లాలోని రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల్లో రూ.50 కోట్ల మద్యం అమ్ముడుపోయింది. ఇలా పాత రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు కలిపితే రూ.90 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఇది రాష్ట్ర మద్యం ఆదాయంలో 56 శాతంగా నమోదైంది. గతేడాది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.82 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. కాగా, నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌తో పాటు బేగంపేట, పాతబస్తీ, రంగారెడ్డి పరిధిలోని కొన్ని మద్యం దుకాణాల్లో నోస్టాక్ బోర్డులు కనిపించాయి.

జిల్లాల్లో అమ్ముడైన మద్యం విలువ రూ. 70 కోట్లు

పాత రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు మినహా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో డిసెంబర్ 31న రూ. 70 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు సాగాయి. ప్రధానంగా ఉమ్మడి వరంగల్, కరీంగనర్, సిద్దిపేట, నిజామాబాద్, సంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కూడా మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. గతేడాది కంటే అదనంగా మద్యం నిల్వలను వైన్‌షాపు యజమానులు కొనుగోలు చేసినట్టు గణాంకాలు తెలుపుతున్నాయి.

తగ్గిన బీర్ల అమ్మకాలు..

నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా లిక్కర్ అమ్మకాలు అత్యధికంగా నమోదైనప్పటికీ ఇందులో బీర్ల అమ్మకాలు మాత్రం తగ్గాయి. కేవలం 5 శాతం మాత్రమే బీర్లు అమ్ముడుపోయినట్టు వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. 95 శాతం లిక్కర్ అమ్మకాలే సాగాయి. గతంలో 12 శాతం బీర్ల అమ్మకాలుంటే ఈసారి మాత్రం తగ్గుముఖం పట్టాయి. చల్లని వాతావరణంతో వినియోగదారులు బీర్లపై మక్కువ చూపలేదని తెలుస్తున్నది.

మూడు బార్లపై కేసులు..

హైదరాబాద్‌లో మూడుబార్లపై కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. పర్మిషన్ ఉన్న చోటుతోపాటు, మరో ప్రాంతంలోనూ బార్లను నిర్వహించడంతో ఎక్సైజ్ అధికారులు వాటిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. లెమన్ ట్రీ, జంక్షన్‌బార్ల యాజమాన్యాలు మరోచోట కూడా అదేపేరుతో బార్లు నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. వారికి రూ.2 లక్షల చొప్పున జరిమానా విధించారు. అలాగే సాల్వోప్లేస్ బార్‌లో లిక్కర్ బ్రాండ్స్‌ను ప్రమోట్ చేసే విధంగా ప్రకటనలు డిస్‌ప్లే చేయడంతో కేసు నమోదు చేశారు. ఈ బార్ యాజమాన్యానికి కూడా రూ.2 లక్షల జరిమానా విధించారు.

డ్రగ్స్ వాడకానికి అడ్డుకట్ట

న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగినప్పటికీ ఎక్కడా డ్రగ్స్ వాడినట్టు సమాచారం మాత్రం లేదు. కొన్నిరోజులుగా ఎక్సైజ్, పోలీస్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ మత్తుపదార్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. ముందస్తుగా హెచ్చరికల నేపథ్యంలో పబ్‌లు, బార్లు, ఈవెంట్లలో డ్రగ్స్ వాడకం మొత్తం తగ్గిందని అధికారులు భావిస్తున్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ యాంకర్ ప్రదీప్

బంజారాహిల్స్: న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం తాగి కారు నడుపుతూ బుల్లితెర యాంకర్ మాచిరాజు ప్రదీప్ పోలీసులకు పట్టుబడ్డాడు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్‌నం 45లో జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్‌అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో మాదాపూర్ నుంచి బీఎండబ్ల్యూ కారు నడుపుకుంటూ వచ్చిన యాంకర్ ప్రదీప్‌కు ట్రాఫిక్ పోలీసులు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. 170 బీఏసీ పాయింట్ల మద్యం సేవించినట్టు పరీక్షలో తేలింది. దీంతో పోలీసులు కారును స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తనను కారును విడిచిపెట్టాలని ప్రదీప్ కోరినా పోలీసులు వినకపోవడంతో తన స్నేహితుడికి ఫోన్‌చేసి మరోకారు తెప్పించుకుని అందులో వెళ్లిపోయారు. కాగా, ఇటీవల ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రదీప్ కూడా పాల్గొని మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించడం విశేషం.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2,499

- ప్రమాదాలకు తావులేకుండా కొత్త సంవత్సర వేడుకలు
- తెల్లవారుజామున 5గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- పోలీస్‌స్టేషన్లలో బారులు తీరిన కార్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సర వేడుకల్లో పోలీసుల వ్యూహం ఫలించింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో పోలీసులు ముందస్తుగా తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. మద్యం మత్తులో యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతుండడాన్ని దృష్టిలో పెట్టుకుని ఈసారి గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా 200 బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఆదివారం రాత్రి 9 గంటల నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు గ్రేటర్‌తోపాటు, శివారు ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 46వేల వాహనాలను పోలీసులు తనిఖీ చేయగా, మొత్తం 2,499 కేసులు నమోదయ్యాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 345 కార్లను ఆయా స్టేషన్లకు తరలించారు. మరోవైపు నగరంలోని అన్ని చౌరస్తాల వద్ద పెద్దఎత్తున పోలీసులను మోహరింపజేశారు. డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలు ఆయా పోలీస్‌స్టేషన్లలో బారులు తీరాయి. బుల్లితెర యాంకర్ ప్రదీప్ మద్యం సేవించి పోలీసుల తనిఖీల్లో బ్రీత్ అనలైజర్ టెస్ట్‌లో పట్టుబడ్డాడు. అతనిపై మద్యం సేవించి వాహనం నడుపుతున్న కేసుతోపాటు, కారు అద్దాలకు ఉన్న బ్లాక్ ఫిల్మ్‌ను తొలగించకపోవడంతో మరో కేసును పోలీసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సుమారు 90 కార్లు పట్టుబడ్డాయి. ఇందులో పెద్ద కంపెనీల కార్లు అధికంగా ఉండడంతో ఎక్స్‌పోకు తరలివచ్చాయా అనే విధంగా రోడ్లపై బారులు తీరాయి. ప్రమాదాలు అధికంగా జరిగే ఔటర్‌రింగ్‌రోడ్డుపై కూడా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. శివారు ప్రాంతాల్లోని రిసార్టులు, హోటల్స్, ఈవెంట్స్‌కు హాజరైనవారు తెల్లవారుజామున తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశాలు ఉండడంతో పక్కాప్లాన్‌తో ఔటర్ రింగ్‌రోడ్డుపైకి ప్రవేశించే మార్గాల సమీపంలో స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా న్యూ ఇయర్ వేడుకలు ముగియడం పోలీసుల ముందస్తు వ్యూహంతో సాధ్యమైందని పలువురు పేర్కొంటున్నారు.

వరల్డ్ ఐటీ కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి...

చెందిన 2,500 మందికి పైగా ప్రముఖులు, దిగ్గజసంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులను ఒకే వేదికపై తీసుకొస్తున్నది. భారతదేశంలో నిర్వహిస్తున్న అత్యున్నత లీడర్‌షిప్ ప్రోగ్రాం అనే గుర్తింపును నాస్కాం పొందింది. వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు, వ్యూహాలు, వ్యాపార ప్రణాళికలు, భవిష్యత్ సవాళ్లు- ఎదుర్కోవాల్సిన విధానాలు వంటివి ఈ వేదికగా చర్చిస్తారు. మూడు రోజుల ఈ సదస్సులో వివరణాత్మకమైన ప్రసంగాలు, ప్రదర్శనలు, బృంద చర్చలు, నెట్‌వర్కింగ్ వంటివి ప్రధానంగా ఉంటాయి.

ఎందుకీ సదస్సు?

టెక్నాలజీ రంగంలో 70%కు పైగా ప్రాథమిక ఆవిష్కరణల కాలం ముగిసిపోయిందని పరిశ్రమవర్గాలు భావిస్తున్నాయి. రాబోయే తరాన్ని నిర్దేశించే డిజిటల్ ఆవిష్కరణల కోసం ఐటీ, ఐటీ అనుబంధ, బ్యాంకింగ్, ఇతర ఆర్థికరంగ సేవలు, రిటైల్, ఆటోమొబైల్ రంగాల్లో అన్వేషణ మొదలైంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రభుత్వాలు.. ప్రజలకు తమ సేవలు అందించేందుకు పాతకాలపు విధానాలను పక్కనపెట్టి సాంకేతికత ఆధారిత సేవలు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేగం, ఖచ్చితత్వం, పారదర్శకత వంటివాటితో భౌతిక, వర్చ్యువల్ సమస్యలకు పరిష్కారం చూపించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో డిజిటల్ భవిష్యత్‌ను సాకారం చేసేందుకు ఈ వేదికగా కీలక చర్చలు జరగనున్నాయి.

ఈ సదస్సులో ప్రసంగించనున్నవారిలో మౌనిర్‌జాక్ (అమెరికా ఒలింపిక్ కమిటీ), మైకెల్‌గోరిజ్ (స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్), ఎడ్‌మాన్సర్ (ఎమర్సన్ ఎలక్ట్రికల్), ఆండ్ర్యూహార్టన్ (బ్రిటిష్‌కౌన్సిల్), స్కాట్ సాండ్‌శ్కాపర్ (నోవార్టిస్), శ్రీనివాసన్ ఏటీ (ఖతార్ ఎయిర్‌వేస్), జగ్గీ వాసుదేవ్ (ఇషా ఫౌండేషన్), పుల్లెల గోపీచంద్ (బ్యాడ్మింటన్ కోచ్) తదితరులు ఉన్నారు.

జనగణమన అధినాయక..





కోరుట్లలో జాతీయ గీతాలాపనకు హాజరైన ప్రజలు, హైవేపై ఏర్పాటుచేసిన జాతీయ జెండాలు.. కొలనూర్‌లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ కృష్ణభాస్కర్

కోరుట్ల టౌన్ / కోరుట్ల / కోనరావుపేట:

- కోరుట్ల, కొలనూర్‌లలో నిత్యజాతీయ గీతాలాపన ప్రారంభం..
- 101 జెండాలతో కోరుట్ల రికార్డ్

సామూహిక జాతీయగీతాలాపనలో జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట బాటలో జగిత్యాల జిల్లా కోరుట్ల, సిరిసిల్ల జిల్లా కొలనూర్ నడు స్తున్నాయి. జమ్మికుంట సామూహిక జాతీయగీతాలాపనతో జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. సోమవారం కోరుట్లలో సామూహిక జాతీయగీతాలాపనను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు. కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో 101 జాతీయ జెండాలను ఆవిష్కరించి లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారి వద్ద భారీ జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. దేశంకోసం అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. హైవేకు ఇరువైపులా ఏర్పాటుచేసిన జాతీయజెండాలను ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు లౌడ్ స్పీకర్ల ద్వారా జాతీయగీతాన్ని ప్రసారం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

జయహో.. కొలనూర్

కోనరావుపేట: రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్‌లో సామూహిక జాతీయగీతాలాపనను అట్టహాసంగా ప్రారంభించారు. కలెక్టర్ కృష్ణభాస్కర్ మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోనే తొలిసారిగా కొలనూర్ గ్రామంలో 'నిత్య జనగణమన'కు శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమని కలెక్టర్ గ్రామస్తులను అభినందించారు. దేశం నాకేమిచ్చింది అనే కంటే.. దేశం కోసం నేనేం చేశాను అనే భావనతో ప్రజలు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

50 పంచాయతీలకు పురపాలికల హోదా

మొదటిపేజీ తరువాయి...

పురపాలికల హోదా కల్పించే అర్హతలున్నాయని గుర్తించినట్టు సమాచారం. మేజర్ గ్రామ పంచాయతీల విలీనానికి డీనోటిఫికేషన్ అడ్డంకిగా మారుతున్న నేపథ్యంలో ఆయా పంచాయతీలే స్వచ్ఛందంగా తమను పురపాలికల్లో విలీనం చేయాలని కోరుతూ తీర్మానాలు పంపాలని సూచించినట్టు తెలిసింది. ఈమేరకు 22 గ్రామ పంచాయతీలు ఇప్పటికే మున్సిపల్‌శాఖకు తీర్మానాలు పంపినట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. మరికొన్ని గ్రామ పంచాయతీలు కూడా త్వరలోనే ఈ తరహా తీర్మానం చేయనున్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలను పురపాలికల్లో విలీనంచేయాలని మున్సిపల్‌శాఖ గుర్తించినప్పటికీ వాటిలోకొన్ని విలీనంపై అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. పురపాలికల్లో విలీనమైతే పన్నుల భారం పడుతుందని ఆయా పంచాయతీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నట్టు సమాచారం. పురపాలికల్లో విలీనం వల్ల పన్నుల భారం స్వల్పంగా పెరిగినా.. ఆస్తుల విలువ పెరుగుతుందని, అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు లభించే అవకాశాలు ఉంటాయని అధికార యంత్రాంగం సదరు గ్రామ పంచాయతీలకు నచ్చజెప్పున్నది. ఇదే అంశంపై గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా అధికార యంత్రాంగం భావిస్తున్నది. గ్రామ పంచాయతీల విలీన ప్రక్రియ వివాదాస్పదం కాకుండా పురపాలకశాఖ, పంచాయతీరాజ్ శాఖలు జాగ్రత్తలు తీసుకొంటున్నాయి. గ్రామ పంచాయతీల తీర్మానం అందిన తర్వాతే ప్రక్రియను చేపట్టాలని మున్సిపల్‌శాఖ ఆలోచిస్తున్నది. గ్రామ పంచాయతీల పాలకమండలి ఉద్దేశపూర్వకంగా విలీనాన్ని వ్యతిరేకిస్తే ఆ పాలకమండలి పదవీకాలం ముగిసిన తర్వాతే విలీన ప్రక్రియను చేపట్టాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ప్రస్తుత గ్రామ పంచాయతీ పాలకమండళ్ల పదవీకాలం 2018 జూలై నాటికి ముగియనుంది. మొత్తానికి 50 గ్రామ పంచాయతీల నుంచి విలీన ప్రతిపాదనలు అందవచ్చని అంచనావేసిన అధికార యంత్రాంగం జూలై చివరి నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నది.

కొనసాగుతున్న చలి తీవ్రత

• ఆదిలాబాద్ జిల్లాలో 6.5 డిగ్రీల ఉష్ణోగ్రత



ఆదిలాబాద్‌లో చలితీవ్రతకు స్వెటర్లు తొడుక్కొని వెళ్తున్న వాహనదారులు

హైదరాబాద్ సిటీబ్యూరో/ఆదిలాబాద్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతున్నది. సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు చలి వణికిస్తున్నది. మూడురోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కొంతమేర కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగినప్పటికీ చలిపులికి జనం జంకుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం 6.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదివారం జిల్లాలో 5.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా సోమవారం కొంతమేర పెరుగుదల కనిపించింది. చలి ప్రభావం తీవ్రంగా ఉండటంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. రాత్రి, ఉదయం వేళల్లో వాతావరణం చల్లబడిపోవడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చలితీవ్రత అధికంగా ఉండటంతో గ్రామాల ప్రజలు చలిమంటలతో ఉపశమనం పొందుతున్నారు.

హైదరాబాద్‌లో స్వల్పంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

రాష్ట్ర రాజధాని నగరంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండటంతో చలి ప్రభావం తగ్గుముఖం పట్టింది. గడిచిన మూడురోజులుగా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 28.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 11 డిగ్రీలు కాగా, శనివారం అది 29, 11.9 డిగ్రీలుగా, ఆదివారం ఉదయం 9 నుంచి సోమవారం ఉదయం 8.30 గంటల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రత 31 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రెండుమూడు రోజుల్లో చలి ప్రభావం పెరుగనున్నట్టు పేర్కొన్నారు.

చలి వణుకు

జిల్లా	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	30.5	6.5
నిర్మల్	30.5	6.5
మంచిర్యాల	30.5	6.6
కుమ్రంభీం ఆసిఫాబాద్	30.5	6.6
జగిత్యాల	29.5	10.0
వికారాబాద్	30.1	10.5
కరీంనగర్	33.2	13.6
పెద్దపల్లి	31.2	13.8
ఖమ్మం	32.0	14.0
నల్లగొండ	29.6	14.2
నిజామాబాద్	30.5	14.4
కామారెడ్డి	30.5	14.4
వరంగల్ రూరల్	31.0	15.0
వరంగల్ అర్బన్	31.0	15.0
యాదాద్రి భువనగిరి	29.0	16.0
సూర్యాపేట	29.0	16.0
జయశంకర్ భూపాలపల్లి	30.0	16.0
జనగామ	31.0	16.0
రాజన్న సిరిసిల్ల	31.0	16.0
జోగుళాంబ గద్వాల	32.0	16.0
హైదరాబాద్	29.0	17.0
రంగారెడ్డి	29.0	17.0
మేడ్చల్	29.0	17.0
నాగర్‌కర్నూల్	31.0	17.0
మహబూబాబాద్	31.0	17.0
భద్రాద్రి కొత్తగూడెం	32.0	17.0
మెదక్	30.3	17.2
సంగారెడ్డి	30.3	17.2
సిద్దిపేట	30.3	17.2
మహబూబ్‌నగర్	32.7	17.6
వనపర్తి	31.0	18.0

శ్రీశైలంలో బయటపడ్డ
పురాతన రాగి యంత్రాలు

• పంచమఠాల అభివృద్ధి పనుల తవ్వకాల్లో వెలుగులోకి..



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: శ్రీశైలం విభూతిమఠంలో సోమవారం పురాతన రాగి యంత్రాలు బయటపడ్డాయి. శిథిలావస్థకు చేరిన పంచమఠాల అభివృద్ధి కోసం చేపట్టిన తవ్వకాల్లో మట్టికుండ కనబడింది. ఈ విషయాన్ని కార్మికులు దేవస్థానం అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వచ్చి చూడగా కుండలో రాగి తాయత్తులు కనిపించాయి. అయితే విభూదిమఠంలో గుప్తనిధులు బయటపడినట్టు వదంతులు వ్యాపించడంతో వాటిని చూసేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు. కొద్దిరోజుల క్రితం జరిగిన తవ్వకాల్లో పురాతన వెండి, బంగారు నాణేలు, కడియాలు బయటపడిన సంగతి తెలిసిందే. తాజాగా రాగి తాయత్తులు బయటపడటంతో పంచమఠాల్లో గుప్తనిధులు ఉండి ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

24 గంటల కరెంటు చారిత్రాత్మకం

• మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ, న్యాయశాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన ఆరు నెలల్లోనే కోతల్లేని కరెంటు సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధ్యమైందన్నారు. తాజాగా నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయాన్ని సుసంపన్నం చేయబోతున్నారని వెల్లడించారు. దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పనిని సీఎం కేసీఆర్ చేసి చూపిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టి, పారదర్శకత, సమర్థత వల్లే ఇదంతా సాధ్యమైందన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్‌రావు, అధికారులు, సిబ్బందికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

'మేడారం'ను జాతీయ పండుగగా గుర్తించాలి

• కేంద్రాన్ని కోరేందుకు నేడు ఢిల్లీకి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: గిరిజన కుంభమేళాగా పిలిచే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రాన్ని కోరడానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర గిరిజన వ్యవహారాలశాఖ మంత్రి జువల్ ఓరమ్‌ను ఆయన కలువనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఇప్పటికే అసెంబ్లీ తీర్మానం చేసింది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారు. దీనికున్న ప్రాధాన్యం దృష్ట్యా జాతీయ పండుగగా గుర్తించాలని ప్రభుత్వం కోరుతున్నది. జాతరకు భారీఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జాతర జరుగనున్నది.

కోర్టుల్లో పేరుకుపోతున్న
భూపరిహారం కేసులు

• గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో 2003 ఈపీ కేసుల పెండింగ్
• వాటిలో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లా కోర్టులోనే 1204 కేసులు
• ఏపీలో 1029 కేసులు



హైదరాబాద్, నమస్తే తెలంగాణ: భూసేకరణ పరిహారం చెల్లింపు కేసులు కోర్టుల్లో పేరుకు పోతున్నాయి. ఇటువంటి కేసులకు సంబంధించిన ఎగ్జిక్యూషన్ పిటిషన్లు (ఈపీ)లు మన రాష్ట్రంలో 2003, ఏపీలో 1029 కేసులు జిల్లా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న 2003 ఈపీల్లో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 1204 ఉన్నాయి. వీటిలో నాలుగైదేండ్ల కిందటి కేసులే అత్యధికం. ఇందుకు గత పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తెలుస్తున్నది. గత ప్రభుత్వాలు మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కోసం పెద్ద ఎత్తున భూములు సేకరించాయి. అప్పుడు వాటికి కట్టిన ధర కూడా తక్కువే. ఎకరాకు కేవలం రూ. 60 వేల నుంచి రూ. 80 వేల వరకు నిర్ణయించారు. అయినా ఆ సొమ్మును సకాలంలో చెల్లించలేదు. దాంతో పరిహారం పెంపు, చెల్లింపు కోసం చాలామంది బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. 2005-09 వరకు సేకరించిన భూములకు సంబంధించి ఇటువంటి కేసులు చాలా పెండింగ్‌లో ఉన్నాయి. పాత చట్టం ప్రకారం ఇప్పటివరకు పరిహారం లభించనందున కొత్త భూసేకరణ చట్టం-2013 ప్రకారం పరిహారం చెల్లించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన బాధితులు కూడా పలువురు ఉన్నారు. పరిహారాన్ని పెంచుతూ జిల్లా కోర్టులు ఉత్తర్వులు జారీచేసినా వాటిని అధికారులు సరిగా అమలు చేయలేని సందర్భాలు కూడా ఉంటున్నాయి. దరిమిలా కోర్టు ఉత్తర్వుల అమలు కోసం మరోసారి బాధితులు ఈపీలను దాఖలు చేస్తున్నారు. అయితే ఎప్పటిలోగా అమలు చేస్తారనే విషయంపై ప్రభుత్వాల నుంచి సరైన సమాధానం లేకపోవడంతో కోర్టుల్లో కేసుల సంఖ్య రోజురోజుకి పెరిగిపోతున్నది. బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. పెండింగ్ కేసుల భారం పెరిగి, కోర్టుల సమయం వృధా అవుతున్నది. పైగా సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన జడ్జి జీ వెంకటకృష్ణయ్య ఈ విషయాన్ని తెలుపుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఈ లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా స్వీకరించి కోర్టు ఉత్తర్వులు అమలు కాకపోవడంపై హైకోర్టు ఆగ్రహించింది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లో పూర్తి వివరాలను అందించాలని తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేసింది. ఈలోగా హైకోర్టు రిజిస్ట్రీ ద్వారా ఇరు రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న ఈపీల సంఖ్యను సేకరించింది.

వడివడిగా కాళేశ్వరం మోటర్ల బిగింపు

మొదటిపేజీ తరువాయి...

నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు మూడు రోజులపాటు ప్రతి పనినీ నిశితంగా పరిశీలించడంతో అధికారులు, నిర్మాణ సంస్థల్లో పట్టుదల మరింత పెరిగింది. సివిల్ పనులు ఇప్పటికే మూడు షిఫ్టుల్లో కొనసాగుతున్నాయి. దీనికి తోడు మోటర్ల బిగింపు కూడా వేగవంతమైంది. మేడారం నుంచి ఎస్సారెస్పీ వరద కాల్వ ద్వారా మిడ్‌మానేర్‌కు నీటిని తరలించడానికి రామడుగు వద్ద పంప్‌హౌస్‌ను నిర్మించారు. ఇది ఆసియాలోనే అతి పెద్దది..మొదటిది. దాదాపు 139 మెగావాట్ల సామర్థ్యం ఉన్న మోటర్ల ద్వారా ఇక్కడి నుంచి నీటిని తరలిస్తారు. ఇక్కడ ఒక మోటర్‌ను ఇప్పటికే బిగించి డ్రైరన్ కూడా పూర్తి చేశారు. రెండో మోటర్ బిగింపు పనులు కూడా మొదలయ్యాయి. సాధారణంగా సివిల్ పనులు ముగిసిన తర్వాత ఒక మోటర్‌ను బిగించడానికి కనీసం మూడు నెలలు పడుతుందని అధికారులు తెలిపారు. రామడుగులో రెండోమోటర్ బిగించడం పూర్తయితే మార్చి నుంచి రెండు మోటర్లు నీటిని ఎత్తిపోసేందుకు సిద్ధంగా ఉంటాయి. అదేవిధంగా ప్యాకేజీ-6లో భాగంగా ఎల్లంపల్లి నుంచి మేడారం రిజర్వాయర్‌కు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చిన తర్వాత లిఫ్టు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం మేడారం దగ్గర 124మెగావాట్ల సామర్థ్యంతో ఏడు మోటర్లను ఏర్పాటు చేస్తారు. ఇక్కడ కూడా సివిల్ పనులు చివరిదశకు చేరుకోవడంతో మొదటి మోటర్‌ను అమర్చే పనులను మొదలుపెట్టారు. ఇది కూడా మార్చినాటికి పూర్తవుతుంది. ఈలోగా మరిన్ని మోటర్ల బిగింపు పనులు కూడా మొదలవుతాయి.

సర్కారు దవాఖానల్లో డయాగ్నోస్టిక్ కేంద్రాలు

హైదరాబాద్, తెలంగాణ:

పేదలకు ఉచితంగా రోగనిర్ధారణ పరీక్షలు

సబ్‌సెంటర్ నుంచి బోధనా దవాఖానల వరకు నిర్వహణ • ప్రత్యేక నిధులు కేటాయించిన ప్రభుత్వం



ఆరోగ్య తెలంగాణ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో వినూత్న మార్పులు తెస్తున్నది. కేవలం ప్రైవేటు రంగానికే పరిమితమైన డయాగ్నోస్టిక్ కేంద్రాల కారణంగా ప్రజలు రోగనిర్ధారణ పరీక్షలకు రూ.వేలల్లో ఖర్చుచేయాల్సి వస్తున్నది. ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి బయట పడేసి.. నిరుపేదలకు సర్కారు దవాఖానల్లో ఉచితంగా రోగనిర్ధారణ పరీక్షలు అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. సబ్ సెంటర్ స్థాయి నుంచి బోధనా దవాఖానల స్థాయి వరకు అన్ని ప్రభుత్వ దవాఖానల్లో డయాగ్నోస్టిక్ సెంటర్లను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. రోగనిర్ధారణ పరీక్షలకు గతంలో ప్రత్యేక బడ్జెట్ ఉండేది కాదు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా సర్కారు దవాఖానల్లో రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాల ఏర్పాటు, నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించింది. రోగనిర్ధారణ కేంద్రాల నిర్వహణకు టీఎస్ఎమ్మెస్ఐడీసీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పి రాష్ట్రవ్యాప్తంగా డయాగ్నోస్టిక్ సర్వీసులను పర్యవేక్షిస్తున్నారు.

సర్కారు దవాఖానల్లో 58 రకాల పరీక్షలు

సర్కారు దవాఖానల్లో 58 రకాల ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. నేషనల్ అర్బన్ హెల్త్‌మిషన్ నిబంధనల ప్రకారం సబ్‌సెంటర్ స్థాయి నుంచి బోధనా దవాఖానల వరకు వైద్య పరీక్షల నిమిత్తం యంత్రాలను, ల్యాబ్‌లను అందుబాటులోకి తెస్తున్నారు. వాటిలో గంటకు 600 పరీక్షలు, 300 పరీక్షలు చేసే సామర్థ్యం గల ఫుల్లీ ఆటోఎనలైజర్, సెమీ ఆటోఎనలైజర్, 5 పార్ట్ సెల్‌కౌంటర్, కొలరీమీటర్, బైనాక్యులర్ మైక్రోస్కోప్, సెంట్రీఫ్యూజ్-16 ట్యూబ్, టూ చానల్ కోగులోమీటర్, యూరిన్ ఎనలైజర్, సీఎల్ఐఏ, హెచ్‌బీఏ1 ఎనలైజర్, ఎలక్ట్రోలైట్ ఎనలైజర్, ఎలక్ట్రోలైట్ బ్యాచ్‌ఎనలైజర్, ఫుల్లీ ఆటోఎలిసా ఎనలైజర్, టిష్యూ ప్రాసెసర్, యాంటిజెన్ రిట్రైవర్ ఫర్ ఐహెచ్సీ యంత్రాలను ఏర్పాటుచేయనున్నారు. కాగా సబ్‌సెంటర్లు, పీహెచ్సీలు, ఏరియా దవాఖానల్లో సాధారణంగా చేయాల్సిన పరీక్షలుచేస్తారు. జిల్లా, బోధనా దవాఖానల్లో పూర్తిస్థాయిలో పరీక్షలు చేసే వసతిని కల్పించారు.

జిల్లా దవాఖానలు, బోధనా దవాఖానల్లో చేసే పరీక్షలు

హిమోగ్లోబిన్ ఎస్టిమేషన్ (హెచ్‌బీ), టోటల్ ల్యూకోసైట్ కౌంట్ (టీఎల్సీ), డిఫరెంట్ ల్యూకోసైట్ కౌంట్ (డీఎల్సీ), ఎంపీ (స్లైడ్ మెథడ్), ఈఎస్సార్, పీబీఎఫ్, సీబీసీ, బ్లడ్ గ్రూప్ (ఏబీవోఆర్‌హెచ్ టైపింగ్), టోటల్ ఇస్నోఫిల్ కౌంట్, టోటల్ రెడ్‌బ్లడ్ సెల్‌కౌంట్, ప్లేట్‌లెట్ కౌంట్, పీసీవీ, కూంబ్స్ టెస్ట్ డైరెక్ట్, కూంబ్స్‌టెస్ట్ ఇన్‌డైరెక్ట్, ప్రొథ్రాంబిన్ టైమ్‌టెస్ట్ ఇన్ఆర్, సెల్‌కౌంట్ అండ్ బయోకెమిస్ట్రీ, సెమెన్ ఎనాలసిస్ స్పెర్మ్‌కౌంట్, బ్లడ్‌షుగర్, బ్లడ్‌యూరియా, క్రియాటిన్, బైల్‌రూబిన్ (టీ), బైల్‌రూబిన్ (డీ), జీవోటీ, జీపీటీ, టోటల్‌ప్రొటీన్, ఆల్కలైన్ ఫాస్ఫేట్స్, క్యాల్షియం, పొటాషియం, సోడియం, ట్రోపోనిన్ ఎల్డీహెచ్, యూరిన్ యాసిడ్, టోటల్ కొలెస్ట్రాల్, ట్రైసరైడ్స్, వీఎల్డీఎల్, హెచ్‌డీఎల్, టీఎస్‌హెచ్, ఆర్పీఆర్ ర్యాపిడ్‌టెస్ట్, హెచ్ఐవీ ర్యాపిడ్‌టెస్ట్, డెంగ్యూ ర్యాపిడ్‌టెస్ట్, మలేరియా ర్యాపిడ్‌టెస్ట్, రుమటాయిడ్ ఫ్యాక్టర్, ఏఎస్వో, సీఆర్పీ, బ్లడ్‌కల్చర్, యూరిన్‌కల్చర్, హిస్టోపాథాలజీ, బోన్‌మారో యాస్పిరేషన్, సైటోపాథాలజీ, కంప్లీట్ యూరిన్ పిక్చర్, యూరిన్ ప్రెగ్నెన్సీటెస్ట్, యూరిన్ మైక్రోస్కోపీ, స్టూల్ ఫర్ ఓవీఏ టెస్ట్ పరీక్షలను జిల్లా దవాఖానలు, బోధనా దవాఖానల్లో నిర్వహించనున్నారు.

కల సాకారం దిశగా.. 'తుమ్మిళ్ల'





తుంగభద్రా నదీతీరంలో జరుగుతున్న పనులు. (ఇన్‌సెట్) ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన పైలాన్

- రూ.725 కోట్ల వ్యయంతో ఎత్తిపోతలకు రూపకల్పన
- మొదటి దశలో రూ.162.19 కోట్లు విడుదల
- 4న శంకుస్థాపన చేయనున్న మంత్రి హరీశ్‌రావు

జోగుళాంబ గద్వాల, నమస్తే తెలంగాణ ప్రతినిధి: నడిగడ్డ ప్రజల దశాబ్దాల కల నెరవేరనున్నది. 2014 నాటి ఎన్నికల సభలో ప్రస్తుత సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు. ఆర్డీఎస్ పరిధిలోని 55,600 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించేందుకు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించనున్నారు. ఎన్నో అవాంతరాలను దాటుకొని ముందుకు అడుగులేస్తూ నిర్మాణ దశకు చేరుకున్న ఈ ప్రాజెక్టుకు ఈనెల 4న భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకోసం పథకం వద్ద పైలాన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలనే ఉద్దేశంతో టీఆర్ఎస్ ప్రభుత్వం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసింది. రూ.725 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ పథకాన్ని రెండు దశల్లో నిర్మించనున్నది. మొదటి దశలో రూ.162.19 కోట్ల వ్యయంతో రాజోలి మండలం తుమ్మిళ్ల గ్రామ సమీపంలోని తుంగభద్రా నది నుంచి మూడు పంపులను ఏర్పాటు చేసి, 7.8 కిలోమీటర్లు పైపులైన్ ద్వారా 75వ కిలోమీటర్ వద్ద ఆర్డీఎస్ కాల్వలో నీటిని ఎత్తిపోసేలా డిజైన్ చేసింది. 55,600 ఎకరాలకు సాగునీరు అందించేందుకు మొదటి దశ పనులకు టెండర్లు పిలిచింది.

పథకం స్వరూపం ఇలా..

తుంగభద్ర నది నుంచి వరదల సమయంలో 90 రోజులపాటు రెండు పంపుల ద్వారా నీటిని తరలించి ఆర్డీఎస్ కాల్వకు అనుసంధానం చేసి డి-40 వరకు సాగునీరు పుష్కలంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది. మొదటి దశలో ఏడాదిలోపు రెండు పంపులను పూర్తి చేసి నీటి అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదట తుంగభద్రా నది నుంచి 530 మీటర్ల మేరకు ఓపెన్ చానల్, 200 మీటర్ల ఫోర్‌వే ఏర్పాటు చేయనుంది. ఎఫ్ఆర్ఎల్ 286.5 మీటర్ల నుంచి నీటిని పంపు హౌస్‌కు తరలివెళ్లేలా ఓపెన్ చానల్ ఏర్పాటు చేస్తారు. అక్కడ పంపు హౌస్ నిర్మాణం చేపట్టి, మూడు పంపులను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కోటి 320 క్యూసెక్కుల నీటిని తోడే మోటర్ పంపులను బిగించనున్నారు. రెండు పంపుల ద్వారా నీటిని నేరుగా 75వ కిలోమీటర్ వద్ద డీ-24 ఆర్డీఎస్ కాల్వలోకి నీటిని డెలివరీ చేయనున్నారు. అక్కడి నుంచి అలంపూర్ మండలంలోని డి-40 వరకు నీటిని అందిస్తారు. ఇందుకోసం 3.9 టీఎంసీల సామర్థ్యంతో మల్లమ్మకుంట రిజర్వాయర్, 0.13 టీఎంసీల సామర్థ్యంతో జూలకల్ రిజర్వాయర్, 0.49 టీఎంసీల సామర్థ్యంతో వల్లూరు రిజర్వాయర్లను నిర్మించనున్నారు.

4న శంకుస్థాపనకు ఏర్పాట్లు..

తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి ఈనెల 4న శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. పైలాన్ నిర్మాణం పూర్తయింది. తుమ్మిళ్ల గ్రామం నుంచి ప్రాజెక్టు పనులు జరుగుతున్న ప్రదేశం చేరుకోవడానికి ప్రత్యేకంగా రోడ్డు వేశాం.

- ఖగేందర్, చీఫ్ ఇంజినీర్



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించిన పుస్తకమహోత్సవంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యకు పుస్తకాన్ని బహూకరిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు. చిత్రంలో సీపీఐ నేత నారాయణ

వారు వేసిన పుస్తకాలు
వారే చదువుతారు

• సీపీఐ నారాయణపై ఉపరాష్ట్రపతి వెంకయ్య సెటైర్లు
• విజయవాడలో పుస్తక మహోత్సవం ప్రారంభం

హైదరాబాద్/ అమరావతి, నమస్తే తెలంగాణ: కమ్యూనిస్టులు వారు వేసిన పుస్తకాలు వారే చదువుతారని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు సీపీఐ కేంద్ర కార్యదర్శి నారాయణపై సెటైర్ వేశారు. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం పుస్తక మహోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, నారాయణ, వెంకయ్యనాయుడు కలిసినప్పుడు వారిమధ్య సరదా సంభాషణ చోటుచేసుకున్నది. వెంకయ్య తనదైన శైలిలో ప్రాసలతో నారాయణపై సెటైర్లు వేసి అందరినీ నవ్వించారు. విశాలాంధ్ర పుస్తకాలు చదివి నారాయణ ఇలా అయ్యారని సీఎం చంద్రబాబు, వెంకయ్య చెణుకులు విసిరారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వాటి విధానాలను విమర్శించడం, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టడం వంటి కార్యక్రమాలు కమ్యూనిస్టు పార్టీలు చేస్తుంటాయని, అందులో నారాయణ ముందుంటారని అన్నారు. ప్రత్యేకహోదా కోసం నారాయణ అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని నిలదీస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు, వెంకయ్య సెటైర్లపై వెంటనే స్పందించిన నారాయణ.. విద్యార్థిదశ నుంచి మేం ముగ్గురం స్నేహితులమే అయినా రాజకీయంగా ఎవరిదారి వారిదని అన్నారు. తాను చదివే పుస్తకాలు, వాళ్లు చదివే పుస్తకాలు వేరని వివరించారు. విద్యార్థిదశ నుంచి ఇప్పటివరకు మా అభిప్రాయాలు రైలు పట్టాల్లా ఎప్పటికీ కలిసిపోవని స్పష్టంచేశారు. కొన్ని సందర్భాల్లో టీడీపీతో కలిశామే కానీ బీజేపీతో మాత్రం అసలు కలువలేదన్నారు. కాగా పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి వెంకయ్య మాట్లాడుతూ నాశనం లేనిది, జ్ఞానాన్ని పంచేది, సమాజాన్ని నడిపించేది అక్షరమే అన్నారు. నిత్యజీవితంలో పుస్తకానికి ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2018ని తెలుగుభాషా పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే పాలకులు ఆదరించకుండా ఏ భాష మనుగడ సాధించదన్నారు.

సినీ నిర్మాతలు దగ్గుబాటి సురేశ్, సీ కళ్యాణ్‌పై కేసు

టిక్కెట్ రేట్ల కమిటీ నుంచి వారిని తొలిగించాలని హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సినిమా టిక్కెట్ ధరల నిర్ణాయక కమిటీ నుంచి ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేశ్‌బాబు, సీ కళ్యాణ్‌లను సభ్యులుగా తొలిగించాలని కోరుతూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. అఖిల భారత సినీ ప్రేక్షక వినియోగదారుల సంఘం అధ్యక్షుడు జీఎల్ నర్సింహారావు దీనిని దాఖలు చేశారు. ఫిలిం ఛాంబర్ సభ్యులుగా, నిర్మాతలుగా ఉన్న వారు టిక్కెట్ ధరల నిర్ణాయక కమిటీలో ఉండటాన్ని ఆయన సవాల్ చేశారు. సినీనిర్మాతలు వారి ప్రయోజనాలే చూసుకుంటారు తప్ప ప్రేక్షకుల మేలు చూడరని, అటువంటి వారిని కమిటీలో కొనసాగించడం తగదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే టిక్కెట్ల ధరలను బాగా పెంచేశారని, సినిమా విడుదలైన మొదటి రెండువారాల్లో నేల టిక్కెట్ల ధరలను కూడా ఇష్టానుసారంగా పెంచుతున్నారని ఆయన కోర్టుకు తెలిపారు. రాష్ట్ర హోం, సినిమాటోగ్రఫీ విభాగం ముఖ్యకార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శిని కూడా పిటిషన్‌లో ప్రతివాదులుగా పేర్కొన్నారు.

ఉస్మానియాలోనే ఐఎస్సీని నిర్వహించాలి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (ఐఎస్సీ) కార్యక్రమాన్ని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు ఉస్మానియా వర్సిటీలోనే నిర్వహించేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. ఐఎస్సీ నిర్వహణ కోసం రూ.50 కోట్ల వర్సిటీ నిధులను ఖర్చుచేసిన తర్వాత భద్రతా కారణాల పేరిట ఇప్పుడు కార్యక్రమాన్ని వాయిదావేయడం సబబు కాదంటూ ఒక పీహెచ్‌డీ స్కాలర్‌తోపాటు మరొకరు పిటిషన్ వేశారు. రాష్ట్ర హోంశాఖ, పోలీస్ డీజీపీ తప్పుడు నివేదిక కారణంగానే ఐఎస్సీని వాయిదా వేశారని పేర్కొన్నారు. దీని వల్ల ఉస్మానియా యూనివర్శిటీపై ప్రభావం పడుతుందన్నారు. యూనివర్శిటీని అసాంఘికశక్తుల అడ్డాగా చూపుతూ అక్కడ భద్రతా సమస్యలున్నాయని పేర్కొనడంపై పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి, ఐఎస్సీ అసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, ఉస్మానియా వీసీ, రిజిస్ట్రార్, డీజీపీ, నగర పోలీస్‌కమిషనర్‌లను కేసులో ప్రతివాదులుగా పేర్కొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో
ఐదుగురు మృతి

ఆమనగల్లు/భూత్పూర్/రామకృష్ణాపూర్, నమస్తే తెలంగాణ: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం చెందారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ సమీపంలో ఇద్దరు, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ సమీపంలో ఇద్దరు, మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ వద్ద ఒకరు మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుట్టలపల్లికి చెందిన రైతు ముత్తయ్య, తాళ్లపల్లికి చెందిన కంచె పర్వతాలుతో కలిసి ఆదివారం అర్ధరాత్రి హైదరాబాద్ మార్కెట్‌కు బొలేరో వాహనంలో కీరదోసను తరలిస్తున్నారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ సమీపంలో శ్రీశైలం ప్రధాన రహదారిపై హైదరాబాద్ నుంచి ఆమనగల్లు వైపు వేగంగా వచ్చిన మరో వాహనం బొలేరోను ఢీకొట్టింది. దీంతో రైతులు ముత్తయ్య, పర్వతాలు బొలేరో క్యాబిన్‌లో అక్కడికక్కడే మృతిచెందారు. ఇరు వాహనాల డ్రైవర్లు రవి, సాయిలు తీవ్రంగా గాయపడ్డారు. కాగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ శ్రీమునిరంగస్వామి దేవాలయ సమీపంలో మహబూబ్‌నగర్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కారు అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడంతో బోల్తా పడింది. ఈ ఘటనలో కొత్తకాపు మహేశ్‌రెడ్డి(29) మృతి చెందాడు. ఈ కారులో ఉన్న అతని స్నేహితులు మామిడి ప్రేమ్‌కుమార్, మర్రి రాకేశ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా భూత్పూర్ మండలం శేరిపల్లి(బీ) గ్రామ సమీపంలో సోమవారం ఉదయం మంత్రాలయం వెళ్తున్న బొలేరో వాహనం బోల్తా పడింది. అందులో ఉన్న పబ్బ విజయలక్ష్మి(29) అక్కడికక్కడే మృతి చెందింది. మంచిర్యాల జిల్లా అల్లూరి సీతారామరాజు నగర్‌కు చెందిన స్వామి (23) ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్కే1ఏ వైపు వెళ్లి స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పి వస్తుండగా జోడుపంపుల ఏరియాలో ద్విచక్రవాహనం అదుపు తప్పి మురికి కాల్వలో పడిపోయింది. స్వామి తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు మంచిర్యాలలోని ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు తెలిపారు.

కడప జిల్లాలో కారు బీభత్సం
ఐదుగురు దుర్మరణం

చలిమంట కాగుతుండగా ప్రమాదం



కడప జిల్లా పెండ్లిమర్రి మండలం ఇందిరానగర్ వద్ద చలిమంట కాచుకుంటున్న వారిపైకి దూసుకెళ్లి నుజ్జునుజ్జయిన కారు

కడప, నమస్తేతెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో చలిమంట కాచుకుంటున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని కడప జిల్లా పెండ్లిమర్రి మండలం ఇందిరానగర్ వద్ద ఆదివారం రాత్రి రహదారిపై కొందరు వ్యక్తులు చలిమంటకాగుతున్నారు. అదే సమయంలో వేంపల్లి నుంచి కడప వైపు వేగంగా వెళుతున్న కారు వారిపైకి దూసుకెళ్లింది. దీంతో చలిమంట కాచుకుంటున్న ఇందిరానగర్‌కు చెందిన లక్ష్మీనరసింహ(14), కార్తీక్(14), గిరి(15), భాస్కర్(26)తోపాటు కారు డ్రైవర్ మృతి చెందాడు.

ఎస్‌బీఐ నూతన సంవత్సర కానుక

0.30 శాతం చొప్పున తగ్గిన బేస్ రేటు, బీపీఎల్ఆర్

80 లక్షల మంది ఖాతాదారులకు భారీ ఊరట

మార్చి ఆఖరుదాకా గృహ రుణాల ప్రాసెసింగ్ ఫీజు ఎత్తివేత

ముంబై, జనవరి 1: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ.. తమ ఖాతాదారులకు నూతన సంవత్సర కానుకను అందించింది. ఒకేసారి బేస్ రేటు, బీపీఎల్ఆర్‌ను 30 బేసిస్ పాయింట్ల (0.30 శాతం) చొప్పున తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. దీంతో బేస్ రేటు ఆధారంగా గృహ, విద్యా రుణాలు తీసుకున్న దాదాపు 80 లక్షల పాత కస్టమర్లపై వడ్డీ భారం తగ్గుతున్నది. ఫలితంగా విద్యార్థులకు, ఇంటి రుణాలు పొందినవారికి, ముఖ్యంగా సగటు కస్టమర్లకు ఊరట లభించినట్లైంది. బేస్ రేటును 8.95 శాతం నుంచి 8.65 శాతానికి దించిన ఎస్‌బీఐ.. బీపీఎల్ఆర్‌ను 13.70 శాతం నుంచి 13.40 శాతానికి చేర్చింది. కొత్త రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని ఓ ప్రకటనలో ఎస్‌బీఐ స్పష్టం చేసింది. తాజా కోతలతో ఇప్పుడున్న బ్యాంకులన్నింటిలోకెల్లా ఎస్‌బీఐ బేస్ రేటే అతి తక్కువ కావడం గమనార్హం. చివరిసారిగా గతేడాది సెప్టెంబర్ 28న ఎస్‌బీఐ తమ బేస్ రేటును సవరించింది. కాగా, ఎస్‌బీఐ దీర్ఘకాలిక రుణ గ్రహీతల్లో సగం మంది బేస్ రేటు ఆధారంగా, మిగతా సగం మంది ఎంసీఎల్ఆర్ ఆధారంగా రుణాలు తీసుకున్నవారున్నారు. ఎంసీఎల్ఆర్ విధానంలో ఏడాదికోసారి వడ్డీరేట్లను సవరిస్తారు. బేస్ రేటు సవరణ మాత్రం మూడు నెలలకోసారి జరుగుతుంది. ఇకపోతే ఎంసీఎల్ఆర్‌ను ఎస్‌బీఐ యథాతథంగానే ఉంచింది. దీన్ని కూడా తగ్గిస్తే బ్యాంక్ నుంచి రుణాలు పొందినవారందరికీ లాభం ఉండేది. ఎస్‌బీఐ ఎంసీఎల్ఆర్ 7.95 శాతం వద్ద ఉన్నది. ఇదిలావుంటే నూతన కస్టమర్ల కోసం గృహ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజు రద్దు సౌకర్యాన్ని ఈ మార్చి ఆఖరుదాకా పొడిగిస్తున్నట్లు ఎస్‌బీఐ ఈ సందర్భంగా తెలియజేసింది. దీనివల్ల ఇతర బ్యాంకుల కస్టమర్లు తమ గృహ రుణాలను ఎస్‌బీఐలోకి మార్చుకోవడానికి అవకాశాలు పెరుగుతాయన్న ఆశాభావాన్ని బ్యాంకు వ్యక్తం చేసింది.

ఇక ఎలాంటి చార్జీలుండవ్

డెబిట్ కార్డు, భీమ్ యాప్ ఇతర డిజిటల్ పేమెంట్ వ్యవస్థల ద్వారా రూ.2,000 వరకు జరిగే లావాదేవీలపై ఇక ఎలాంటి చార్జీలుండవు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా డెబిట్ కార్డు, భీమ్ యాప్ లేదా ఆధార్ ఆధారిత పేమెంట్ వ్యవస్థలపై రూ.2 వేల వరకు జరిగే చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేటు చార్జీలను ప్రభుత్వమే బ్యాంకులకు ఇవ్వాలన్న ప్రతిపాదనకు గత నెల కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో సోమవారం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఇది రెండేండ్ల పాటు అమలులో ఉండనున్నది.

ఆన్‌లైన్‌లోనూ ఎమ్మార్పీ తప్పనిసరి

ఈ-మార్కెటీర్లకు కేంద్రం స్పష్టీకరణ.. పాత నిబంధనలకు సవరణలు



న్యూఢిల్లీ, జనవరి 1: ఆన్‌లైన్ మార్కెట్‌లో కొనుగోళ్లు జరిపే వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అన్ని వస్తువులపై సోమవారం నుంచి గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ)తో పాటు వాటి ఎక్స్‌పైరీ తేదీని, కస్టమర్ కేర్ వివరాలను తప్పనిసరిగా ముద్రించాలని ఈ-కామర్స్ సంస్థలకు స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన తూనికలు, కొలతల నిబంధనలను వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ సవరించింది. ఈ-కామర్స్ సంస్థలు ఈ కొత్త నిబంధనలను పాటించేందుకు ఆరు నెలల గడువు ఇచ్చింది. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడంతో పాటు వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు పాత నిబంధనలను సవరించామని, కొత్త నిబంధనలు జనవరి 1వ తేదీ నుంచే అమలులోకి వస్తాయని వినియోగదారుల వ్యవహారాల శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. సవరించిన నిబంధనల ప్రకారం ఈ-కామర్స్ వెబ్‌సైట్ల ద్వారా అమ్మకాలు జరిపే వస్తువుల లేబుళ్లపై వాటి గరిష్ఠ చిల్లర ధర, తయారీ తేదీ, ఎక్స్‌పైరీ తేదీ, పరిమాణం, తయారీ దేశం, కస్టమర్ కేర్ వివరాలతో పాటు ఆ వస్తువులకు సంబంధించిన డిక్లరేషన్లను కూడా వ్యాపారులు తప్పనిసరిగా ముద్రించాల్సి ఉంటుంది. ఈ డిక్లరేషన్లను వినియోగదారులు సులభంగా చదువుకునేందుకు వీలుగా వాటిలోని అక్షరాలు, సంఖ్యల పరిమాణాన్ని కూడా పెంచామని, అలాగే ఒకే రకమైన వస్తువుపై ఎవరూ వేర్వేరు ఎమ్మార్పీలను ముద్రించరాదని కొత్త నిబంధనల్లో ప్రత్యేకంగా స్పష్టం చేశామని వినియోగదారుల వ్యవహారాల శాఖ తన ప్రకటనలో వివరించింది.

కీలక రంగాల్లో దూకుడు

నవంబర్‌లో 6.8 శాతం వృద్ధి



న్యూఢిల్లీ, జనవరి 1: కీలక రంగాలు మళ్లీ గాడిలో పడ్డాయి. రిఫైనరీ, స్టీల్, సిమెంట్ రంగాలు మెరుగైన పనితీరు కనబరుచడంతో నవంబర్ నెలకుగాను ఎనిమిది కీలక రంగాల్లో వృద్ధి 6.8 శాతంగా నమోదైందని తాజాగా విడుదల చేసిన నివేదికలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో సూచీ 12 నెలల గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు అయింది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 3.2 శాతంతో పోలిస్తే మాత్రం రెండు రెట్లు పెరిగింది. నవంబర్‌లో రిఫైనరీ ఉత్పత్తుల్లో వృద్ధి 8.2 శాతంగాను, స్టీల్‌లో 16.6 శాతం, సిమెంట్‌లో 17.3 శాతం నమోదు చేసుకోవడం కీలక రంగాలు భారీగా పుంజుకోవడానికి దోహదపడ్డాయి. క్రూడాయిల్, సహజ వాయువు ఆశాజనక పనితీరు కనబరుచగా, బొగ్గు మాత్రం ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలానికిగాను కీలక రంగాల్లో వృద్ధి 5.3 శాతం నుంచి 3.9 శాతానికి పరిమితమైంది.

ఉద్యోగార్థులకు మంచి రోజులు

ఐటీ రంగంలోనే 2 లక్షల కొత్త ఉద్యోగాలు ఖాయమంటున్న నిపుణులు



న్యూఢిల్లీ, జనవరి 1: గత ఏడాది తీవ్రమైన ఆటుపోట్లను ఎదుర్కొన్న దేశీయ ఉపాధి మార్కెట్ 2018లో పుంజుకోవడం ఖాయమని, కొత్త సంవత్సరంలో ఒక్క ఐటీ రంగంలోనే అదనంగా 2 లక్షల మందికి ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) లాంటి ఆధునిక టెక్నాలజీలు రంగప్రవేశం చేయడంతో ప్రస్తుతం దేశీయ ఉపాధి మార్కెట్ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదని, ఈ పరివర్తన దశను అధిగమించి మనుగడ సాగించాలంటే ఉద్యోగులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవడమే ఏకైక మార్గమని వారు స్పష్టం చేశారు. ఆటోమేషన్ టెక్నాలజీల వినిమయం పెరుగుతుండటం కొన్ని రంగాల్లోని ఉద్యోగులు ఉపాధిని కోల్పోయేందుకు దారితీస్తుందని, అయితే మొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫిన్‌టెక్, స్టార్టప్స్ లాంటి రంగాలు పురోగమన దిశలో కొనసాగడం ఖాయంగా కనిపిస్తున్నదని వారు పేర్కొంటున్నారు. ఆర్థిక సేవలు, డిజిటల్ వ్యాపార రంగాల్లో పరిస్థితులు మెరుగుపడటం, ప్రత్యేకించి డిజిటైజేషన్, ఆటోమేషన్ రంగాల్లో పెట్టుబడులు పెరిగి సానుకూల వాతావరణం ఏర్పడటం వ్యాపార వృద్ధికి దోహదం చేస్తాయని ఐటీ ఉద్యోగ సేవల సంస్థ 'టీమ్‌లీజ్ సర్వీసెస్' జనరల్ మేనేజర్ అల్కా ధింగ్రా తెలిపారు. ఏదిఏమైనప్పటికీ ఈ ఏడాది ఉద్యోగుల నియమకాలు పెరిగే అవకాశం ఉందని, కొత్త సంస్థలతో పాటు, ప్రస్తుతం ఉన్న వాటిలో 20 శాతం సంస్థల యజమానులు తమ సంస్థల్లో ఉద్యోగులను నియమించుకోవాలని ఎదురు చూస్తుండటమే ఇందుకు కారణమని ఆయన అన్నారు. దేశీయ ఐటీ పరిశ్రమ ఈ ఏడాది కొత్తగా 1.8 లక్షల నుంచి 2 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుందని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్.. మంగళవారం నుంచి శనివారం వరకు రాష్ట్రంలో మెగా సిమ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సర్కిల్ సీజీఎం వీ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాల్లో భాగంగా కంపెనీకి చెందిన కస్టమర్ కేర్ సెంటర్లు, ఫ్రాంచైజీ స్టోర్లు, రిటైల్ అవుట్‌లెట్లు, ఇతర స్టోర్లలో ఉచితంగా 3జీ సిమ్‌ను పొందవచ్చునని ఆయన చెప్పారు. నూతన కనెక్షన్‌తో 351 ఎంబీల డాటాను ఉచితంగా అందిస్తున్నది. అలాగే ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, ఎఫ్‌టీహెచ్ కనెక్షన్లు సైతం ఈ మేళా ద్వారా పొందవచ్చును.

ఐటీ ఈ-ఫైలింగ్ హెల్ప్‌లైన్ నంబర్ మార్పు

న్యూఢిల్లీ, జనవరి 1: ఈ-ఫైలింగ్ ద్వారా పన్ను రిటర్నులను దాఖలు చేసేవారి కోసం గతంలో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్‌ను మారుస్తున్నట్లు ఆదాయ పన్ను శాఖ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. నూతన హెల్ప్‌లైన్ నంబర్-18001030025గాను, డైరెక్ట్ నంబర్ +918046122000కి గాను ఫోన్ చేసి ఐటీ రిటర్నులో తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించుకోవచ్చునని ఐటీ శాఖ సూచించింది. ఇందుకోసం పన్ను చెల్లించేవారు www.incometaxindiaefiling. gov.in. ని సంప్రదించవచ్చునని ఐటీ వర్గాలు వెల్లడించాయి.

నష్టాలతో స్వాగతం

చారిత్రక స్థాయిని చేజార్చుకున్న సూచీలు

సెన్సెక్స్ 244, నిఫ్టీ 95 పాయింట్లు పతనం

అమ్మకాల ఒత్తిడిలో ఆటో, బ్యాంకింగ్, ఐటీ షేర్లు



ముంబై, జనవరి 1:

దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త సంవత్సరానికి నష్టాలతో స్వాగతం పలికాయి. ఉదయం ఆరంభం నుంచే నిరాశాజనకంగా కదలాడిన సూచీలు.. చివరిదాకా కోలుకోలేకపోయాయి. ఆటో, బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనుకావడంతో సెన్సెక్స్, నిఫ్టీలు తమ రికార్డు స్థాయిల నుంచి పతనం కావాల్సి వచ్చింది. గడిచిన నెల రోజుల్లో ఎన్నడూ లేనంతగా సెన్సెక్స్ 244.08 పాయింట్లు క్షీణించగా, 34 వేల స్థాయిని కోల్పోయి 33,812.75 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.15 పాయింట్లు పడిపోయి 10,500 మార్కును చేజార్చుకుని 10,435.55 వద్ద నిలిచింది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 33,766.15 పాయింట్లు, నిఫ్టీ 10,423.10 పాయింట్ల కనిష్ఠానికి దిగజారాయి. అయితే క్యాపిటల్ గూడ్స్, రియల్టీ, హెల్త్‌కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లకు లభించిన కొనుగోళ్ల మద్దతుతో కాస్త పెరిగాయి. కాగా, సూచీలు ఆల్‌టైమ్ హైల్లో ఉండటంతో లాభాల స్వీకరణే ఉత్తమమని మదుపరులు భావించారని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ద్రవ్యలోటు భయాలు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదల వంటివి మదుపరులను పెట్టుబడులకు దూరంగా ఉంచాయి. ప్రస్తుతం బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 66.87 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నది. టీసీఎస్ షేర్ విలువ అత్యధికంగా 1.69 శాతం పడిపోయింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్, టాటా స్టీల్, ఓఎన్‌జీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ, కొటక్ బ్యాంక్, యెస్ బ్యాంక్ షేర్ల విలువ కూడా 1.30 శాతం మేర దిగజారింది. డిసెంబర్ అమ్మకాలు బాగున్నప్పటికీ ఆటో షేర్లపై ఆ ప్రభావం కనిపించలేదు. మారుతి సుజుకి, హీరో మోటోకార్ప్ షేర్లు 1.35 శాతం మేర నష్టపోయాయి.

రూపాయికి శుభారంభం

స్టాక్ మార్కెట్లు నష్టపోయినా.. రూపాయి విలువ మాత్రం భారీగా పెరిగింది. నూతన ఏడాదికి శుభారంభాన్నిస్తూ డాలర్‌తో పోల్చితే సోమవారం ఫారెక్స్ ట్రేడింగ్‌లో 19 పైసలు ఎగబాకింది. ఐదు నెలల గరిష్ఠాన్ని తాకుతూ రూ.63.68 వద్ద స్థిరపడింది. గతేడాది ఆగస్టు 8 (రూ.63.63) తర్వాత రూపాయి విలువకు ఇదే గరిష్ఠం. బ్యాంకులు, ఎగుమతిదారుల నుంచి డాలర్ అమ్మకాలు పెరుగడంతో రూపాయి మారకం విలువ ఒక్కసారిగా ఎగబాకింది. దీంతో గత మూడు రోజుల్లో 47 పైసలు లాభపడటం గమనార్హం. కాగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వివరాల ప్రకారం డిసెంబర్ 22తో ముగిసిన వారంలో దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వలు 3.53 బిలియన్ డాలర్లు ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 404.921 బిలియన్ డాలర్లకు చేరాయి. అటు స్టాక్, ఇటు రుణ మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో గతేడాది రూపాయి విలువ దాదాపు 6 శాతం ఎగబాకింది.

ఈసారి జోరుగా విలీనాలు-కొనుగోళ్లు: అసోచామ్ అంచనా



గతేడాదితో పోల్చితే ఈ ఏడాది విలీనాలు-కొనుగోళ్లు (ఎంఅండ్ఏ డీల్స్)మరింతగా జరుగవచ్చని అసోచామ్ ఔట్‌లుక్ అంచనా వేసింది. పలు కార్పొరేట్ సంస్థలను రుణభారం వేధిస్తున్న నేపథ్యంలో ఈసారి 50 బిలియన్ డాలర్ల (రూ.3 లక్షల కోట్లకుపైగా)కు ఎంఅండ్ఏ లావాదేవీలు చేరుకోవచ్చని అసోచామ్ నివేదిక అభిప్రాయపడింది. ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఆస్తులు అధికంగా ఉండటం, వాటి అమ్మకపు విలువ ఆకర్షణీయంగా కనిపిస్తుండటంతో టేకోవర్లు పెద్ద ఎత్తున జరిగే వీలుందని పేర్కొన్నది. గతేడాది 46.5 బిలియన్ డాలర్ల విలువైన 944 లావాదేవీలు జరిగాయని, ఇందులో 664 దేశీయ (13.1 బిలియన్ డాలర్లు), 280 అంతర్జాతీయ (33.4 బిలియన్ డాలర్లు) డీల్స్ ఉన్నట్లు అసోచామ్ స్పష్టం చేసింది. ఇక 2016లో కేవలం 17.5 బిలియన్ డాలర్ల ఎంఅండ్ఏ లావాదేవీలే జరిగినట్లు తెలిపింది. దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికినే మొండి బకాయిలు (ఎన్‌పీఏ-నిరర్థక ఆస్తులు) ప్రశ్నార్థకం చేస్తున్న నేపథ్యంలో చాలా బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్ల (రుణాల పట్టిక)ను క్లియర్ చేసుకునే పనిలో నిమగ్నమైయ్యాయి. ఈ క్రమంలోనే దివాలా చట్టాన్ని వాడుకుంటుండగా, తనఖా పెట్టిన ఆస్తులను వేలం వేసేస్తున్నాయి. తక్కువ ధరకు వస్తే వీటిని కొనేందుకు ఇతర కార్పొరేట్లు అమితాసక్తిని ప్రదర్శిస్తున్నారని అసోచామ్ ప్రధాన కార్యదర్శి డీఎస్ రావత్ అన్నారు.

వాహన విక్రయాలు అదుర్స్

డిసెంబర్‌లో రెండంకెల వృద్ధి



న్యూఢిల్లీ, జనవరి 1: గతేడాది చివరి నెలలో వాహన విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. అమ్మకాలను పెంచుకోవడానికి పలు సంస్థలు భారీగా రాయితీలు ప్రకటించడంతో రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ, హోండా కార్స్‌లకు చెందిన వాహనాలకు అధిక డిమాండ్ నెలకొన్నది. కానీ హ్యుందాయ్, యుటిలిటీ వాహన తయారీలో అగ్రగామి సంస్థ మహీంద్రాలకు నిరాశే ఎదురైంది. గతనెలలో మారుతి 1,19,286 యూనిట్ల విక్రయాలు జరిపింది. 2016 డిసెంబర్ ఇదే నెలలో విక్రయించిన 1,06,414లతో పోలిస్తే 12.1 శాతం పెరుగుదల కనిపించింది. గత నెలలో 26 శాతం వృద్ధితో 12,642 వాహనాలను విక్రయించినట్లు హోండా కార్స్ ప్రకటించింది. మొత్తం ఏడాదికిగాను 15 శాతం వృద్ధితో 1,78,755 యూనిట్లు అమ్మింది. 2017లో అన్ని రంగాల్లో మెరుగైన పనితీరు కనబరిచినదని, ముఖ్యంగా సిటీ, డబ్ల్యూఆర్-వీ మోడళ్లకు ఊహించని డిమాండ్ నెలకొన్నదని హోండా కార్స్ ప్రెసిడెంట్, సీఈవో యోచిరో తెలిపారు. హ్యుందాయ్ మోటార్ అమ్మకాలు స్వల్పంగా పెరిగి 40,158 యూనిట్లకు చేరుకున్నాయి. 2017 సంవత్సరానికిగాను సంస్థ 5,27,320 కార్లను విక్రయించింది. మొత్తంమీద గత నెలలో మహీంద్రా అండ్ మహీంద్రా 39,200 వాహనాలను అమ్మింది. 2016 ఇదే నెలలో అమ్మిన 36,464 యూనిట్లతో పోలిస్తే 8 శాతం వృద్ధి కనబరిచింది. కమర్షియల్ వాహన విభాగంలో రాణించడం కంపెనీకి కలిసొచ్చినదని మ హీంద్రా ప్రెసిడెంట్ రాజన్ వాధేరా తెలిపారు. ద్విచక్ర వా హన విషయానికి వ స్తే టీవీఎస్ అమ్మకాలు 39 శాతం ఎగబాకి 2,56,909 యూనిట్లకు చేరాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో సంస్థ 1,84,944 విక్రయాలు జరిపింది.

2017 డిసెంబర్‌లో అమ్మకాలు

కంపెనీ	యూనిట్లు	వృద్ధి శాతంలో
మారుతి	1,19,286	12.1
హ్యుందాయ్	40,158	—-
హోండా కార్స్	2,642	26
మహీంద్రా	39,200	8
ఎస్కార్ట్స్ ట్రాక్టర్లు	3,606	13.1
వీఈ కమర్షియల్	6,087	49.5
టీవీఎస్	2,56,909	39

పరిస్థితిని చక్కదిద్దుతారా.. మూసివేతకు సిద్ధమవుతారా?

300 శాఖలకు పీఎన్‌బీ నోటీసులు

న్యూఢిల్లీ, జనవరి 1: ప్రభుత్వ రంగ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తన శాఖల సంఖ్యను హేతుబద్ధీకరించే ప్రణాళికను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా నష్టాల్లో నడుస్తున్న దాదాపు 300 శాఖలపై దృష్టి కేంద్రీకరించి, ఏడాది వ్యవధిలోగా పరిస్థితులను చక్కదిద్దుకోవాలని లేదంటే మూసివేతకు గానీ విలీనానికి గానీ సిద్ధం కావాలని వాటికి స్పష్టం చేసింది. 'మా శాఖల సంఖ్యను హేతుబద్ధీకరించే ప్రక్రియ కొనసాగుతున్నది. దీనిలో భాగంగా నష్టాల్లో నడుస్తున్న అన్ని శాఖలకు నోటీసులు జారీ చేశాం. ఏడాదిలోగా పనితీరును చక్కదిద్దుకుని నష్టాల నుంచి గట్టెక్కాలని, అలా జరుగకపోతే మూసివేతకు లేదా విలీనానికి సిద్ధం కావాలని ఆయా శాఖలకు స్పష్టం చేశాం' పీఎన్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ మెహతా వెల్లడించారు. అయితే తమ శాఖలన్నీ నష్టాల్లో నడవడం లేదని, కొన్ని శాఖలు స్వల్ప లాభాలతో ముందుకు సాగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం పీఎన్‌బీ దేశవ్యాప్తంగా 7 వేల శాఖలును నిర్వహిస్తున్నది.

ఆ బాండ్లకు ప్రభుత్వం గుడ్‌బై

న్యూఢిల్లీ, జనవరి 1: దాదాపు పదిహేనేండ్ల క్రితం 8 శాతం వడ్డీరేటుతో ప్రారంభించిన ప్రభుత్వ బాండ్ల సబ్‌స్క్రిప్షన్‌ను మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. పెట్టుబడులకు రిటైల్ ఇన్వెస్టర్లను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2003 ఏప్రిల్ 21న ఈ బాండ్లను పరిచయం చేసింది కేంద్రం. అయితే 'ఆరేండ్ల నిర్ణీత కాలపరిమితితో వచ్చిన ఈ ప్రభుత్వ సేవింగ్స్ (పన్నులు వర్తిస్తాయి) బాండ్ల చందాను జనవరి 2 నుంచి ఆపేస్తున్నాం' అని ఓ ప్రకటనలో ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఇతర సేవింగ్స్ వడ్డీరేట్లు, ముఖ్యంగా తపాలా శాఖ చిన్న మొత్తాల పొదుపు పథకాల వడ్డీరేట్లు భారీగా తగ్గిన నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నది.

బీఎస్ఈలో తెలంగాణ షేర్లు

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు, వాణిజ్య పరిణామం వరుసగా..

A P Paper 317.4(319.75)7012
Ace Software Exp 25.5(24.3)1000
Aci Infocom 9.89(9.86)1978
Aditya Ispat 6.63(6.32)2568
Agro Tech Foods 711.3(711.2)1033
Aishwarya Telcom 7.38(7.43)36827
Alphageo 916.75(922.15)2924
Alufluoride 133.75(133.4)6426
Amara Raja 833.6(840.55)17087
Andhra Bank 58.35(58.15)82738
Andhra Cements 13.9(13.72)86340
Andhra Petroch 64.15(64.0)98759
Andhra Sugars 535.25(533.6)1160
Anjani Portl 240.0(243.45)2670
Astra Micro 118.75(114.1)173940
Aurobindo Phar 685.15(688.3)88861
Avantel 466.55(455.15)8845
Avanti Feeds 2586.1(2533.35)12288
Avon Organics 14.96(14.25)4400
B N Rathi Sec54.15(52.5)79190
B2b Software 14.0(13.92)541
Balaji Amines 631.55(636.05)8352
Bambino Agro 326.75(311.2)5225
Bartronics India 15.17(14.87)41003
Bgr Energy Sys140.8(137.35)71957
Bhagiradha 299.05(302.3)1283
Bhagyaind 52.1(52.2)55000
Bhagyanagar W. 28.05(27.7)3648
Bnr Udyog 27.75(28.6)238
Brilliant Secur11.08(10.56)69333
Cambridge Tech79.85(78.3)1557
Canaan Credi 15.55(14.82)360
Ccl Products 298.95(299.3)2311
Celestial Labs 22.3(21.0)184377
Cil Securities 37.9(35.55)16795
Coastal Trawlers 67.75(64.55)1
Color Chips 47.6(49.55)37992
Combat Drugs 21.02(20.02)1682
Coromandel Fert 559.8(576.4)21987
Country Club 20.25(19.24)594160
Cubex Tubings 28.9(28.5)7282
Cybermate Inf. 3.62(3.8)126803
Danlaw Tech. 75.5(74.1)3370
Deccan Cements 556.5(555.1)605
Denisons Hyd 1180.0(1199.9)193
Dhan Roto Sp 40.5(39.0)3126
Diamond Power Infra18.75(18.3)173083
Divi's Lab 1098.85(1098.2)64841
Divyashakti Gr 101.2(104.4)352
Dolphin Med 1.82(1.74)10761
Dr Reddy`s 2411.5(2414.4)19391
Empee Sugars 4.95(4.51)42353
Everest Org 138.85(140.25)628
Facor Alloys 3.6(3.43)162400
Fenoplast 61.5(62.0)565
Firstobj 15.15(15.7)7715
Fortune Info 118.05(123.9)18804
Four Soft 91.6(88.7)796
Fourth Gen Info 1.62(1.7)784
Frontier Info. 1.87(1.79)1250
Galada Power 5.7(5.98)1520
Gati 134.95(135.55)317947
Gayatri 10.66(10.16)121349
Gayatri Proj226.85(226.4)37727
Gennex 6.25(5.73)1036350
Gmr Infra 22.3(22.45)8716955
Godavari Drugs 41.85(40.75)3644
Goldinfra 206.85(198.05)137666
Goldstone Tech 17.0(16.23)82346
Gowra Leasing & Fin24.45(24.45)100
Granules Ind 137.1(137.3)85602
Gss America Info28.7(27.85)21622
Gulf Oil Corp 571.3(570.0)447
Gvk Pwr 19.4(18.55)1539265
Hbl Power 73.6(71.85)541046
Heritage Food 821.55(826.05)798
Hind Fluro 12.16(11.59)22684
Hindustan Bio Sci0.38(0.37)300
Hyderabad Ind 1524.2(1496.1)2175
I V R Cons 7.02(5.95)4829208
I.c.s.a. 3.92(3.57)191333
Ikf Technologies 0.61(0.64)52000
Incap 109.5(104.3)4459
Incon Engineers 6.0(6.2)2700
Infotech Ent 577.5(579.2)6901
Innocorp 1.35(1.29)760
Intensive Air Sys 0.39(0.41)6000
Invinex Lab 87.55(85.85)2048
Ivrcl Infrastruc 7.02(5.95)4829208
K C P 138.2(137.35)65444
Kabsons Ind 8.2(8.04)800
Kakatiya Cem 396.9(392.65)10078
Kallam Spinning 23.95(23.15)33359
Kaveri Seed Comp548.4(549.0)19239
Kernex Mic. 46.5(45.2)31095
Knr Constr319.8(324.3)21252
Krebsbio 146.45(139.5)9991
Lanco Ind 398.2(399.75)28741
Lanco Infratech 1.41(1.35)3140121
Livewell Home 78.45(77.45)2521
Lokesh Mach 72.7(72.85)36451
Lotus Chocolate 21.0(21.9)8696
Madhucon Proj35.9(35.65)155458
Maytas Infra 55.0(54.7)23436
Mhril 337.35(337.7)6953
Mic Electronics 9.66(9.39)118541
Moldtek 76.8(78.25)10492
Moschip Semi 39.55(37.7)166383
Msr India Ltd 36.6(35.0)13970
N C L Ind 249.9(251.05)10477
Nagarjuna Agri 57.05(55.85)43725
Nagarjuna Agri Tech 7.35(7.1)875
Nagarjuna Con 131.55(133.8)918841
Natco Pharma 987.85(961.05)19946
National Min 140.75(137.9)736698
Nbventure 151.65(146.35)260613
Neha Int 10.05(11.07)272145
Neha Int. 10.05(11.07)272145
Neocure Thera 3.91(3.87)33226
Nettlinx 79.55(77.4)9534
Neuland Lab 886.55(891.75)7767
Nile 905.3(911.0)3564
Oil Country 53.95(51.9)35865
P L Enterprise 3.31(3.37)1110
P.m. Telelinnks 3.18(3.34)184
Padmalaya Tel 5.88(5.67)28937
Pankaj Polymers 21.95(20.93)2234
Panyam Cem 62.15(62.6)21448
Peeti Securities 11.9(11.8)26
Pennar Alum 0.2(0.21)5090
Pennar Ind 68.2(68.8)136914
Pflinfotc 8.2(8.3)2363
Phaarmasia 26.65(27.7)1100
Phyto Chem 73.8(71.7)69087
Pitti Lamin 102.85(106.65)28820
Pokarna 214.3(213.5)7946
Prajay Eng 15.32(14.95)111137
Premier Expl 430.55(432.3)1020
Prism Cement 116.45(112.15)66386
Rain 372.15(371.0)397354
Raj Packaging 40.0(40.15)1352
Ram Informatics 41.85(42.0)1902
Ras Finance 23.6(24.8)10
Regency Ceramic 8.97(8.55)8506
Restile Ceramics 9.44(8.78)39400
Roopa Industries 13.5(13.0)1909
Rubra Medicaments 5.56(5.3)2925
S S Organics 7.0(7.13)200
Sagar Cements 887.85(848.4)11104
Sai Wires India 2.55(2.6)3073
Samkrg Pistons 348.9(349.1)12125
Sampre Nutritions 88.3(80.3)65982
Sanghi Ind 135.1(139.5)66030
Sanjeevni Indu 27.45(28.0)9004
Sark Sys 64.55(64.5)79219
Sathavahana Ispat 34.8(34.65)18011
Saven Tech24.8(25.1)7371
Sks Microfin991.5(996.95)9318
Sms Pharma102.95(103.6)6207
Softsol India 46.0(46.25)201
Southern Mg & Chem 35.5(33.85)200
Southern Online Bio Tech 3.41(3.28)102385
Sr Ray Alkalies 71.4(67.0)731926
Sree Rayalaseema 218.7(220.6)3683
Srinivasa Shipp 88.9(86.95)724
Steel Exchange Ind44.15(42.15)193289
Sujana 0.9(0.88)332530
Sujana Towers 4.82(4.74)42296
Sujanametal 1.74(1.66)120916
Surana Telecom 6.18(6.13)17867
Suryaamba 70.85(68.15)4607
Suryachakra Power Corp 1.24(1.19)14532
Suryalak Cott 96.0(96.75)9202
Suryalata Spin 160.8(150.55)5265
Suvarna Cem 172.85(168.45)2058
Suven 205.05(203.3)81850
Taj Gvk 175.8(176.0)2024
Tanla Solutions 40.5(40.25)307500
Tci 1080.0(1130.15)32
Tci Fin 26.15(26.35)17483
Tirumala Seu 1.1(1.15)636
Transcorp Int57.8(55.1)39648
Transgene Biotek 2.37(2.28)61011
Transport Co 291.6(289.9)4860
Trendy Knitwear 0.21(0.22)6417
Tyche 138.1(144.0)10137
Unisocks 3.5(3.54)129048
Usher 8.63(8.27)19204
V B C Ferro 42.0(40.0)722
V S T Ind 3167.35(3204.95)158
Vamshi Rubber 52.65(52.5)3757
Viceroy Hotels 17.9(17.85)44072
Vijay Textiles 42.95(44.15)4465
Vimta Labs 167.45(167.85)9864
Virat Crane 44.9(44.7)10252
Virnichiq 125.5(121.5)206287
Visaka Ind 655.6(652.8)15483
Vista Pharma 41.2(41.5)14937
Vivmed Labs 105.9(103.95)252094
Vivo Bio Tech 51.85(49.9)10188
Vjil Consulting 22.15(23.3)4050
Vmf Softech 103.3(103.0)7178
Waterbase 397.65(361.5)493989
Xl Energy Ltd 4.0(4.1)11590
Ybrant Digital 6.27(5.61)3441017
Zen Tech153.0(151.2)189546
Zenotech 47.05(46.1)16444

ఆలయాలకు 'నూతన'శోభ

యాదాద్రి, ఎములాడ, భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

శ్రీకృష్ణుడిగా దర్శనమిచ్చిన యాదాద్రీశుడు



వేములవాడ రాజన్న ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. యాదగిరి గుట్టలో ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారు సోమవారం ఉదయం పూట శ్రీకృష్ణుడిగా దర్శనమిచ్చాడు. రాత్రి కాళీయమర్ధనుడిగా భక్తులకు అభయమిచ్చాడు. స్వామివారిని దర్శించుకొనేందుకు పెద్ద సంఖ్య లో భక్తులు తరలివచ్చారు. వేములవాడ రాజన్న ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. సోమవారం కూడా కలిసి రావటంతో ఆలయ ఆవరణ కిక్కిరిసింది. వేకువ జామునుంచే రాజన్న దర్శనానికి బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా గర్భగుడిలో ఆర్జిత సేవలను రద్దుచేశారు. దాదాపు 10 వేల మందికి స్వామివారిని దర్శించుకోగా, సుమారు రూ.8 లక్షల ఆదాయం సమకూరింది. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూలైన్లో స్వామి వారి దర్శనం కోసం వేచి ఉన్నారు. వరంగల్ నగరంలోని చారిత్రక రుద్రేశ్వరాలయం (వేయిస్తంభాల గుడి), భద్రకాళి దేవాలయాల్లో భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.



వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని వేయిస్తంభాల గుడి వద్ద రుద్రేశ్వరుడి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



యాదాద్రీశుడి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు, ఇన్‌సెట్‌లో కృష్ణుడిగా దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహుడు

అన్నదాత ఆనందం

24 గంటల కరెంటుపై హర్షాతిరేకాలు

పలు జిల్లాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా చేస్తుండటంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పలు జిల్లాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సీఎం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైందని కొనియాడారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కోమటికుంటలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదివారం అర్ధరాత్రి దాటాక స్విచ్ ఆన్ చేసి 24 గంటల కరెంటును ప్రారంభించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం అల్గునూర్ చౌరస్తాతోపాటు మానకొండూరు, శంకరపట్నం, గన్నేరువరం మండల కేంద్రాల్లో సోమవారం రైతులు సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఆసిఫాబాద్ కుమ్రంభీం జిల్లా పెంచికల్‌పేటలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తిలో రైతులు, టీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ కార్యకర్తలు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కొల్లాపూర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద రైతులు మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వరంగల్ రూరల్ జిల్లా సంగెంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కందకట్ల నరహరి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని కొనియాడారు. ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. నగరంతోపాటు బోధన్, బాల్కొండ, రూరల్, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ఊరూరా సంబురాలు నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంతోపాటు మర్పల్లి, బంట్వారం, ధారూరు మండలాల్లో టీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 24గంటలు కరెంటు ఇవ్వడం సంతోషంగా ఉన్నదన్నారు.



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సుంకిడిలో కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



జనగామ జిల్లా పాలకుర్తిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో పాల్గొన్న మంత్రి జూపల్లి



వరంగల్ రూరల్ జిల్లా సంగెంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సూర్యాపేట జిల్లా కోమటికుంటలో 24గంటల ఉచిత కరెంట్‌ను బోరుమోటర్ స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న విద్యుత్తు శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి

సాగుకు 24 గంటల కరెంటు

కోమటికుంటలో ప్రారంభించిన మంత్రి జీ జగదీశ్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట): అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గృహ వినియోగానికి, పారిశ్రామిక, వ్యాపార రంగానికి 24గంటల విద్యుత్‌ను అందించగా, ప్రస్తుతం రైతాంగానికి రాష్ట్రవ్యాప్తంగా అందిస్తున్న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కుడకుడ ఆవాసం కోమటికుంటలో ఆదివారం అర్ధరాత్రి దాటాక వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను మోటరు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 24లక్షలకు పైగా వ్యవసాయ మోటర్లకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచన, దూరదృష్టి ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణే ఇంతటి గొప్ప విజయానికి కిందిస్థాయి లైన్‌మన్ నుంచి సీఎండీ వరకు చేసిన కృషి అన్నారు. విద్యుత్ సరిగా లేని సమైక్య పాలనలో ఆటోమెటిక్ స్టార్టర్లు వినియోగించుకోవడం అలవాటు అయిందని, అదే పద్ధతిని కొనసాగిస్తే భూగర్భజలాలు అడుగంటుతాయని, ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని రైతాంగాన్ని కోరారు.



కల్వచర్ల సభలో మాట్లాడుతున్న మంత్రి ఈటల. చిత్రంలో ఎమ్మెల్యే పుట్ట మధు

రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే..

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

రామగిరి/కమాన్‌పూర్: సమైక్య పాలనలో చితికిన తెలంగాణ రైతాంగం జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ చారిత్రక నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ ఉమ్మడి మండలం కల్వచర్ల పంచాయతీలోని లొంక కేసారంలో మంథని ఎమ్మెల్యే పుట్ట మధు చేపట్టిన 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని మంత్రి ఈటల ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ రంగానికి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేయనున్న ఫీడర్‌ను ఆన్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాత్రి వేళ ప్రమాదాలను నివారించడంతోపాటు రైతులకు కరెంట్ కష్టాలు దూరం చేయడమే 24 గంటల కరెంటు సరఫరా నిర్ణయానికి కారణమన్నారు.




డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఐదునెలల్లో 700 'డబుల్' ఇండ్లు పూర్తి

విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్ : సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే 192 డబుల్ బెడ్ రూం ఇండ్లను సీఎం కేసీఆర్ ప్రారంభించారని, మరో ఐదు నెలల్లో 700 ఇండ్లను పూర్తి చేసి ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్.ఎస్ మండల తుమ్మల పెన్‌పహాడ్ ఆవాసం కృష్ణ సముద్రంలో రూ.3.20 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 60 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో దాదాపు 5వేల ఇండ్లు నిర్మితమవుతున్నాయన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇస్తామని చెప్పారు.



ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి జోగు రామన్న

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు

బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగు రామన్న

జైనథ్: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఇండ్ల స్థలాలు ఒకే ప్రదేశంలో ఉన్న లబ్ధిదారులకు మోడల్ కాలనీలను నిర్మించి ఇస్తామన్నారు.

రాష్ట్రాభివృద్ధే కేసీఆర్ లక్ష్యం



ఖమ్మంలో ప్రారంభించిన తెలంగాణ భవన్‌లో మంత్రి తుమ్మలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి. చిత్రంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, వైరా ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్, జలగం, మదన్‌లాల్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బాలసాని

- రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల
- ఖమ్మంలో టీఆర్‌ఎస్ కార్యాలయ నూతన భవనం ప్రారంభం

ఖమ్మం ప్రధానప్రతినిధి, నమస్తేతెలంగాణ: కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం ఎన్నెస్పీ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌బీ బేగ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ కార్యక్రమాలను రూపొందించటం జరిగిందన్నారు. త్వరలోనే మిషన్ భగీరథ పథకం అమల్లోకి వస్తుందన్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం పథకంలో అర్హులైన వారికే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రాజకీయాలకు తావులేకుండా సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం, కొత్తగూడెం, వైరా, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు పువ్వాడ అజయ్‌కుమార్, జలగం వెంకట్రావ్, బాణోత్ మదన్‌లాల్, తాటి వెంకటేశ్వర్లు, తెలంగాణ విత్తన కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, జెడ్పీ చైర్‌పర్సన్ కవిత తదితరులు పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ కానిస్టేబుల్


పెద్దపల్లి టౌన్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ఓ కానిస్టేబుల్ పట్టుబడ్డాడు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండల పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సురేందర్ కారులో వెళ్తుండగా పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. సురేందర్‌ను కూడా పరీక్షించగా మద్యం తాగినట్టు తేలింది. అతనిపై కేసు నమోదు చేసిన పోలీసులు కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సినిమాకు డబ్బులివ్వలేదని..

ఎంజీఎం: సినిమాకు డబ్బులివ్వలేదన్న కారణంతో ఓ బాలిక ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తూర్పు ఏకే తండాలో చోటుచేసుకుంది. పోలీసులు, మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. రాయపర్తి మండలం కొత్తూరు శివారులోని తూర్పు ఏకే తండాకు చెందిన గుగులోతు కైక, యాకూబ్ దంపతుల కూతురు చిరేషా (13) వర్ధన్నపేటలోని గిరిజన వసతి గృహంలో ఉంటూ ఏడోతరగతి చదువుతున్నది. సెలవులు రావడంతో నాలుగు రోజుల కిందట ఇంటికి వెళ్లింది. సినిమాకు వెళ్తానని, తనకు డబ్బులు కావాలని సోమవారం తల్లిదండ్రులను అడిగింది. వారు అభ్యంతరం తెలుపుతూ కూతురిని మందలించారు. మనస్తాపానికి గురైన చిరేషా ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆ బాలికను వర్ధన్నపేటలోని దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యుల సూచన మేరకు ఎంజీఎం దవాఖానకు తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు తెలిపారు.

ప్రదక్షిణలు చేస్తూ అనంత లోకాలకు..

చెట్టు విరిగి పడటంతో బాలుడి దుర్మరణం



మణికంఠ (ఫైల్)

కమ్మర్‌పల్లి, నమస్తేతెలంగాణ: నూతన సంవత్సర తొలి దినాన దైవ దర్శనానికి ఆలయానికి వెళ్లిన ఓ బాలుడు అకాలమరణంపాలయ్యాడు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లోని శ్రీబాలరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం చెట్టు విరిగి పడటంతో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. కమ్మర్‌పల్లికి చెందిన పోతన్కర్ రాము, రాణి దంపతులు. వీరికి రాహుల్, మణికంఠ(13) సంతానం. రాము ఉపాధి కోసం ఇజ్రాయెల్ వెళ్లాడు. వీరి చిన్నకుమారుడు మణికంఠ హైదరాబాద్‌లోని కేకేఆర్ గౌతమీ స్కూల్‌లో ఎనిమిదోతరగతి చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వచ్చాడు. ఆదివారం అర్ధరాత్రి ఇంట్లో నూతన సంవత్సర సంబురాల్లో పాల్గొన్నాడు. దేవుడికి అభిషేకం చేయించడానికి తల్లి రాణి తన ఇద్దరు కుమారులు రాహుల్, మణికంఠలను తీసుకొని సోమవారం ఉదయం ఉప్లూర్‌లోని బాలరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లింది. ఆలయంలో తల్లీకొడుకులు ప్రదక్షిణలు చేస్తుండగా కొబ్బరి చెట్టు కాండంతో సహా విరిగి మణికంఠపై పడటంతో తల పగిలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. చెట్టు రూపంలో తన కొడుకును మృత్యువు కబళించడంతో తల్లి రాణి, సోదరుడు రాహుల్ రోదించిన తీరు అక్కడున్న వారందరిని కంటతడి పెట్టించింది.

చెట్టును ఢీకొని కారు దగ్ధం: ఐదుగురికి గాయాలు



చెట్టును ఢీకొని కాలిపోతున్న కారు

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ సమీపంలో సోమవారం సాయంత్రం కారు చెట్టును ఢీకొని దగ్ధమైంది. ఈ ఘటనలో ఐదుగురు అయ్యప్ప దీక్షాధారులకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. నిర్మల్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప స్వాములు వరంగల్ నుంచి రైలులో శబరిమలకు వెళ్లాలనుకున్నారు. అందుకోసం సోమవారం నిర్మల్ నుంచి వరంగల్‌కు మారుతీ వ్యాగనార్‌లో బయలుదేరారు. వారు ప్రయాణిస్తున్న కారు ఖానాపూర్ సమీపానికి రాగానే అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టింది. వెంటనే కారులో మంటలు వ్యాపించగా వారు బయటకు దూకడంతో గాయాలయ్యాయి. ఆ తరువాత కారు పూర్తిగా దగ్ధమైంది. గాయపడిన అయ్యప్పదీక్షాధారులు గజేందర్, రవికుమార్, సంజీవ్, శ్రీకాంత్, రవీందర్‌లను 108 వాహనంలో ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిర్మల్‌కు తరలించారు.

విద్యుత్ వైర్లు తగిలి విద్యార్థి మృతి

మరో విద్యార్థి పరిస్థితి విషమం

అశ్వారావుపేట, నమస్తే తెలంగాణ: విహార యాత్రలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ తీగలు తగలి ఓ విద్యార్థి మృతిచెందగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో సోమవారం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని శ్రీరేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు డిసెంబర్ 29వ తేదీ రాత్రి విహార యాత్రకు బయలుదేరారు. ప్రిన్సిపాల్ మహేందర్‌తోపాటు మరో ఐదుగురు అధ్యాపకులు పర్యవేక్షణలో పయనమయ్యారు. టూరిస్ట్ బస్సు సరిపోకపోవడంతో మరికొందరు తుఫాన్ వాహనంలో పయనమయ్యారు. మొదట ఏపీలోని విజయవాడ టూర్ పూర్తి చేసుకుని వైజాగ్ వెళ్లి అన్నవరం మీదుగా భద్రాచలం బయలుదేరారు. మార్గమధ్యంలో అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి సమీపంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద స్నానాలు చేసేందుకు వాహనాన్ని నిలిపారు. వాహనంపై ఉన్న లగేజ్‌ను కిందకు దింపేందుకు పైకి ఎక్కారు. వాహనం నిలిపిన ప్రాంతంలో పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లు తగలడంతో విద్యార్థి మోడె సందీప్ (17) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థి గండా సతీశ్ తీవ్రంగా గాయపడ్డారు.

కోనసీమను తలపించనున్న పాలమూరు

- దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయని సాహసం రైతులకు 24గంటల కరెంటు: మంత్రి జూపల్లి
- ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద మోటరు ప్రారంభం

కొల్లాపూర్ నమస్తేతెలంగాణ : ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెకులు పూర్తయితే అవిభక్త పాలమూరు జిల్లాలోని 7.50లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని, దీంతో ఈ ప్రాంతం కోనసీమను తలపిస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం ఎల్లూరు మిషన్‌భగీరథ వద్ద పంపుహౌస్, కలెక్షన్‌వెల్‌ను పరిశీలించిన అనంతరం మోటరును ఆన్‌చేసి నీటి పంపింగ్ విధానాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. తరతరాలుగా ఆవేదనకు గురై అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయని సాహసం సీఎం కేసీఆర్ చేసి రైతులకు 24గంటల విద్యుత్‌ను అందిస్తున్నారన్నారు. ఎవరి ఊహలకు అందని విధంగా సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రతి గడపకూ రక్షిత తాగునీటిని అందించనున్నట్టు ఆయన తెలిపారు. అవిభక్త పాలమూరు రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలోని 22వేల గ్రామాలకు తాగునీరు అందించటానికి 1.50 వేల కిలోమీటర్ల పైపులైన్ ద్వారా రక్షిత నీటిని అందించనున్నట్టు మంత్రి వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయటంతో పాటు పాలమూరు ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల బీడు భూములు పచ్చని పంటలతో కళకళలాడతాయన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎగ్బాల్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్ పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా ఎల్లూరు పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

చండీగఢ్‌పై తెలంగాణ ఘన విజయం

65వ సీనియర్ జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: 65వ సీనియర్ జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర జట్లకు మిశ్రమఫలితాలు ఎదురయ్యాయి. తెలంగాణ రాష్ట్ర పురుషుల జట్టు చండీగఢ్ జట్టుపై అద్భుత విజయం సాధించగా..మహిళల విభాగంలో పశ్చిమబెంగాల్ చేతిలో తెలంగాణ ఓటమిపాలైంది. చండీగఢ్‌పై తెలంగాణ పురుషుల జట్టు పూర్తిస్థాయి ఆధిపత్యం ప్రదర్శించింది. 46-19 పాయింట్ల తేడాతో ఘన విజయం సాధించి టోర్నీలో ముందంజ వేసింది. సోమవారమే బీహార్ జట్టుతో జరిగిన మరో మ్యాచ్‌లో మన రాష్ట్ర పురుషుల జట్టు 32-32 స్కోరుతో డ్రాగా ముగించింది.చివరివరకు ఎంతో ఉత్కంఠను పంచిన ఈ మ్యాచ్ ఆఖరుకు రెండు జట్లు సమవుజ్జీలుగా మిగిలాయి. కాగా, తెలంగాణ రాష్ట్ర మహిళల జట్టు..పశ్చిమబెంగాల్ జట్టు చేతిలో ఓటమిపాలైంది. ఆట ఆరంభం నుంచి మన అమ్మాయిలు అంతగా ఆకట్టుకోలేకపోయారు. తొలి అర్థభాగంలో 21-16తో పశ్చిమబెంగాల్ జట్టు ఆధిక్యం సంపాదించినా తెలంగాణ రాష్ట్ర జట్టు పోరాటంతో ఆకట్టుకుంది. రెండో అర్థభాగంలో మాత్రం పూర్తిగా మన జట్టు పూర్తిగా చతికిలబడింది. చివరకు 42-27 పాయింట్లతో పశ్చిమబెంగాల్ మహిళల జట్టు తిరుగులేని విజయాన్నందుకుంది.





ఉగ్రవాదం.. క్రికెట్ కలిసి నడువడం అసాధ్యం

సీమాంతర ఉగ్రవాదం ఆపితేనే పాక్‌తో క్రికెట్ ఆడుతాం

భారత విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్


సుష్మా స్వరాజ్

న్యూఢిల్లీ: ఉగ్రవాదం, క్రికెట్ కలిసి నడువడం ఎప్పటికీ సాధ్యం కాదని భారత విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ స్పష్టం చేశారు. సీమాంతర ఉగ్రవాదం, కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన ఆపేంతవరకు పాకిస్థాన్‌తో తటస్థ వేదికలలోనూ భారత్ క్రికెట్ ఆడేందుకు అంగీకరించబోమని స్పష్టంచేశారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడంతో పాటు సరిహద్దులలో కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తున్న పాకిస్థాన్ వైఖరి కారణంగా ఇరుదేశాల మధ్య క్రికెట్ సిరీస్ నిర్వహణకు ఆటంకం కలిగిస్తుందన్నారు. విదేశీ వ్యవహారాలపై ఏర్పాటైన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించిన సందర్భంగా సుష్మ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో విదేశాంగ సహాయమంత్రి ఎంజే అక్బర్, విదేశీ వ్యవహారాల కార్యదర్శి జైశంకర్ పాల్గొన్నారు. 'పొరుగుదేశాలతో సంబంధాలు' పేరుతో నిర్వహించిన ఈ సమావేశంలో పాకిస్థాన్ రాయబారిని కలిసినట్లు కమిటీకి తెలిపారు. 70 ఏండ్లు వయసు దాటిన ఖైదీలు,మహిళలు, మతిస్థిమితం లేని వ్యక్తుల విడుదలకు రెండు దేశాలు సహకరించేలా ప్రతిపాదించానని చెప్పారు. 2007 నుంచి భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య పూర్తిస్థాయి ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరుగలేదు. 2012లో భారత్‌లో పాకిస్థాన్ జట్టు మూడు వన్డేల సిరీస్‌తోపాటు రెండు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడింది. ఇప్పటికే అంతర్జాతీయ టోర్నీలలో భారత్‌తోపాటు పాకిస్థాన్‌ను ఒకే గ్రూప్‌లో ఆడించవద్దని బీసీసీఐ..ఐసీసీని కోరిన విషయం తెలిసిందే. ఐసీసీ టోర్నీలలో మాత్రమే భారత్, పాకిస్థాన్ జట్లు తలపడుతున్నాయి.

ద్రవిడ్ లాంటి కోచ్ అవసరం


రమీజ్ రజా

కరాచీ: యువ క్రికెటర్లను మరింత సానబట్టే విషయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) అడుగుజాడల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నడువాల్సి ఉందని మాజీ కెప్టెన్ రమీజ్ రజా అన్నాడు. భారత అండర్-19 జట్టుతో పాటు 'ఎ' జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తున్న రాహుల్ ద్రవిడ్ తరహాలో పీసీబీ కోచ్‌ను ఎంపిక చేస్తే బాగుంటుందని రజా పేర్కొన్నాడు. న్యూజిలాండ్ వేదికగా ఈనెల 13న అండర్-19 ప్రపంచకప్ మొదలుకాబోతున్న నేపథ్యంలో రజా ఈ వ్యాఖ్యలు చేశాడు. 'అత్యంత అనువజ్ఞుడైన ద్రవిడ్‌ను జూనియర్ జట్లకు కోచ్‌గా నియమించినట్లు..పీసీబీ కూడా అదే రీతిలో ఓ మాజీ టెస్ట్ క్రికెటర్‌ను కోచ్‌గా నియమించాలి. ద్రవిడ్ కోచింగ్ పర్యవేక్షణలో యువ క్రికెటర్లు మరింత రాటుదేలే అవకాశముంది. అతన్నో రోల్ మోడల్‌గా భావించే కుర్రాళ్లు..మరింత ఎత్తుకు ఎదిగేందుకు ఉపయోగపడుతుంది. జాతీయజట్టుకు భవిష్యత్‌లో మెరికల్లాంటి క్రికెటర్లను అందించేందుకు అండర్-16, అండర్-19 జట్లను తీర్చిదిద్దాలి. దీని కోసం బీసీసీఐ తరహాలో పీసీబీ ఆలోచన చేయాల్సిన అవసరముంది' అని రమీజ్ అన్నాడు.

హైదరాబాద్ కెప్టెన్‌గా రాయుడు

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకి టీ20 జట్టు ఎంపిక



హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: సౌత్ జోన్ అంతర టీ20 క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పాల్గొనే హైదరాబాద్ టీ20 జట్టు కెప్టెన్‌గా అంబటి రాయుడు ఎంపికయ్యాడు. అక్షత్‌రెడ్డి జట్టు ఉపసారథిగా వ్యవహరించనున్నాడు. ఈ నెల 8 నుంచి 14 వరకు విశాఖపట్నంలో ఈ టోర్నీ జరుగనుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) కార్యదర్శి శేష్ నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఇద్దరు వికెట్ కీపర్లు, ఇటీవలే భారత జట్టుకు ఎంపికైన మహ్మద్ సిరాజ్, లెఫ్టార్మ్ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా సహా 16 మందితో సమతూకంతో హైదరాబాద్ జట్టు ఎంపిక చేసినట్లు వివరించారు. హైదరాబాద్ జట్టు కోచ్‌గా అరుణ్‌కుమార్, మేనేజర్‌గా డీ క్రిష్ణారావు వ్యవహరించనున్నారు.

హైదరాబాద్ టీ20 జట్టు: అంబటిరాయుడు(కెప్టెన్), అక్షత్‌రెడ్డి(వైస్‌కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, బీ సందీప్, ఏ ఆశిష్‌రెడ్డి, మహ్మద్ సిరాజ్, ఎం రవికిరణ్, మెహదీ హసన్, ఆకాశ్ భండారి, టీ రవితేజ, సుమంత్ కోళ్ల(వికెట్‌కీపర్), పీ రోహిత్‌రెడ్డి(వికెట్‌కీపర్), సాకేత్ సాయిరాం, ప్రగ్యాన్ ఓజా, తన్మయ్ త్యాగరాజన్, కార్తికేయ.

జయహో విదర్భ

తొలిసారి రంజీ ట్రోఫీ గెలుపు • ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఢిల్లీ చిత్తు



60 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర...260 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం.. టైటిల్ వేటలో దిగ్గజాలు అలసిపోయిన వేళ...ఉప్పెనలా ఎగసిపడిన యువరక్తం... పసికూనలుగా మొదలుపెట్టి కసి చూపించిన విదర్భ..ఒక్కో మెట్టు ఎక్కుతూ, మేటి జట్లను మట్టికరిపిస్తూ...మాజీ చాంపియన్ల గుండెల్లో దడ పుట్టిస్తూ..చివరి అంకానికి చేరింది..ఏడు సార్లు రంజీ విజేతగా నిలిచిన ఢిల్లీకి ఫైనల్లో చుక్కలు చూపించింది..ఏ మాత్రం ఒత్తిడి లేదు.. ఇది ఫైనల్ మ్యాచ్ అన్న భయమూ కనిపించలేదు. వెరసి కుర్రాళ్ల ధాటికి ప్రత్యర్థి ఢిల్లీ కుదేలైపోయింది. ఫైనల్‌కు చేరిన తొలిసారే టైటిల్ గెలిచిన జట్టుగా విదర్భ రికార్డులకెక్కింది. నవ వసంతానికి అత్యద్భుతంగా స్వాగతం పలికింది. జయహో విదర్భ..

ఇండోర్: విదర్భ సంచలనం సృష్టించింది. రంజీ ట్రోఫీని దక్కించుకుని దశాబ్దాల కలను సాకారం చేసుకున్నది. దేశవాళీ టోర్నీల్లో ఒక్క టైటిల్‌నూ గెలవని విదర్భ...ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీని గెలిచి తమ ఆట ఆరంభమైందని ప్రత్యర్థులకు చాటిచెప్పింది. కుర్రాళ్ల కలయికతో ఫయాజ్ ఫజల్ నేతృత్వంలో బరిలోకి దిగిగన విదర్భ..టైటిల్ కలను నేరవేర్చుకుంది. ఢిల్లీపై ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించిన విదర్భ నాలుగు రోజుల్లోనే ముగిసిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఢిల్లీ నిర్దేశించిన 29 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 5 ఓవర్లలో వికెట్ కోల్పోయి ఛేదించింది. ఆదిలోనే కెప్టెన్ ఫజల్(2) వికెట్ కోల్పోయినా..సంజయ్(9 నాటౌట్), జాఫర్(17 నాటౌట్) గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో హ్యాట్రిక్‌తో పాటు 6 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు పడగొట్టిన విదర్భ బౌలర్ గుర్బానీ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

విదర్భకు భారీ ఆధిక్యం:

అంతకుముందు 528/7 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ 547 పరుగులకు ఆలౌటైంది. అక్షయ్ వాడ్కర్(133) తన ఓవర్‌నైట్ స్కోరుకు పరుగులేమి జతచేయకుండానే వెనుదిరుగగా, నెరాల్(74) ఆకట్టుకున్నాడు. వీరిద్దరు ఢిల్లీ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరుబోర్డుకు విలువైన పరుగులు జతచేశారు. ఈ క్రమంలో ఎనిమిదో వికెట్‌కు 132 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అక్షయ్ అండతో దూకుడుగా ఆడిన నెరాల్..8 ఫోర్లు, 4 భారీ సిక్స్‌లతో ఆకట్టుకున్నాడు. వీరి జోరును అడ్డుకునేందుకు ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్..బౌలర్లను మార్చిమార్చి ప్రయోగించినా లాభం లేకపోయింది. అయితే ఇన్నింగ్స్ 162వ ఓవర్లో నవ్‌దీప్‌సైనీ(5/135) ఈ జోడీని విడగొట్టాడు. వికెట్‌కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చిన నెరాల్..ఎనిమిదో వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే వాడ్కర్, థకారె(0) ఔట్ కావడంతో 547 పరుగుల వద్ద విదర్భ మూడు వికెట్లు కోల్పోయింది. సుదాన్(2/102), క్రేజోలియా(2/132) రెండేసి వికెట్లు పడగొట్టారు.

వాఖరే, సర్వతే విజృంభణ:



విదర్భ పదునైన బౌలింగ్ ధాటికి ఢిల్లీ ఘోరంగా తడబడింది. 252 పరుగుల లో టుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఢిల్లీ..విదర్భ స్పిన్నర్లు వాఖరే (4/95), సర్వతే (3/30) విజృంభణకు 280 పరుగులకే కుప్పకూలింది. సెమీఫైనల్లో సెంచరీ చేసి ఊపు మీద ఉన్న ఓపెనర్ చండేలా(9) ఘోర వైఫల్యంతో నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన చండేలా, రెండో ఇన్నింగ్స్‌లోనూతేలిపోయాడు.ఆరంభంలోనే విదర్భ స్పిన్నర్ వాఖరే వేసిన బంతిని భారీ షాట్ కొట్టే ప్రయత్నంలో చండేలా(9)..గుర్బానీకి క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు సీనియర్ గౌతమ్ గంభీర్ (36, 7ఫోర్లు) అంపైర్ వివాదాస్పద నిర్ణయానికి బలయ్యాడు. బొటనవేలి గాయంతో బాధపడిన గౌతీ..విదర్భ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని దూకుడుగా ఆడాడు. 37 బంతుల్లోనే 36 పరుగులు చేసిన గంభీర్...గుర్బానీ బౌలింగ్‌లో ఎల్బీగా ఔటయ్యాడు. అయితే ఆ బంతి లెగ్ స్టంప్ పక్కకు వెళుతున్నట్టుగా రీప్లేలో కనిపించింది. దీంతో గంభీర్ నిరాశగా పెవిలియన్‌కు వెళ్లాడు. దీంతో 50 పరుగులకే ఢిల్లీ రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయింది. ఈ దశలో షోరే(62), రానా (64) ఆదుకున్నారు. విదర్భ బౌలర్లపై విరుచుకుపడి బౌండరీలు సాధించారు. ఈ క్రమంలోనే అర్ధశతకాలు సాధించిన ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 114 పరుగుల విలువైన భాగస్వామ్యం జోడించారు. అయితే ఇద్దరూ స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించడంతో ఢిల్లీకి కష్టాలు మొదలయ్యాయి. ఇక్కణ్నుంచి పంత్ సేన ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఇదే అదునుగా విదర్భ కెప్టెన్ ఫజల్ వేసిన స్పిన్ తంత్రం బాగా పనిచేసింది. విదర్భ స్పిన్నర్లు సర్వతే, వాఖరే లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్‌తో గింగిరాలు తిరిగే బంతులతో ఢిల్లీని కోలుకోనీయలేదు.ఈ క్రమంలో కెప్టెన్ రిషబ్ పంత్ (32) నిర్లక్ష్యంగా ఆడి వికెట్ పారేసుకున్నాడు. నెరల్ ఆఫ్‌స్టంప్ దిశగా వేసిన గుడ్ లెంగ్త్ బంతిని..రిషబ్ మిడ్ వికెట్ మీదుగా ఆడే ప్రయత్నం చేయడంతో...బంతి గాల్లోకి లేసి గల్లీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న వాంఖడే చేతుల్లో పడింది. ఆ తర్వాత చెప్పుకోదగ్గ బ్యాట్స్‌మెన్ లేకపోవడంతో విదర్భ బౌలర్లు టెయిలెండర్ల వికెట్లను కుప్పకూల్చారు. వికాస్ (34) కాసేపు పోరాడినా, హిమ్మత్ (0), మనన్ (8), సైనీ (5), సుదన్ (18) పెవిలియన్‌కు క్యూ కట్టారు. వాఖరే, సర్వతే ధాటికి 116 పరుగుల తేడాతో చివరి ఎనిమిది వికెట్లు కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన వారు వచ్చినట్లు వికెట్లు సమర్పించుకోవడంతో స్వల్ప ఆధిక్యానికే పరిమితమైంది. గుర్బానీ(2/92)కు రెండు వికెట్లు దక్కగా, నెరాల్(1/39) మరో వికెట్ తీశాడు. మరో రోజు మిగిలి ఉండగానే స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన విదర్భ.. రంజీ ట్రోఫీని గెలిచి కొత్త సంవత్సరాన మధుర ఘట్టాన్ని ఆవిష్కరించింది.

విదర్భకు 5 కోట్ల నజరానా

రంజీ ట్రోఫీ విజేతగా నిలిచిన విదర్భకు రూ.5 కోట్ల నజరానా లభించింది. ట్రోఫీ గెలిచినందుకు విజేతకు దక్కే రూ.2 కోట్లతో పాటు విదర్భ క్రికెట్ అసోసియేషన్(వీసీఏ) రూ.3 కోట్లు ప్రకటించింది.



గుర్బానీ గర్జన

విదర్భ రంజీ విజేతగా అవతరించడంలో యువ పేస్ బౌలర్ రజినీశ్ గుర్బానీ కీలకపాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో(39) బౌలర్‌గా నిలిచాడు. సీజన్ ఆరంభం నుంచీ వికెట్ల పండుగ చేసుకున్న గుర్బానీ కీలకమైన నాకౌట్స్‌లో మరింత రెచ్చిపోయాడు. మూడు సార్లు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. విదర్భ మిగతా బౌలర్లు మొత్తం 32 వికెట్లు పడగొడితే..గుర్బానీ ఒక్కడే 27 వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు. అంతేకాదు నాలుగు సార్లు ఐదు వికెట్ల ఫీట్ సాధించి అదురగొట్టాడు. ఫైనల్లో హ్యాట్రిక్ పడగొట్టి, ఈ ఘనత సాధించిన రెండో బౌలర్‌గా నిలిచాడు. అంతకు ముందు కల్యాణ సుందరం (తమిళనాడు) 1973లో ముంబైతో జరిగిన ఫైనల్లో హ్యాట్రిక్ తీశాడు.

ఎవరీ గుర్బానీ?

ఈ రంజీ సీజన్‌లో ఎక్కువగా వినిపించిన బౌలర్ పేరు రజినీశ్ గుర్బానీ. విదర్భకు ప్రాతినిధ్యం వహించిన ఈ 23 ఏండ్ల పేస్ బౌలర్ అద్భుతమైన ప్రతిభతో తమ జట్టు రంజీ విజేతగా నిలువడంలో కీలకపాత్ర పోషించాడు. ఉమేశ్ యాదవ్ టీమ్ఇండియాకు ఆడుతున్న కారణంగా విదర్భ అతని సేవలను వినియోగించుకోలేకపోయిన తరుణంలో...గుర్బానీ ఆ లోటును విజయవంతంగా భర్తీ చేశాడని చెప్పొచ్చు. 1993లో నాగ్‌పూర్‌లో జన్మించిన గుర్బానీ, ముంబైలో పాఠశాల స్థాయి నుంచే క్రికెట్‌లో రాణించాడు. తన కుటుంబం నాగ్‌పూర్‌లో స్థిరపడిన తర్వాత ఇక్కడి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యాడు. ఆటలో పడి చదువును నిర్లక్ష్యం చేయొద్దన్న తల్లిదండ్రుల మాట విని..సివిల్ ఇంజినీర్‌కు అర్హత సాధించాడు. 2015లో తొలిసారిగా విదర్భ తరపున పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ఏడాది అనంతరం ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. ఇక ఈ సీజన్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు.గుర్బానీ బౌలింగ్‌లో పెద్దగా వేగం ఉండదు. 130-135 స్పీడ్‌తో బంతులు విసురుతాడు. అయితే స్వింగ్ ఇతని ఆయుధం.

ఈ సీజన్ నాకౌట్స్‌లో విదర్భ బౌలర్ల గణాంకాలు

బౌలర్	వికెట్లు	సగటు	స్ట్రైక్ రేట్
గుర్బానీ	27	14.11	27.2
ఇతర బౌలర్లు	32	30.96	61.9

61 రంజీ ట్రోఫీని గెలిచేందుకు విదర్భ వేచి చూసిన సీజన్‌ల సంఖ్య. రాజస్థాన్ 60 సీజన్‌లు వేచి చూడగా, ఉత్తరప్రదేశ్ (72), గుజరాత్ (83) విదర్భ కంటే ముందున్నాయి.

3 ఈ సీజన్‌లో 25 కంటే ఎక్కువ వికెట్లు పడగొట్టిన విదర్భ బౌలర్ల సంఖ్య. ఏ జట్టుకైనా ఇదే అత్యుత్తమం. అంతకు ముందు ఢిల్లీ, కర్ణాటక, గుజరాత్ తరపున ఇద్దరు బౌలర్లు ఈ ఘనత సాధించారు.

4 ఈ సీజన్‌లో 500కు పైగా పరుగులు సాధించిన విదర్భ బ్యాట్స్‌మెన్ సంఖ్య. (ఫజల్, సంజయ్, సతీశ్, జాఫర్). ఈ ఫీట్ సాధించిన తొలి జట్టు విదర్భ. అంతకుముందు కర్ణాటక, ఢిల్లీ బ్యాట్స్‌మెన్(ముగ్గురు) పేరిట రికార్డు ఉంది.

సంక్షిప్త స్కోర్లు:

ఢిల్లీ తొలి ఇన్నింగ్స్ 295 ఆలౌట్, విదర్భ తొలి ఇన్నింగ్స్ 547 ఆలౌట్, ఢిల్లీ రెండో ఇన్నింగ్స్ 280 ఆలౌట్, విదర్భ రెండో ఇన్నింగ్స్ 32/1


సోమవారం క్యాంప్ ఆఫీస్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

కివీస్-విండీస్ టీ20 వర్షార్పణం

మౌంట్ మౌన్‌గని(న్యూజిలాండ్): న్యూజిలాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య సోమవారం జరుగాల్సిన రెండో టీ20 మ్యాచ్ వర్షార్పణమైంది. తొలుత టాస్ గెలిచిన విండీస్..కివీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. వర్షం కారణంగా 20 నిమిషాల ఆలస్యంతో మొదలైన కివీస్ ఇన్నింగ్స్ కేవలం 9 ఓవర్లకే పరిమితమైంది. విధ్వంసక ఓపెనర్ కొలిన్ మున్రో(30 బంతుల్లో 66 నాటౌట్, 11 ఫోర్లు, 3సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో విండీస్ బౌలింగ్‌ను హడలెత్తించాడు. తన ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, మూడు భారీ సిక్స్‌లతో అలరించిన మున్రో 18 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తిచేసి తన పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు. మున్రో సుడిగాలి ఇన్నింగ్స్‌తో కివీస్ 9 ఓవర్లలో 4 వికెట్లకు 102 స్కోరు నమోదు చేసింది. కాట్రెల్(1/21), బద్రీ(1/23), విలియమ్స్(1/24), నర్స్(1/13) ఒక్కో వికెట్ తీశారు. ఎడతెరపిలేని వానతో మైదానం పూర్తిగా చిత్తడిగా మారడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

స్టార్‌కు ఖేలో ఇండియా ప్రసార హక్కులు

న్యూఢిల్లీ: దేశంలో క్రీడలకు మహర్దశ పట్టనుంది. క్రీడా సంస్కృతిని మరింత విస్తృతపరిచే క్రమంలో మొదలైన 'ఖేలో ఇండియా' కార్యక్రమం ఉన్నత హంగులతో రాబోతున్నది. ఈనెల 31న మొదలయ్యే ఆరంభ ఖేలోఇండియా అండర్-17 పాఠశాల క్రీడలు మొత్తం 16 విభాగాల్లో జరుగనున్నాయి. వచ్చే ఐదేండ్లకాలానికి ఖేలోఇండియా ప్రసారహక్కులను ప్రముఖ మీడియా సంస్థ స్టార్‌స్పోర్ట్స్ దక్కించుకుంది. ఈ మేరకు కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ సోమవారం అధికారిక ప్రకటనలో పేర్కొన్నాడు. 'పూర్తి పారదర్శకత మధ్య జరిగిన బిడ్డింగ్ ప్రక్రియలో ఖేల్‌ఇండియా పాఠశాల క్రీడల ప్రసార హక్కులను స్టార్ సంస్థ దక్కించుకుంది. టెలివిజన్‌తో పాటు డిజిటల్ మీడియాలో తొలిసారి పాఠశాల క్రీడలు ప్రసారం కాబోతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా క్రీడా సంస్కృతిని మరింత విస్తృతపరుచాలనుకుంటున్నాం. దీంతో క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కల్గిన ఆటగాళ్లను వెలుగులోకి తీసుకువచ్చే అవకాశముంది' అని రాథోడ్ అన్నాడు.

ఆరువేల మంది అథ్లెట్లు: ఈనెల ఆఖర్లో మొదలయ్యే ఖేల్‌ఇండియా అండర్-17 పాఠశాల క్రీడల్లో దాదాపు 6 వేల అథ్లెట్లతో పాటు అధికారులు పాల్గొననున్నారు. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వెయ్యి మందిని ఎంపిక చేసి ఏడాదికి రూ.5 లక్షల చొప్పున ఎనిమిదేండ్ల పాటు స్కాలర్‌షిప్ అందించనున్నారు. ఖేల్‌ఇండియా స్కీమ్‌లో భాగంగా ప్రతి ఏడాది కొత్త ఆటగాళ్లు చేరుతారు. అంతర్జాతీయ పోటీల స్థాయిలో టోర్నీని నిర్వహించనున్నారు.

24 మందితో భారత స్క్వాష్ జట్టు

చెన్నై: ప్రతిష్టాత్మక బ్రిటిష్ జూనియర్ ఓపెన్ స్క్వాష్ చాంపియన్‌షిప్ కోసం 24 మందితో కూడిన భారత జట్టును సోమవారం ప్రకటించారు. ఈనెల 3న బర్మింగ్‌హామ్‌లో మొదలయ్యే టోర్నీలో ఆటగాళ్లు వేర్వేరు విభాగాల్లో పోటీపడనున్నారు. గతేడాది జరిగిన చాంపియన్‌షిప్‌లో అండర్-19 టైటిల్‌ను భారత యువ ఆటగాడు వెలావన్ సెంథిల్‌కుమార్ విజేతగా నిలిచాడు.

ముంబైకే రోహిత్, పాండ్యా సోదరులు



న్యూఢిల్లీ: డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మతో పాటు ఆల్‌రౌండర్లు హార్దిక్, కృనాల్ పాండ్యాను అట్టిపెట్టుకుంది. రిటెన్షన్ పాలసీలో భాగంగా ఈ ముగ్గురిని ఎంపిక చేసుకుంది. 'రైట్ టు మ్యాచ్' కింద బుమ్రా, పొలార్డ్‌ను ముంబై మళ్లీ జట్టులోకి తీసుకునే అవకాశముంది. మరోవైపు ఎంతమందిని అట్టిపెట్టుకోవాలనే దానిపై ఢిల్లీ అయోమయంలో ఉన్నట్లు తెలిసింది. రిషబ్ పంత్, శ్రేయాస్ అయ్యర్‌లను ఢిల్లీ తిరిగి తీసుకునే చాన్స్ ఉన్నట్లు సమాచారం. ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు ఈనెల 4 ఆఖరి గడువుగా ప్రకటించగా, 27న వేలంపాట జరుగనున్న సంగతి తెలిసిందే.

బెంగళూరు ఘన విజయం

లక్నో: ప్రపంచ చాంపియన్ విక్టర్ అక్సెల్‌సెన్ మెరుగైన ఆటతీరుతో బెంగళూరు బ్లాస్టర్స్ తిరుగులేని విజయాన్ని సాధించింది. పీబీఎల్‌లో భాగంగా సోమవారం ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బ్లాస్టర్స్ 6-(-1)తేడాతో ముంబై రాకెట్స్‌ను చిత్తుగా ఓడించింది. ట్రంప్ మ్యాచ్‌లుగా సాగిన రెండు పురుషుల సింగిల్స్‌తో సహా, మిగతా మ్యాచుల్లోనూ ముంబై ఓటమిపాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి, కిమ్ సారంగ్ జోడి 15-8, 10-15, 15-10తో అర్జున్, స్టొయేవాపై, మహిళల సింగిల్స్‌లో గిల్మోర్ 15-14, 15-8తో బైవన్ జంగ్‌పై, పురుషుల సింగిల్స్‌లో అక్సెల్‌సెన్ 15-6, 15-3తో సాన్‌వాన్ హోపై, మరో పురుషుల సింగిల్స్‌లో చాంగ్‌వీ ఫెంగ్ 9-15, 15-8, 15-6తో సమీర్‌వర్మపై, మెన్స్ డబుల్స్‌లో మథియాస్ బోయె, సారంగ్ జోడి 9-15, 15-10, 15-14తో విజయం సాధించారు.




అభిమానులకు ట్విట్టర్‌లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొత్త జంట కోహ్లీ, అనుష్క

తండ్రి కాబోతున్న పుజార



కేప్‌టౌన్: భారత స్టార్ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజార కొత్త సంవత్సరంలో అభిమానులకు తీపికబురు అందించాడు. త్వరలో తండ్రిని కాబోతున్నాను అంటూ తన ట్విట్టర్‌లో రాసుకొచ్చాడు. దక్షిణాఫ్రికాతో ఈనెల 5న మొదలయ్యే తొలి టెస్ట్ కోసం ప్రస్తుతం కేప్‌టౌన్‌లో ఉన్న పుజార..తన భార్య పూజతో కలిసి ఈ వార్తను పంచుకున్నాడు. 'ఈ ఏడాది మాలో మరింత సంతోషం నిండనుంది. త్వరలో మా కుటుంబంలోకి పండంటి బిడ్డ రాబోతున్నది. మమ్మల్ని మనసారా ఆశీర్వదించండి' అని పుజాతో కలిసి దిగిన ఫొటోను పుజార ట్విట్టర్‌లో పంచుకున్నాడు.

ఢిల్లీని వదలని పొగమంచు

330కిపైగా విమానాలు ఆలస్యం.. మరికొన్ని రద్దు



న్యూఢిల్లీ, జనవరి 1: దేశ రాజధాని ఢిల్లీని పొగ మంచు కమ్మేయడంతో ప్రధానంగా విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఆదివారం రాత్రి కమ్ముకున్న పొగమంచు సోమవారం కూడా వదలలేదు. పొగమంచు కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం(ఐజీఐ)లో దృశ్య గోచరత లోపించింది. దీని ప్రభావంతో 330కిపైగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఎనిమిది దేశీయ విమానాలను రద్దుచేశారు. ఆలస్యమైన విమానాల్లో 265 దేశీయ, 67 అంతర్జాతీయ సర్వీసులు ఉన్నాయి. సోమవారం ఉదయం 7.30 నుంచి 9.30 వరకు ఒక్క విమానం కూడా టేకాఫ్ కాలేదు. విమానం టేకాఫ్ కావాలంటే రన్‌వేపై దృశ్య గోచరత కనీసం 125 మీటర్ల వరకు ఉండాలి. ఐజీఐ అధికారులు మాట్లాడుతూ పొగమంచు కారణంగా విమానాలు టేకాఫ్ కాకపోవడంతో, ఇతర విమానాలకు ల్యాండ్ అయ్యేందుకు స్థలం దొరకడం లేదని చెప్పారు. సమీప విమానాశ్రయాలకు దారి మళ్లించేందుకూ పొగమంచు అడ్డువస్తున్నదని తెలిపారు. పొగమంచు ప్రభావం రైళ్ల రాకపోకలపైనా పడింది.



రెండవ, మూడవ అంతస్తుల్లోని పార్కింగ్ ఏరియాలో దగ్ధమవుతున్న కార్లు

1600 కార్లు అగ్నికి ఆహుతి

బ్రిటన్‌లోని లివర్‌పూల్‌లో భారీ అగ్నిప్రమాదం

లివర్‌పూల్: బ్రిటన్‌లోని లివర్‌పూల్‌లో ఓ కార్ పార్కింగ్ ఏరియాలో ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సుమారు 1,600 కార్లు అగ్నికి ఆహుతయ్యాయి. 11 వేల మంది కూర్చొనే వీలున్న లివర్‌పూర్ మైదానంలో అంతర్జాతీయ గుర్రాల ప్రదర్శనకు ఏర్పాట్లు జరుగుతున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ప్రదర్శనను చూడటానికి వచ్చిన ప్రేక్షకులు తమ వాహనాలను బహుళ అంతస్తుల పార్కింగ్ ఏరియాలో నిలిపారు. మూడో అంతస్తులోని ఒక కారులో చెలరేగిన మంటలు మిగతా వాహనాలకు క్షణాల్లో అంటుకున్నాయి. దీంతో మొదటి అంతస్తులో ఉన్న గుర్రాలు మైదానంలోకి పరుగెత్తాయి. ప్రేక్షకులు సైతం మైదానంలోకి ఉరుకులు పెట్టారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. సహాయ సిబ్బంది సమీప అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయించారు. అగ్నిప్రమాదం కారణంగా ప్రదర్శన రద్దుకావడంతో ప్రేక్షకులు తమ వాహనాలను అక్కడే వదిలేసి ఇండ్లకు చేరారు. మంటల్లో కాలిపోతున్న వాహనాల పగిలిన అద్దాలు, ఎయిర్‌బ్యాగులు పేలిన శబ్దాలు తెల్లవార్లు వినిపిస్తునే ఉన్నాయి. భారీగా మంటలు, పొగ వ్యాపిస్తుండటంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలను పోలీసులు పూర్తిగా నిలిపివేశారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదని, కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



సిడ్నీలో నదిలో మునిగి ముక్కలైన సముద్రవిమానం

నదిలో మునిగిన సీప్లేన్

ఆస్ట్రేలియాలో దుర్ఘటన.. బ్రిటీష్ కంపెనీ సీఈవోతోపాటు భార్య, పిల్లలు దుర్మరణం

సిడ్నీ, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆస్ట్రేలియాలో విషాదం చోటుచేసుకుంది. సముద్రపు విమానం(సీప్లేన్) ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోవడంతో ఆరుగురు మృతిచెందారు. సిడ్నీలోని హాకెస్‌బురి నదిలో ఆదివారం జరిగిన ఈ దుర్ఘటనలో బ్రిటీష్‌కు చెందిన ప్రఖ్యాత క్యాటరింగ్ కంపెనీ 'కంపాస్' సీఈవో రిచర్డ్ కజిన్స్‌తోపాటు ఆయన భార్య, పిల్లలు మరణించారు. సీప్లేన్ పైలెట్ కూడా మృతిచెందారు. రిచర్డ్ కజిన్స్ భార్యా పిల్లలతో కలిసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి సముద్రపు విమానం ఎక్కారు. అయితే అది ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోవడంతో కజిన్స్‌తోపాటు ఆయన భార్య, ముగ్గురు పిల్లలు, పైలట్ మృతిచెందారు. కజిన్స్ ప్రపంచంలోనే సమర్థ సీఈవోలలో ఒకరిగా గుర్తింపుపొందారు.

కోస్టారికా అడవుల్లో కూలిన విమానం

- విమాన సిబ్బంది సహా 12 మంది మృతి
- వారిలో 10 మంది అమెరికా పౌరులు



కోస్టారికా అడవుల్లో కూలిపోయి దగ్ధమైన విమానం

శాన్‌జోస్, జనవరి 1: కోస్టారికాలో ఓ విమానం ప్రమాదానికి గురయ్యింది. ఆదివారం మధ్యాహ్నం శాన్‌జోస్ నుంచి బయల్దేరిన విమానం గువానాకాస్టె వద్ద గల అడవుల్లో కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో మొత్తం 12 మంది మృతిచెందారు. వీరిలో 10మంది అమెరికన్ ప్రయాణికులు కాగా, ఇద్దరు విమాన సిబ్బంది ఉన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఫొటోలు, వీడియోలను ప్రభుత్వం సోమవారం విడుదలచేసింది. 'న్యూయార్క్ శివారులో ఉంటున్న తమ బంధువుల ఇంటికి స్కార్స్‌డాలే అనే ప్రాంతం నుంచి బ్రూస్, ఐరెన్ స్టెన్‌బర్గ్ దంపతులు వారి ముగ్గురు కుమారులతో కలిసి వచ్చారు. ఈ విమానంలో వారూ ఉన్నారని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఈ ఘటనను నమ్మలేకపోతున్నా..' అని బ్రూస్ సోదరి తమారా రోదిస్తూ తెలిపారు. స్థానిక టీవీ చానళ్ల ప్రసార దృశ్యాలతో తనకు ఈ విషయం తెలిసిందని ఆమె చెప్పారు. మరో ఐదుగురు మృతుల వివరాలు తెలియాల్సి ఉన్నది. అయితే మృతుల వివరాలను అధికారికంగా అధికారులు ప్రకటించలేదు. ఈ ఘటనపై విచారిస్తున్నామని కోస్టారికా పౌరవిమానయానశాఖ డైరెక్టర్ ఈనియో క్యాబిల్లో తెలిపారు.

అస్సాంలో ఎన్‌ఆర్‌సీ తొలి ముసాయిదా

1.9 కోట్ల మంది భారత పౌరుల పేర్లతో జాబితా విడుదల

న్యూఢిల్లీ, జనవరి 1: అస్సాంలోని 1.9 కోట్ల మంది పౌరుల వివరాలతో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సీ) తొలి ముసాయిదాను కేంద్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. మొత్తం 3.29 కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా, 1.9 కోట్ల మందిని భారత పౌరులుగా గుర్తిస్తూ తొలి జాబితాను విడుదల చేసింది. బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న అస్సాంలోకి చట్టవిరుద్ధంగా వచ్చి ఉంటున్నవారి సంఖ్య ఏటేటా పెరుగుతున్న నేపథ్యంలో నిజమైన భారత పౌరుల్ని గుర్తించేందుకు కేంద్రం ఎన్‌ఆర్‌సీ ప్రక్రియను చేపట్టింది. పలు అంచెల్లో వ్యక్తుల ధ్రువీకరణ ప్రక్రియను పూర్తిచేసి, కోటీ 90లక్షల మంది పేర్లతో సోమవారం జాబితాను ప్రకటించింది. తమ పేర్లు అందులో ఉన్నాయో, లేవో చూసుకునేందుకు ఎన్‌ఆర్‌సీ సేవాకేంద్రాలకు జనం పోటెత్తారు. 'ఇది తొలి జాబితా మాత్రమే. ఇందులో పేరు లేకపోతే బాధపడాల్సిన అవసరం లేదు. సవరించిన జాబితాలు మరిన్ని రానున్నాయి' అని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా శైలేశ్ తెలిపారు.

జాదవ్‌కు దౌత్యసాయంపై పాక్ స్పందన కోసం వేచిచూస్తున్నాం: భారత్

న్యూఢిల్లీ: కుల్‌భూషణ్ జాదవ్‌తోపాటు పాకిస్థాన్ అదుపులో ఉన్న భారతీయులకు 2008 ఒప్పందం ప్రకారం దౌత్య సహాయం అందించే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని, ఈ విషయంలో పాక్ ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నామని భారత విదేశాంగశాఖ తెలిపింది. తమ తమ జైళ్లలో మగ్గుతున్న సాధారణ ఖైదీలు, మత్స్యకారుల సమాచారాన్ని సోమవారం ఇరుదేశాలు పరస్పరం అందజేసుకున్నాయి. తమ వద్ద బందీలుగా ఉన్న 250మంది ఖైదీలు, 94మంది మత్స్యకారుల వివరాలను భారత్ పాక్‌కు అందజేయగా, 58మంది సాధారణ ఖైదీలు, 399మంది మత్స్యకారుల వివరాలను పాక్ భారత్‌కు అందించింది.

సౌదీ, యూఏఈ దేశాల్లో వ్యాట్ అమలు

సౌదీ అరేబియా, జనవరి 1: సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు విలువ ఆధారిత పన్ను(వ్యాట్)ను సోమవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చాయి. గల్ఫ్ దేశాల్లో ఇలా వ్యాట్‌ను అమల్లోకి తీసుకురావడం ఇదే మొదటి సారి. ఆయా ప్రభుత్వాలు విధించిన వ్యాట్ అన్ని రకాల సరుకులకు వర్తిస్తుంది. మిగిలిన గల్ఫ్ దేశాలు బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతర్ కూడా వ్యాట్‌ను విధించడానికి నిర్ణయించినప్పటికీ 2019 వరకు దీనిని వసూలు చేయరాదని భావించాయి. యూఏఈ ఆర్థిక శాఖ అధికారులు మాట్లాడుతూ వ్యాట్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేశాభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు.

ఎమర్జెన్సీ డాక్యుమెంటరీ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ నిరాకరణ

తిరువనంతపురం: దేశంలో ఎమర్జెన్సీ రోజులపై రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్‌ను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్(సీబీఎఫ్‌సీ) నిరాకరించింది. ఈ చిత్రంలో హింసాత్మక సన్నివేశాలు ఎక్కువ ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే సెన్సార్ సర్టిఫికెట్‌ను నిరాకరిస్తున్నామని తెలిపింది. '21 నెలల నరకం'(21 మంత్స్ ఆఫ్ హెల్) పేరుతో ఈ డాక్యుమెంటరీని నిర్మించారు.

విదేశాంగశాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే



న్యూఢిల్లీ: భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా సీనియర్ దౌత్యాధికారి విజయ్‌కేశవ్ గోఖలే నియమితులయ్యారు. ప్రస్తుతం విదేశాంగశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న ఎస్ జైశంకర్ పదవీ కాలం ఈనెల 28తో ముగియనున్న నేపథ్యంలోనే నూతన కార్యదర్శిగా గోఖలేని కేంద్రం నియమించింది.

నేడు రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లు

న్యూఢిల్లీ : ఇప్పటికే లోక్‌సభలో ఆమోదం పొందిన ట్రిపుల్ తలాక్ బిల్లును మంగళవారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మూడుసార్లు వెంటవెంటనే తలాక్ చెప్పి భార్య నుంచి విడాకులుపొందే సంప్రదాయానికి స్వస్తి పలుకుతూ కేంద్రప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత ఎవరైనా ట్రిపుల్ తలాక్‌కు పాల్పడితే జైలుకు వెళ్లాల్సి ఉంటుంది.

'అమ్యునిషన్'లో 291 ఖాళీలు

విద్య, ఉద్యోగ సమాచారం

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ పరిధిలో పనిచేస్తున్న 27 ఫీల్డ్ అమ్యునిషన్ డిపో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఫైర్‌మెన్, ఎల్‌డీసీ, ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.



- పదో తరగతి/మెట్రిక్యులేషన్, ఇంటర్, డిప్లొమా అభ్యర్థులకు అవకాశం
- రాతపరీక్ష ద్వారా ఎంపిక
- డిఫెన్స్ సర్వీసెస్‌లో ఉద్యోగం
- మంచి జీతాలు, చాలెంజింగ్ కెరీర్.. ఉద్యోగ భద్రత..

వివరాలు:

- మొత్తం పోస్టుల సంఖ్య: 291

విభాగాలవారీగా ఖాళీలు:

- మెటీరియల్ అసిస్టెంట్- 6 పోస్టులు (జనరల్-3, ఎస్సీ-1, ఎస్టీ-2)
- లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డీసీ)- 10 పోస్టులు (జనరల్-5, ఓబీసీ-2, ఎస్సీ-1, ఎస్టీ-2)
- ఫైర్‌మెన్-8 పోస్టులు (జనరల్-5, ఎస్సీ-2, ఎస్టీ-1)
- మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (సఫాయివాలా)-1
- ట్రేడ్స్‌మెన్ మేట్-266 పోస్టులు (జనరల్-133, ఓబీసీ-51, ఎస్సీ-46, ఎస్టీ-36)
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు లేదా సంస్థ నుంచి ఎంటీఎస్, ట్రేడ్స్‌మెన్ మేట్ పోస్టులకు పదోతరగతి/మెట్రిక్యులేషన్, ఎల్‌డీసీ పోస్టులకు ఇంటర్‌తోపాటు టైపింగ్ స్కిల్స్ ఉండాలి, మెటీరియల్ అసిస్టెంట్‌కు డిప్లొమాలో ఉత్తీర్ణత. ఫైర్‌మెన్‌కు మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణతతోపాటు ఎత్తు- 165 సెం.మీ., ఛాతీ- 81.5 సెం.మీ., గాలి పీల్చినప్పుడు-85 సెం.మీ. వ్యాకోచించాలి, బరువు కనీసం 50 కేజీలు ఉండాలి.
- **వయస్సు:** 18 - 27 ఏండ్ల మధ్య ఉండాలి (మెటీరియల్ అసిస్టెంట్‌కు 18 నుంచి 25 ఏండ్లు). రిజర్వేషన్ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పే స్కేల్:** రూ. 18000/- (ఎల్‌డీసీ/ఫైర్‌మెన్‌కు పే రూ. 19900/-), మెటీరియల్ అసిస్టెంట్‌కు రూ. 29,200/-
- **ఎంపిక:** ఆబ్జెక్టివ్ రాతపరీక్ష ద్వారా (ట్రేడ్స్‌మెన్/ఫైర్‌మెన్ అభ్యర్థులకు రాతపరీక్షతో పాటు ఫిజికల్‌టెస్ట్ ఉంటుంది)
- రాత పరీక్ష 150 మార్కులకు ఉంటుంది. దీనికి కేటాయించిన సమయం రెండు గంటలు.
- ఆబ్జెక్టివ్ రాత పరీక్షలో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్-25 మార్కులు, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ -25 మార్కులు, జనరల్ ఇంగ్లిష్-50 మార్కులు, జనరల్ అవేర్‌నెస్-50 మార్కులు వస్తాయి.
- రాత పరీక్ష అనేది కేవలం ఇంగ్లిష్/హిందీ భాషలో ఉంటుంది.
- **దరఖాస్తు:** నిర్ణీత నమూనాలో పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను సంబంధిత పర్సనల్ అధికారికి పంపించాలి.

చిరునామా: 27 FIELD AMMUNITION DEPOT, C/o- 56 APO, Pin 909427

- **చివరితేదీ:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రకటన విడుదలైన తేదీ నుంచి 21 రోజుల్లోగా పంపాలి. పూర్తి వివరాల కోసం ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ (డిసెంబర్ 23-29) లేదా వెబ్‌సైట్‌ను చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

నల్లగొండ జిల్లా దవాఖానలో..

నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖాన కార్యాలయంలో వివిధ విభాగాల్లో (కాంట్రాక్టు విధానంలో) ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్, ఇతర పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా ఈ పోస్టులను ఏడాది కాలానికి భర్తీచేస్తారు.


- మొత్తం పోస్టుల సంఖ్య: 33
- స్టాఫ్ నర్స్- 20 పోస్టులు
- **అర్హత:** బీఎస్సీ (నర్సింగ్) లేదా జీఎన్‌ఎంలో ఉత్తీర్ణత లేదా ఎమ్మెస్సీ నర్సింగ్‌లో ఉత్తీర్ణతతోపాటు రెండేండ్ల అనుభవం ఉండాలి. టీఎస్ నర్సింగ్ కౌన్సిల్‌లో నమోదై ఉండాలి.
- మెడికల్ ఆఫీసర్-1, సైకియాట్రిస్ట్-1, ఆడియాలజిస్ట్-1, ఇన్‌స్ట్రక్టర్ (వినికిడి లోపం)-1, కన్సల్టెంట్ మెడిసిన్-2, ఫిజియోథెరపిస్ట్-1, ఫిజీషియన్స్ (ఎండీ మెడిసిన్)-1, సీనియర్ ఎంవో (డీఆర్‌టీబీ)-1, స్టాటిస్టికల్ అసిస్టెంట్ (డీఆర్‌టీబీ)-1, డెంటల్ సర్జన్-1, డెంటల్ హైజనిస్ట్-1, డెంటల్ అసిస్టెంట్-1
- **అర్హత:** ఎంబీబీఎస్, ఆడియాలజీలో డిగ్రీ, ఎంఈడీ, మెడిసిన్‌లో ఎండీ, డిగ్రీ, బీడీఎస్, ఇంటర్, పదోతరగతిలో ఉత్తీర్ణత. పోస్టులను బట్టి అర్హతలు వేర్వేరుగా ఉన్నాయి..
- **వయస్సు:** 18-44 ఏండ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక:** అకడమిక్ మార్కుల ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్. నిర్ణీత నమూనాలో దరఖాస్తులను నింపి, పర్సనల్ అధికారికి పంపాలి.

చిరునామా: The Superintendent, District Headquarters Hospital, Nalgonda

- **దరఖాస్తులకు చివరితేదీ:** 2018 జనవరి 4
- **వెబ్‌సైట్:** http://nalgonda.nic.in

బీఈటీ-2018

న్యూఢిల్లీలోని మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిధిలో పనిచేస్తున్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ)లో జేఆర్‌ఎఫ్ పొందడానికి బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్ (బీఈటీ)-2018కి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది.



వివరాలు:

- **పరీక్ష పేరు:** బయోటెక్నాలజీ ఎలిజిబిలిటీ టెస్ట్ (బీఈటీ)-2018
- **అర్హత:** బయోటెక్నాలజీలో ఎమ్మెస్సీ/ఎంటెక్/ఎంవీఎస్సీ, ఎమ్మెస్సీ (న్యూరోసైన్స్, మాలిక్యులర్ అండ్ హ్యూమన్ జెనెటిక్స్, బయోఇన్ఫర్మాటిక్స్), ఎంటెక్/బీటెక్ (బయోప్రాసెస్ టెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్, బయోటెక్నాలజీ)లో 60 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీలకు 55 శాతం) ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** ఎంట్రెన్స్ పరీక్ష ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా
- **దరఖాస్తులు ప్రారంభం:** 2018 జనవరి 2
- **దరఖాస్తులకు చివరితేదీ:** 2018 ఫిబ్రవరి 5
- **పరీక్ష తేదీ:** 2018 మార్చి 18
- **వెబ్‌సైట్:** http://www.bcil.nic.in

న్యూ ఇండియా అస్యూరెన్స్‌లో

న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మెడికల్ విభాగంలో ఖాళీగా ఉన్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (మెడికల్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:



ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ పబ్లిక్ సెక్టార్ సంస్థ. ఇది జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ. పూర్తిగా భారత ప్రభుత్వ పరిధిలో ఇది పనిచేస్తుంది. ముంబై ప్రధాన కార్యాలయంగా న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌ను టాటా హౌస్ ఫౌండర్ సభ్యుడు సర్ దొరాబ్జి టాటా 1919 జూలై 23న స్థాపించారు. దీన్ని 1973లో జాతీయం చేశారు.

- **పోస్టు పేరు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ (మెడికల్)
- మొత్తం ఖాళీల సంఖ్య - 26 (జనరల్ - 14, ఓబీసీ- 7, ఎస్సీ- 3, ఎస్టీ- 2)
- **పేస్కేల్:** రూ. 32,795-62,315 (మెట్రోపాలిటిన్ పట్టణాల్లో నెలకు రూ. 58,000/- వరకు వస్తాయి. వీటికి తోడు నిబంధనల ప్రకారం మరికొన్ని అలవెన్సులు ఇస్తారు)
- **విద్యార్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి 60 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీలకు 55 శాతం) ఎంబీబీఎస్/ఎండీ, ఎంఎస్ లేదా పీజీ మెడికల్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో పాసై ఉండాలి.
- **వయస్సు:** 2018, జనవరి 1 నాటికి 21-30 ఏండ్ల మధ్య ఉండాలి. అంటే 1988, జనవరి 2 నుంచి 1997, జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీహెచ్‌సీలకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ప్రొబేషనరీ పీరియడ్:** ఏడాది
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 200/-, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులు ప్రారంభం:** 2018 జనవరి 2
- **చివరితేదీ:** 2018 జనవరి 17
- **వెబ్‌సైట్:** http://newindia.co.in

నిమ్‌హాన్స్‌లో

బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్‌హాన్స్) ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.




వివరాలు:

- **మొత్తం ఖాళీల సంఖ్య:** 16 (జనరల్-12, ఓబీసీ-2, ఎస్సీ-1, ఎస్టీ-1)
- **పోస్టు పేరు:** జూనియర్ నర్స్
- **అర్హత :** బీఎస్సీ నర్సింగ్ లేదా పీయూసీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత. నర్సింగ్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఉండాలి. డిగ్రీ లేని అభ్యర్థులు ఏదైనా దవాఖానలో రెండేండ్లు పనిచేసి ఉండాలి.
- **వయస్సు:** 30 ఏండ్లకు మించరాదు
- **పే స్కేల్:** 44,900/-
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 1000/- (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.750/-)
- **ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్ ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2018 జనవరి 22
- **ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** 2018 జనవరి 28
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎన్‌పీసీలో ప్రాజెక్ట్ అసోసియేట్లు

న్యూఢిల్లీలోని నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ (ఎన్‌పీసీ) వివిధ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టుల (కాంట్రాక్ట్ ప్రాతిపదికన) భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:



- మొత్తం పోస్టుల సంఖ్య: 60
- ప్రాజెక్ట్ అసోసియేట్- 45 పోస్టులు
- **అర్హత:** అగ్రికల్చర్&అల్లెడ్ విభాగంలో మాస్టర్/పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణత. పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
- **పే స్కేల్:** రూ. 25,000-30,000/-
- సీనియర్ కన్సల్టెంట్ -15 పోస్టులు
- **అర్హత:** అగ్రికల్చర్&అల్లెడ్ విభాగంలో మాస్టర్/పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలో ఉత్తీర్ణత. సంబంధిత రంగంలో ఐదేండ్లపాటు పనిచేసిన అనుభవం ఉండాలి. పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
- **పే స్కేల్:** రూ. 40,000/-
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ లేదా ఈ-మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** 2018 జనవరి 9
- **వెబ్‌సైట్:**www.npcindia.gov.in

ఐటీఐ లిమిటెడ్‌లో

ITI LIMITED (A Government of India Undertaking)

బెంగళూర్‌లోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీ (ఐటీఐ) లిమిటెడ్ ఖాళీగా ఉన్న డ్రైవర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.

వివరాలు:

- **పోస్టు పేరు:** డ్రైవర్
- **మొత్తం పోస్టుల సంఖ్య:**18
- **అర్హత:** ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత. లైట్ అండ్ హెవీ మోటార్ వెహికిల్ లైసెన్స్ కలిగి ఉండాలి. డ్రైవింగ్‌లో అనుభవం ఉండాలి.
- **వయస్సు:** 30 ఏండ్లకు మించరాదు.
- **పే స్కేల్:** రూ. 17,900/-
- **ఎంపిక:** పర్సనల్ ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్ ద్వారా. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫాంను ప్రింట్ తీసి, సంబంధిత పర్సనల్ రిక్రూట్‌మెంట్ అధికారికి పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 2018 జనవరి 10
- **వెబ్‌సైట్:** www.itiltd-india.com